స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA | Simultaneously Published From VIJAYAWADA & HYDERABAD | Regd. H/VJ No. 49

సంపుటం: 77; సంచిక: 281 ఉదయం *** | విజయవాడ గురువారం 10-1-91 | పుటలు: 8, వెల: రు.1-30పైసలు

322321

వినోదానికి కథలు, సీరియల్స్
విజ్ఞానానికి వివిధ శీర్షికలతో
రంగుల బొమ్మలతో పిల్లలను, పెద్దలను
రంజింప చేసే
తెలుగు కామిక్స్ మాస పత్రిక
నవచిత్రకథ

రాజ్యసభలో మార్షాల్ ప్రవేశం

రాజ్యసభలో పిల్లి ప్రవేశించడంతో సభ్యులమధ్య గందరగోళం ఏర్పడిన పరిస్థితి కలిగింది. సభలో మార్షాల్ ప్రవేశాన్ని సభ్యులు నిరాకరించారు. ఉపాధ్యక్షులు శ్రీ ఎమ్.ఏ బేబి ఈ ఆటంకాన్ని తొలగించ జేయడానికి ప్రయత్నించగా, సభలో సభ్యులు మినహాయించి కార్యాలయ సిబ్బంది మరెవ్వరూ కన్పించలేదు పిల్లి ఆగమనం, అటువుపుల చెడ్డరోజులు రావడానికి ముందు సూచన అని, దుశ్శకునం అని కాంగ్రెస్ (ఐ) సభ్యుడు డాక్టర్ రత్నాకర పాండే అన్నారు.

ఇంతలో సిబ్బంది వచ్చి సభలోకి ప్రవేశించిన ఈ నూతన ఆగంతుకుని కోసం వెదుకులాట ప్రారంభించారు. గోధుమవర్ణంతో వున్న పిల్లి ఖాళీగావున్న గ్యాలరీలలో కూర్చొన్నది. ప్రెస్ విభాగానికి ఎదురుగా గ్యాలరీలో నుండి కిటికీగుండా పారిపోవడానికి సిద్ధంగావున్న పిల్లి కోసం అన్వేషణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి సభలో కొన్ని నిమిషాలు సందడి కలిగింది.

శాస్త్రీయ 'యోగా'తో జీవశక్తి పెంపుదల

మానసిక ఒత్తిడులకు సంబంధించిన రుగ్మతల నివారణకు సాధారణమైన శారీరక వ్యాయామం, ప్రత్యేక ఉచ్ఛ్వాస నిశ్వాసల ప్రక్రియలు, ధ్యానం మున్నగు యోగాభ్యాసాలను అలవరచుకోవాలని నలుగురు శాస్త్రవేత్తలు ఉద్బోధించారు. బెంగుళూరులోని వివేకానంద కేంద్ర యోగా రీసెర్చి ఫౌండేషన్‌కు చెందిన ఈ నలుగురూ మానవ శరీరంలోని జీవశక్తి పెంపొందడానికి యోగాభ్యాసం ఉత్తమమని ఉద్ఘాటించారు. శరీరంలోని జీవశక్తిని రెండు విభాగాలుగా విభజించితే-ఒక దానిలో ముఖ్యమైన 5 ప్రాణాలు రెండవదానిలో అన బంధితమైన మరో 5 ప్రాణాలు ఉన్నాయని వారు ప్రకటించారు. శరీరం గాఢమైన విశ్రాంతి పొందడంలోనే జీవిత పరిణామకాలం ఇమిడి వుందని, యోగ విశిష్టతను అలోచనావారులు అవగాహన చేసుకోవాలని వారు తెలియజేసారు.

భావప్రవృత్తను అరికట్టడం, మనస్సును స్వాధీనపరచుకోవడంతో అనేక శారీరక, మానసిక వ్యాధులను నిరోధించవచ్చునని వారు పేర్కొన్నారు. నిత్య జీవితంలోని అనేక మానసిక ఒత్తిడులకు 'యోగా' అమృతతుల్యమైన ఔషధ ప్రక్రియ అని వారు చెప్పారు.

నీరుకావిరంగుతో కిరోసిన్

ఇకనుండి మనం కిరోసిన్‌ను నీరుకావి రంగులో చూడగలుగుతాం. పెట్రోలులో కిరోసిన్ కలిసే అక్రమ చర్యలను (కల్తీ)ని అరికట్టడానికి ప్రభుత్వం కిరోసిన్‌ను నీరుకావి రంగులో సరఫరా చేయడానికి నిర్ణయించినట్టు మంగళవారంనాడు లోక్‌సభలో ఆహార, పౌర సరఫరా శాఖ మంత్రి శ్రీ రావు బీరేంద్ర సింగ్ ప్రకటించారు.

వారం-వర్జ్యం

గురువారం

శ్రీ ప్రమోదనామ సం. పౌషమాసం బ. దశమి: సా. 4-47, విశాఖ: పూర్తి వర్జ్యం: వ. 11-03 మొదలు 12-51 వరకు.

ఒక్కక్షణం...



"ముందుగా మీరు క్షేమంగా వెళ్ళి చూసిరండి! ఆ తర్వాత నేను పర్యటనకు వెళ్తాను...!"

న్యాయస్థానం x పార్లమెంట్

హైకోర్టుఉత్తర్వు బుట్టదాఖలా!

న్యూఢిల్లీ, జనవరి 9 : జనతాదళ్ (ఎస్) సభ్యుల అనర్హతకు సంబంధించి తన వద్ద పెండింగ్‌లో వున్న విచారణ కార్యక్రమాన్ని నిలిపివేస్తూ ఢిల్లీ హైకోర్టు యిచ్చిన ఉత్తర్వును తాను ఖాతరు చేయడంలేదని లోక్‌సభ స్పీకర్ శ్రీ రబీరే నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఈ రోజు ఉదయం పలు రాజకీయ పార్టీల నాయకులతో శ్రీ రబీరే చర్చలు జరిపారు.

హైకోర్టు ఉత్తర్వును ఖాతరు చేయరాదని ఉదయం జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమైందని స్పీకర్ తెలిపారు.

లోక్‌సభ నేడు సమావేశం కాగానే అన్ని పక్షాల సభ్యుల పార్శ్వధ్వానాలమధ్య శ్రీ రబీరే ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వును తాను ఖాతరు చేయడం లేదని ప్రకటించారు.

"సభ్యుల అనర్హతకు సంబంధించి నాముందు కొనసాగుతున్న విచారణ కార్యక్రమాన్ని నిలిపివేస్తూ ఢిల్లీ హైకోర్టు యిచ్చిన తీర్పు గురించి నిన్న సభకు తెలియజేశాను. ఈ రోజు ఉదయం ఈ ఉత్తర్వు విషయం రాజకీయ పార్టీలతో, గ్రూపులతో చర్చించాను. హైకోర్టు ఉత్తర్వులను ఖాతరు చేయరాదని సమావేశం ఏకగ్రీవంగా అంగీకరించింది. సమావేశం అంగీకరించిన ప్రకారం ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వును నేను ఖాతరు చేయడం లేదు."

కోర్టు పరిధి నుండి స్పీకర్‌కు రక్షణ

కోర్టు పరిధి నుండి పార్టీ ఫిరాయింపు నిషేధచట్టం క్రింద స్పీకర్‌కు రక్షణ వుండాలనే అంశంపై లోక్‌సభ నేడు ఒక వాయిదా తీర్మానాన్ని చేపట్టింది.

ఇందుకోసం ప్రశ్నోత్తరాల సమయాన్ని సస్పెండ్ చేశారు.

వాయిదా తీర్మానాన్ని పరిశీలించేందుకు ప్రశ్నోత్తరాల సమయాన్ని సస్పెండ్ చేయాలనే ప్రతిపాదనను ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎల్.కె. అద్వానీ చేశారు.

ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వును తాను ఖాతరు చేయడం లేదని స్పీకర్ శ్రీ రబీరే ప్రకటించిన అనంతరం శ్రీ అద్వానీ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన ప్రభుత్వ వైఖరిని ఆయన తీవ్రంగా గర్హించారు. ఈ దశలో ప్రభుత్వ చర్య కపటనాటకంగా వుందని, సభ నిర్వహణ వ్యవహారంలో కోర్టు జోక్యాన్ని అనుమతించబోమని శ్రీ అద్వానీ అన్నారు. ప్రభుత్వం అనుసరించిన అనుమంజనవైఖరి కారణంగానే ఫిరాయింపుదారుల అప్లికేషన్లను హైకోర్టు స్వీకరించడానికి సాహసించిందని ఆయన విమర్శించారు. లేకుంటే స్పీకర్‌కు నోటీసు యిచ్చే సాహసం చేసేది కాదని ఆయన అన్నారు. గతంలో కూడా ప్రభుత్వం అనుచితంగా ప్రవర్తించడం తాను చూశానని, అయితే ఈ ప్రభుత్వ చర్య దుస్సహంగా వుందని, ఇందుకు ఎవరిని నిందించాలో అర్థంకావడంలేదని, ప్రధాని ముందుకు వచ్చి ఈ విషయంలో ప్రభుత్వ చర్యను సమర్థించుకోవాలని శ్రీ అద్వానీ కోరారు. సభ రేపు నిరవధికంగా వాయిదా పడేలోగా సభ్యుల అనర్హత సమస్యపై స్పీకర్ రూలింగ్ యివ్వాలని ఆయన కోరారు. అనర్హత సమస్య చాలరోజులుగా త్రిశంకు స్వర్గంలో వేలాడుతోందన్నారు.

ప్రశ్నోత్తరాల సమయాన్ని స్పీకరే స్వయంగా సస్పెండ్ చేయడం లోక్‌సభ చరిత్రలో కనివినీ ఎరుగని సంఘటన అనీ,



పరిస్థితి తీవ్రతను ఇది ప్రతిబింబిస్తున్నదనీ శ్రీ అద్వానీ పేర్కొన్నారు.

అంతకుముందు కాంగ్రెస్ (ఐ) జనతాదళ్ (ఎస్) సభ్యులు ధర్మ సందేహాలను లేవనెత్తుతూ, ఈ వ్యవహారం నేరుగా స్పీకర్‌తో సంబంధంవున్న కారణంగా దీనికి సంబంధించిన సభా కార్యక్రమాలకు స్పీకర్ అధ్యక్షత వహించడం సముచితం కాదని అన్నారు. అయితే వారి ధర్మ సందేహాలను స్పీకర్ త్రోసిపుచ్చారు.

ఇటువంటి సందర్భాలలో గత 40 సంవత్సరాలలో ఏ ప్రభుత్వం కూడా స్వయంగా కోర్టు కెక్కలేదని శ్రీ అద్వానీ పేర్కొన్నారు. స్పీకర్ పదవి గౌరవాన్ని కాపాడే బాధ్యతను గత వారంలోనే స్పీకర్ ప్రభుత్వానికి అప్పగించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆ ప్రభుత్వమే ఇప్పుడు ఫిరాయింపుల నిషేధ చట్టం క్రింద స్పీకర్ అధికారాల చెల్లుబాటును శంకిస్తోందని శ్రీ అద్వానీ విమర్శించారు. ఈ సందర్భంగా పంజాబ్ హైకోర్టు తీర్పును ఆయన ఉదాహరించారు. స్పీకర్ తీర్పును సవాలు చేయడానికి వీల్లేదని అంటూ పంజాబ్ హైకోర్టు తీర్పుపై కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు అప్పీలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

స్పీకర్ అధికారాన్ని, పార్లమెంటు అధికారాన్ని కించపరచడం సమాదకరమని, ప్రభుత్వాన్ని లోక్‌సభ అభిశంసించాలనీ, మందలించాలని శ్రీ అద్వానీ అన్నారు.

కోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో ప్రభుత్వం తీసుకున్న చర్యకు శ్రీ దివేష్‌సింగ్ (కాంగ్రెస్) అభ్యంతరం తెలిపారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలన్నారు. దురదృష్టకరమైన ఆ అఫిడవిట్‌ను ఎందువల్ల అటువంటి వైఖరి తీసుకున్నది ప్రధాన మంత్రి లేదా ఉప ప్రధానమంత్రి లేదా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి వివరణ ఇవ్వాలని ఆయన కోరారు.

ఏ పార్లమెంటు సభ్యుడిని అనర్హుడుగా చేయడంపై కోర్టుకు హక్కు లేదన్నారు. తమ హక్కుల పునరుద్ధరణకు సభ్యులు సభాపతిని కోరవచ్చునని ఆయన అన్నారు. ఈ అంశంపై సభలో ఏకత్వం కలిగి ఉండాలని, అందువల్ల ప్రభుత్వ అభిప్రాయాలపై ప్రభుత్వం చెప్పేది కూడా సభ్యులు వినాలని

(మిగతా 2వ పేజీలో)

వాయిదాతీర్మానంఉపసంహరణ

న్యూఢిల్లీ, జనవరి 9 : సభ్యుల అనర్హత సమస్యపై ఢిల్లీ హైకోర్టులో దాఖలయిన అఫిడవిట్‌లో ప్రభుత్వం అవసరమైన మార్పులు చేస్తుందని, సభాపతి మర్యాదను కించపర్చే ఉద్దేశ్యం లేదని ప్రధానమంత్రి శ్రీ చంద్రశేఖర్ బుధవారంనాడు లోక్‌సభకు హామీ ఇచ్చారు.

పార్లమెంటు సుప్రీం అని, ఈ సభకు సంబంధించిన ఏ అంశాన్ని కోర్టు నిర్ణయించజాలదని సభలో అన్ని వైపుల నుంచి పార్శ్వధ్వానాల మధ్య శ్రీ చంద్రశేఖర్ స్పష్టంచేశారు. ఇది రెండు అభిప్రాయాలు లేని అంశమని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి నిర్ద్వంద్వంగా ఇచ్చిన హామీ దరిమిలా ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎల్. కె. అద్వానీ కోర్టు పరిధినుంచి ఫిరాయింపునిరోధక చట్టం క్రింద స్పీకర్ రక్షణపై తన సావధాన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

స్పీకర్ పదవిపై న్యాయవ్యవస్థ జోక్యం లేకుండా ఉండేలా మార్పులు ఉంటాయని శ్రీ చంద్రశేఖర్ వివరించారు.

ఈ తీర్మానంపై నాలుగు గంటల పాటు సాగిన చర్చలో ప్రధాని జోక్యం చేసుకుంటూ, సభ, స్పీకర్ పదవీ నిర్వహణ హక్కుల రక్షణకు తాను కట్టుబడి వుంటానన్నారు. పార్లమెంటు అత్యున్నతమైనదని పేర్కొన్నారు. స్పీకర్ గౌరవాన్ని కించపరచడం తమ ప్రభుత్వ ఉద్దేశంకాదని శ్రీ చంద్రశేఖర్ అంటూ, సభ పరువు, ప్రతిష్టలకు భంగం కలిగించే పనులు చేయబోమని చెప్పారు.

కోర్టు విచారణ వాయిదాకై ప్రభుత్వంవిజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 9 : అవర్తత సమస్యపై ప్రభుత్వ అఫిడవిట్‌కు సంబంధించి ఢిల్లీ హైకోర్టు విచారణను వాయిదా వేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తామని న్యాయశాఖమంత్రి డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి ప్రకటించారు. ఈ వ్యవహారంపై పార్లమెంటు ఒక నిర్ణయం తీసుకునే వరకు కోర్టు విచారణను వాయిదా వేయించవలసిన అవసరం గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తామని ఆయన లోక్‌సభలో పేర్కొనడించారు.

సంక్రాంతికి ప్రత్యేక రైళ్ళు

సికింద్రాబాద్, జనవరి 9 : సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణీకుల రద్దీని తట్టుకునేందుకు సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం వయా నడికుడి, గుంటూరుల మీదుగా ప్రత్యేక రైళ్ళను నడిపేందుకు దక్షిణ మధ్య రైల్వే తగిన చర్యలు తీసుకుంది. ఈ ప్రత్యేక రైళ్ళు ఈనెల 11, 12 తేదీల్లో సికింద్రాబాద్‌నుండి బయలుదేరతాయి. సాయంత్రం 6-30కు బయలుదేరి గుంటూరు విజయవాడలకు అర్ధరాత్రి 1-20కు చేరుకుంటాయి. ఏలూరు 2-40కు, రాజమండ్రి 4-35కు, సామర్లకోట 5-35కు, తునికి 6-30కు, అనకాపల్లికి 7-40కు, విశాఖపట్నానికి 8-30కు చేరతాయి. విశాఖపట్నం నుండి 12, 13 తేదీల్లో బయలుదేరే రైళ్ళు రాత్రి 9-40కు బయలుదేరి సికింద్రాబాద్‌కు ఉదయం 10-30కు చేరతాయి. 11వ తేదీన సికింద్రాబాద్‌లో బయలుదేరే రైళ్ళల్లో 600 బెర్త్‌లు, 308 సీట్లు సెకండ్ క్లాసులో వున్నాయి. ఎ. సి, కంపార్ట్‌మెంట్‌లో 46 బెర్త్‌లు, ఫస్ట్‌క్లాసులో 26 బెర్త్‌లు ఉన్నాయి.

దిక్కుతోచని రాష్ట్ర ఖాళీ ఖజానా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9 : ప్రభుత్వ వ్యయభారం ఖజానాపై అంతకంతకు పెరుగుతుండటం, ప్రకృతి వీభత్సాల కారణంగా పన్నుల రూపేణా వచ్చే ఆదాయానికి గండిపడటంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నత్తనడకగా కొనసాగుతోంది. ఈ కారణంగా ఈ ఏడాది ఆర్థికరంగంలో గడ్డు పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివిధంగా ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించాలా అనే విషయమై అధికారులు ఉన్నత స్థాయిలో తర్జనభర్జన జరుపుతున్నారు.

ఈ కారణంగా ప్రణాళికేతర వ్యయాన్ని గణనీయంగా తగ్గించాలని అవసరమైతే ప్రణాళికావ్యయంపై కోత విధించే అవకాశముంటుందని ఆర్థిక శాఖకు చెందిన ఒక ఉన్నతాధికారి ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు. నిరుడు తుపాను వీభత్సం వల్ల కోస్తా ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున కష్టనష్టాలకు గురికావడం వల్ల తక్షణ సాయం క్రింద ప్రభుత్వం రు. 125 కోట్ల పైచిలుకు ఖర్చు పెట్టాల్సివచ్చింది. దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ లైన్లు, ఇతర కమ్యూనికేషన్ల పునరుద్ధరణకు మరో రు. 49 కోట్లు విడుదల చేశారు. దీనితో ఆర్థిక పరిస్థితి అదుపుతప్పింది. దీనికి తోడు నక్సలైట్ల కారణంగా అబ్కారీ ఆదాయ వనూళ్లు తగ్గిపోయాయి. గత ఎనిమిదేళ్లుగా పీటీ తీరువా బకాయిలు రు. 136 కోట్లు పైచిలుకు పేరుకుపోయాయి. గ్రామాధికారుల వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవటం వల్ల భూమి శిస్తు వసూళ్లు కూడా సక్రమంగా జరగలేదు. ఈ వ్యవహారాల కారణంగా ఆర్థిక పరిస్థితి కుంటుపడిందని ఆర్థిక శాఖ అధికారి పేర్కొన్నారు.

ప్రస్తుత అబ్కారీ సంవత్సరంలో ఎక్సైజ్ ఆదాయం రు. 650 కోట్లు రాగలదని, ప్రభుత్వం అంచనా వేసింది.అయితే ఇప్పటిదాకా వసూలైన మొత్తాన్ని పరిశీలిస్తే రు. 600 కోట్లకు మించలేదు. వాణిజ్య పన్నుల రూపేణా వచ్చే ఆదాయంలో కూడా తగ్గుదల ఏర్పడింది. వాణిజ్య పన్నుల రూపంలో ప్రభుత్వానికి రావల్సిన రు. 240 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి ఇక సబ్సిడీ విద్యుం భారం వార్షిక బడ్జెట్‌లో పేర్కొన్న రు 338 కోట్ల నుంచి రు 450 కోట్లకు పెరిగింది. 1990-91 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ రాబడులు రు. 4,914 కోట్ల దాకా ఉండగలదని, వ్యయం రు. 5,239 కోట్లు ఉండగలదని, ప్రభుత్వం లెక్కలు వేసింది. అయితే ఇప్పుడు అందుతున్న సమాచారం వల్ల తెలుస్తున్నదేమంటే అంచనాల మేరకు రాబడి ఉండకపోవచ్చునని ఈ విషయాన్ని గూర్చి ప్రశ్నించినప్పుడు ఆ ఉన్నతాధికారి జవాబు చెప్పేందుకు నిరాకరించారు.

ఇక ప్రభుత్వ వ్యయ సూచిక గణనీయంగా పెరుగుదలని సూచిస్తోంది. అడ్డు, అదుపు లేకుండా పెరిగి పోతున్న ప్రణాళికేతర వ్యయం ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తోంది. పాలనా యంత్రాంగంమీద వ్యయం రాను రాను విపరీతమైన అభివృద్ధి పనులకు నిధులు నిండుకుంటున్నాయి. ప్రభుత్వ ఖర్చును అదుపు చేయవల్సిన వారే మితిమీరి ఖర్చు చేస్తుంటే పరిస్థితిని చక్కదిద్దే దెలాగని ఇంకో ఉన్నతాధికారి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శుల టెలిఫోన్ల నిర్వహణ వ్యయం పెద్ద ఎత్తున పెరిగిపోవటంతో ప్రభుత్వం రహస్య విచారణకు ఆదేశించినట్లు తెల్పింది. మాజీ ముఖ్యమంత్రి ఒకాయన అమెరికా నుంచి చేసిన ఫోన్ల, సందేశాల ఖర్చుకూడా ప్రభుత్వానికి తలకు మించిన భారమైనట్లు తెలిసింది.

ఇదిలా ఉండగా 1987-88లో రు. 3394 కోట్లు ఉన్న ప్రణాళికేతర వ్యయం 1988-89లో రు 3686 కోట్లకు, 1989-90లో రు. 3900 కోట్లకు పెరిగింది. కాగా ఈ ఆర్థిక సంవత్సరంలో దాదాపు నాలుగున్నర వేల కోట్లకు చేరినట్లు తెల్సింది.

రోదసిలో 5గంటలు గడిపిన శాస్త్రజ్ఞులు

సోవియట్ రోదసీ యాత్రికులు విక్టర్ అఫనాస్యేవ్, ముసామనరోవ్‌లు సోమవారం రాత్రి రోదసిలో అయిదుగంటలకు పైగా గడిపారని, నక్షత్ర మండలంలోని 'మిర్' మీద క్వాంట్ ముందు ద్వారం చెడిపోతే దానిని మార్చారని ఒక వార్తా సంస్థ తెలిపింది. వీరిద్దరూ సోమవారం రాత్రి 10-33 నిమిషాలకు బయల్దేరి 5 గంటల 18 నిమిషాల కాలం అక్కడ గడిపారు.

అఫనాస్యేవ్, మనరోవ్‌లు ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో పాడైపోయిన ముందరి ద్వారాన్ని నాశనంచేసి, ఆ స్థానంలో రూపకల్పన చేయబడిన ఒక క్రొత్తదాన్ని అమర్చారు. దీనికి ఒక ప్రత్యేకమైన లోహాన్ని కూడా అమర్చారు. ఇది సోలార్ బ్యాటరీలతో పనిచేయడానికి ఉపయోగపడుతుందని వార్తా సంస్థ తెలిపింది.

రోడ్డుప్రమాదంలో అయిదుగురు బలి

బుడాపెస్ట్, జనవరి 9: ఇక్కడ బాగా జనసమ్మర్దం కల వీధిలో ఒక బస్సు వేగంగా మలుపు తిరుగుతూ అయిదు మందిని బలి గొన్నది. మరో 50 మంది గాయపడ్డారు. దీనిలో సగం మందికి పైగా వసిపిల్లలేనని ఒక వార్తాపత్రిక పేర్కొన్నది.

పొరుగురాష్ట్రాలనుండివిద్యుత్

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, జనవరి 9 : రాష్ట్రంలో విద్యుత్ కోతను నివారించేందుకు మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుండి ఎవరైనా లక్షల యూనిట్ల విద్యుత్ తీసుకోమన్నామనీ, గృహావసరాలకు సంబంధించిన విద్యుత్ సరఫరాపై కోత విధించరాదనే విషయాన్ని యోచిస్తున్నామని విద్యుత్ మరియు చిన్నతరహా పీటిపారుదల శాఖల మంత్రి శ్రీ డి.ఎల్. రవీంద్ర రెడ్డి తెలిపారు.

గృహ విద్యుత్ కోత యోచన?

సచివాలయంలో నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ రవీంద్ర రెడ్డి పైవిషయం తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయదారులకు 13 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామనీ, అయితే అదనంగా మరో 3 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయవలసిందిగా వ్యవసాయదారులు కోరుతున్నారనీ, ఈ కారణంగా గృహావసరాల విద్యుత్ సరఫరాను కొంత వరకు తగ్గించి వ్యవసాయదారుల కోసం 3 గంటలు సరఫరా చేస్తే ఎలా వుంటుందనే విషయాన్ని యోచిస్తున్నామనీ, అయితే ఈ విషయమై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి చెప్పారు.

మహారాష్ట్ర నుంచి 40 లక్షల యూనిట్ల విద్యుత్ తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరుపుతున్నదనీ, వారు యూనిట్‌కు 95 పైసల చొప్పున అడుగుతున్నారనీ, అయితే యూనిట్‌కు 55 పైసల చొప్పున సరఫరా చేసేందుకు వారు సిద్ధంగా వున్నట్లు కనిపిస్తోందని ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డి కుమారుని వివాహానికి ఈనెల 16న మహారాష్ట్ర విద్యుత్ బోర్డు చైర్మన్ వస్తున్నారనీ, అప్పుడు 55 పైసలకు యూనిట్ చొప్పున 40 లక్షల యూనిట్ల విద్యుత్ తీసుకునేందుకు ఒప్పందం కుదురుతుందని శ్రీ రవీంద్రరెడ్డి తెలిపారు

రాష్ట్రంలో జనవరి నుంచి జూన్ నెల దాకా 12 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత వుంటుందని, ఈ కొరతను భర్తీ చేయటానికే మహారాష్ట్ర నుంచి తీసుకుంటున్న 4 మిలియన్ యూనిట్లతో పాటు తమిళనాడు నుంచి కూడా మరో 4 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు. 4 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఇవ్వడానికి తమిళనాడు అంగీకరించిందని ఈ రెండు రాష్ట్రాలు రాత్రి వేళల్లోని విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పారని ఆయన పేర్కొన్నారు.

ఈ ఎనిమిది మిలియన్ యూనిట్ల విద్యుత్ వస్తే కోత బాగా తగ్గుతుందని ఈ కారణంగా జూన్ నెల వరకు కేవలం 4 మిలియన్ యూనిట్ల కోత మాత్రమే వుంటుందని ఆయన అన్నారు.

బొగ్గు కొరత: థర్మల్ కేంద్రాలకు బెడద

బొగ్గు కొరత కారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలు సరిగా అభివృద్ధిని సాధించలేకపోతున్నాయని ఆయన పేర్కొంటూ, బొగ్గు కొరత కారణంగానే విజయవాడ థర్మల్ కేంద్రం సరిగా పని చేయటం లేదని తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 1600 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతున్నదని ఆయన తెలిపారు.

గత నెల 28న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డి ఢిల్లీలో ఇంధన నవనరుల శాఖా మంత్రి శ్రీ జ్ఞానేశ్వర్ మిశ్రాను కలిసి బొగ్గు సరఫరాకు సంబంధించి చర్చలు జరిపారని, ఒరిస్సాలోని తల్చేరు నుంచి ఒక మిలియన్ టన్నుల బొగ్గును సరఫరా చేయటానికి కేంద్రమంత్రి అంగీకరించినప్పటికీ ఇప్పటిదాకా బొగ్గు సరఫరా అవలేదని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

సుంకంవాపసుపై విచారణ

న్యూఢిల్లీ, జనవరి 9 : ఎక్సయిజ, కస్టమ్‌ల సుంకం వాపసు విషయమై జరిపే విచారణ గురించి ప్రభుత్వం గురువారం రాజ్యసభలో ప్రకటిస్తుందని ఆర్థికమంత్రి శ్రీ యశ్వంత్ సిన్హా తెలిపారు. బుధవారం శ్రీ సిన్హా ఈ విషయం సభకు తెలుపుతూ, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు ఉదయం ఛైర్మన్ ఛాంబర్‌లో సమావేశమై ఈ విషయమై దర్యాప్తు జరిపించాల్సిన అవసరం వుందని ఏకగ్రీవంగా నిర్ణయించారని చెప్పారు. అయితే ఏ రకమైన విచారణ జరపాలన్న విషయమై వారు ఏకాభిప్రాయానికి రాలేకపోయారని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుని గురువారం ప్రకటించవలసిందిగా కోరారని మంత్రి తెలిపారు.

అన్ని పార్టీలు అంగీకరిస్తే విచారణ జరపడానికి సిద్ధమేనని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ మంగళవారం ప్రకటించడంతో సమావేశం జరిగింది. కోట్ల రూపాయల వాపసు విషయమై సంయుక్త పార్లమెంటరీ సంఘం (జె. పి. సి.)తో విచారణ జరిపించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. జనతాదళ్ (ఎస్) సభ్యుడిగా శ్రీ సిన్హాకూడా విచారణకు డిమాండు చేశారు. అయితే జనతాదళ్ మాత్రం వాపసు ఇవ్వడాన్ని సమర్థించుకుంటూ, అక్రమాలేవీ జరగలేదని చెప్పింది.

వ్రసార భారతి ఏర్పాటు తేదీని, లాంఛనంగా ప్రకటించేముందు ప్రజాభిప్రాయాన్ని తీసుకుంటామని హోమ్‌శాఖ సహాయ మంత్రి శ్రీ సుబోధ్‌కాంత్ సహాయ్ బుధవారం లోక్‌సభలో తెలిపారు

బందరు ఆంధ్ర జాతీయ కళాశాలలో కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలకు చెందిన ఎన్.సి. సి. విద్యార్థుల క్యాంప్‌లో పారాచూట్ శిక్షణ దృశ్యం. 16వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ శ్రీ నేతాజీ పర్యవేక్షణలో ఈ శిక్షణ జరుగుతోంది

బేకర్, అజీజ్‌ల చర్చలు ప్రారంభం

జెనీవా, జనవరి 9 : గల్ఫ్ సంక్షోభంపై చర్చలు జరిపేందుకు అమెరికా విదేశాంగమంత్రి జేమ్స్‌బేకర్, ఇరాక్ విదేశాంగమంత్రి తారిక్ అజీజ్‌లు బుధవారం కలుసుకున్నారు. వారిద్దరు జెనీవా కాంటినెంటల్ హోటల్ కాన్ఫరెన్స్ హాలులో మధ్యాహ్నం 3-30 గంటలకు సమావేశమయ్యారు.

అంతకు ముందే చర్చలు ప్రారంభం కావలసి వుండగా, టి. వి. జర్నలిస్టులను హాలులోకి అనుమతించడంతో ఆలస్యమయ్యాయి.

విమానాశ్రయంలో శ్రీ అజీజ్ విలేకరులతో క్లుప్తంగా మాట్లాడుతూ చర్చలపై వ్యాఖ్యానించటం తొందరపాటు అవుతుందన్నారు. శ్రీ బేకర్ కూడా అదేదృక్పథంతో వున్నపక్షంలో సానుకూల, నిర్మాణాత్మక చర్చలు జరపడానికి తాను సిద్ధంగా వున్నానన్నారు.

"అమెరికావైపు నుంచి మేము ఎన్నో వింటున్నాం. మా వైఖరిని మేము చాలా స్పష్టంచేశాం. అటువంటి ప్రసంగాలు, మాటలు ఏవిధమైన సానుకూల ఫలితాలు తీసుకునిరాలేవు" అని శ్రీ అజీజ్ చెప్పారు.

ఒత్తిడికి ఇరాక్ లొంగదని, కానీ మొత్తం ఆప్రాంతంలో పరిస్థితిగురించి నిజాయితీగా అభిప్రాయాల మార్పిడికి అరమరికలులేకుండా వున్నదని ఆయన అన్నారు.

ఇరాక్ విదేశమంత్రితో చర్చలు జరిపేందుకుగాను అమెరికా విదేశాంగమంత్రి శ్రీ జేమ్స్ బేకర్ యిక్కడికి వచ్చారు. గల్ఫ్ సంక్షోభ పరిష్కారానికి శ్రీ తారిక్ అజీజ్‌తో జరిపే చర్చలు చిట్టచివరి అవకాశంగా ఆయన పేర్కొన్నారు.

జెనీవా కోయిన్‌ట్రిన్ విమానాశ్రయంలో రాత్రి 1.40 గంటలకు ఆయన విమానం దిగింది. విమానాశ్రయంలో ప్రకటన చేయడానికి శ్రీ బేకర్ యోచించలేదని అమెరికా అధికారులు చెప్పారు.

ఇంటింటా వెలిగితే అక్షరాస్యదీపం!
ఊరంతానిండుతుంద

బాధ్యతనుఉల్లంఘిస్తే తొలగిస్తా

న్యూఢిల్లీ, జనవరి 9: మంత్రిమండలి సభ్యుల సమిష్టి బాధ్యత మాత్రాన్ని ఉల్లంఘించినట్లయితే అటువంటి మంత్రులపై చర్య తీసుకునేందుకు తాను వెనుకాడనని ప్రధానమంత్రి శ్రీ చంద్రశేఖర్ మంగళవారం నాడు లోక్‌సభలో ప్రకటించారు.

లండన్ నుండి వెలువడే సైనాన్సియల్ టైమ్స్ పత్రికకు వ్యాయ, వాణిజ్యశాఖ మంత్రి డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి ఇచ్చిన ఇంటర్వ్యూపై గందరగోళంగా జరిగిన చర్చలో తోక్యం చేసుకుంటూ ప్రధాన మంత్రి ఈ పాపి ఇచ్చారు. జీరో అవర్‌లో శ్రీమతి సుభాషిణీఅలీ (సి.పి.యం.) ఈ ఇంటర్వ్యూ వ్యవహారాన్ని ప్రస్తావించారు. దానితో ప్రతిపక్ష సభ్యులందరు డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామిపై విరుచుకుపడ్డారు. శ్రీ స్వామి అత్యంతదారుణమైన వ్యాఖ్యలు చేశారని సభ్యులన్నారు.

అవలు వార్తాపత్రికలో ప్రచురితమైన విషయాలను డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామియే తన దృష్టికి మొదట తీసుకువచ్చారని, పత్రికలో వ్యక్తమైన అభిప్రాయాలను ఖండించారని ప్రధాన మంత్రి అన్నారు. చాలా సందర్భాలలో వార్తాపత్రికల వార్తలు వాస్తవానికి చేరువగా వుండటం లేదని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు. అందువల్ల అటువంటి వార్తల ఆధారంగా సభలో సమస్యలను లేవనెత్తటం సరికాదని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు. వార్తా పత్రికలో వెలువడిన అంశాలను తాను చెప్పలేదని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి స్పష్టంగా తెలియచేశారని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

ధిసుమతి ఎంకం విధింపును భయపడి తీసుకున్న చర్యగా డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి అభివర్ణించినట్లు సైనాన్సియల్ టైమ్స్ ప్రచురించిందని శ్రీ జస్వంతసింగ్ (బి.జె.పి.) అన్నారు. ఐ.యం.యఫ్. నుండి తీసుకునే రుణం ఖరారైన సమయంలో జరిగిన సంతకాలు జరిగే తేదీని కూడా శ్రీ స్వామి అహ్మదాబాద్‌లో చెప్పారని సభ్యులన్నారు.

అయితే ప్రధానమంత్రి తోక్యం అనంతరం ఈ వ్యవహారం ముగిసినట్లు స్పీకర్ శ్రీ రవిరే ప్రకటించారు. అయితే వెంటనే సి.పి.ఎ. నాయకులు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా ప్రతిపక్ష నాయకులు శ్రీ యల్.కె. అద్వానీలు మాట్లాడేందుకు స్పీకర్ అనుమతినిచ్చారు.

సభలో డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామియే స్పష్టమైన ఖండన ప్రకటన చేయటం సముచితంగా ఉంటుందని సూచించారు. ఆ తర్వాత శ్రీ అద్వానీ మాట్లాడబోతుండగా కాంగ్రెస్ (ఐ) సభ్యులు కేకలు పెట్టి ఆయన మాట్లాడకుండా చేశారు. ఈ వ్యవహారం ముగిసినట్లు స్పీకర్ ప్రకటించారని, అందువల్ల దీనిపై మరేదీ మాట్లాడేందుకు అవకాశం ఇవ్వరాదని కాంగ్రెస్ (ఐ) సభ్యులు ఆగ్రహంతో కేకలు వేశారు.

ఈ దశలో శ్రీ చంద్రశేఖర్ తిరిగి లేచి కాంగ్రెస్ సభ్యులను ప్రశాంతపరిచేందుకు యత్నించారు. స్పీకర్ ప్రకటించిన తర్వాత ఈ వ్యవహారం ముగిసినట్లే స్పీకర్ అనుమతించినందున ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వటం సముచితంగానే ఉంటుందని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

ఆ తర్వాత శ్రీ అద్వానీ మాట్లాడుతూ ఈ వ్యవహారంలో కేంద్ర అంశాలున్నాయన్నారు. ఒకటి ప్రభుత్వం యొక్క సమిష్టి బాధ్యత, రెండవ అంశం సైనాన్సియల్ టైమ్స్ పత్రిక వార్త యొక్క వాస్తవికత అని శ్రీ అద్వానీ చెప్పారు. అందువల్ల శ్రీ స్వామియే స్వయంగా ఖండించటం సముచితంగా వుంటుందన్నారు. అప్పుడు ప్రధాన మంత్రి లేదా ప్రభుత్వ విధానాన్ని మంత్రి మండలి సమిష్టిగా నిర్ణయిస్తుందని, వ్యక్తిగత ప్రకటనలేవీ ప్రభుత్వ విధానంగా ఉండవని అన్నారు. ఇంతకుముందు కూడా బ్రస్సెల్స్‌లో ఇజ్రాయిల్ మంత్రిని డాక్టర్ స్వామి కలుసుకున్నట్లు వార్తలు వచ్చాయన్నారు.

వత్తెవురం సర్పంచ్ లొంగుబాటు

తాడేపల్లిగూడెం జనవరి 9: (నవవార్త) :వత్తేవురం గ్రామంలో శ్రీ వేగి శివ నరిశింహరాజు ఇంటిని వేలమట్టం చేసిన నేర ఆరోపణపై గ్రామసర్పంచ్ శ్రీ నచ్చుమల్లు వారాయణరాజు మరొక 20 మంది తాడేపల్లిగూడెం మేజిస్ట్రేటు కోర్టులో లొంగిపోయారని, కోర్టు వారికి బెయిల్ మంజూరు చేసినట్లు చీఫ్‌లు ఎస్.ఐ. శ్రీ విజయ్‌పాల్ తెలిపారు.

డిప్యూటీరిజిస్ట్రార్‌గా కృష్ణమోహన్‌రావు

విజయవాడ, జనవరి 9: కో-ఆపరేటివ్ సొసైటీల డిప్యూటీ రిజిస్ట్రార్‌గా శ్రీ ఎ. కృష్ణమోహన్‌రావు మంగళవారం నాడే బాధ్యతలు స్వీకరించారు.

శిక్షణ

MAMS/DAMS/LIMS/RMP

డాక్టర్ శిక్షణా వివరాలకు రెండు రూపాయల స్టాంపులు పంపండి. I.M.M.W.S.
Near old Bus Stand,
Chilakaluripet-522 616

బుట్టదాఖలా

(1వ పేజీ తరువాయి)

శ్రీ దినేష్‌సింగ్ పేర్కొన్నారు.

ఈ అంశంపై సభ ఆమోదంతో సభాపతి తీసుకున్న వైఖరి సభ అత్యుత్తమ సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకుని చేసినదేనని ప్రొఫెసర్ మధుదండావతే అన్నారు. న్యాయ వ్యవస్థ, లెజిస్లేచర్, పాలనావ్యవస్థ ఒకరిపై ఒకరు దురాక్రమింపకొనకుండా రాజ్యాంగ నిర్మాతలు తగినంత కట్టడి ఉండేలా చేశారని, సభాపతి నిర్ణయాలు న్యాయసంబంధ సమీక్షకు లోబడితావని, ఇది తుది నిర్ణయమని ప్రొ. దండావతే చెప్పారు.

లెజిస్లేచర్‌కు కోర్టులు గౌరవం ఇవ్వాలని, పార్లమెంటు, లేదా స్పీకర్ పరిధిలో న్యాయవ్యవస్థ జోక్యానికి తాము ఇష్టపడబోమని ఆయన అన్నారు.

ప్రస్తుత పార్లమెంటు సమావేశాలు ముగిసేలోగా అనర్హత సమస్యపై సభాపతి ఒక నిర్ణయం తీసుకోవాలని ఆయన చెప్పారు.

ప్రభుత్వం తరపున అఫిడవిట్ దాఖలయినందున మొత్తం ప్రభుత్వం తప్పు పట్టబడిందన్నారు. సావధాన తీర్మానం సెప్టెంబర్‌లో ఒక భాగమని కూడా ఆయన గుర్తు చేశారు.

రాజ్యసభలో నిరసన

అనర్హత సమస్యపై భారత అటార్నీ జనరల్ ఢిల్లీ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయడం పట్ల రాజ్యసభ సభ్యులు బుధవారంనాడు నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ (ఐ) సభ్యుల నుంచి నిరసనల మధ్య జీరో అవర్‌లో జనతాదళ్ సభ్యుడు శ్రీ కె.జి. మహేశ్వరప్ప ఈ అంశాన్ని లేవనెత్తారు. ఆ చర్య సభాగౌరవ మర్యాదలను దెబ్బతీసిందని ఆయన అన్నారు.

ఆ సమస్యను లేవనెత్తడానికి అనుమతించవలసిందిగా శ్రీ జె.పి. మాథుర్ (బి.జె.పి.), డాక్టర్ బావుకల్దాత (జనతాదళ్) సభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి జయంతి నటరాజన్‌ను కోరగా శ్రీ వి. నారాయణస్వామి (కాంగ్రెస్) ఆయన సహచరులు ఆ సమస్య ఇతర సభకు సంబంధించినదని అభ్యంతరం తెలిపారు.

ఆ అంశం న్యాయస్థానంలో పెండింగులో ఉన్నదని, పైగా ఈ సభకు సంబంధించినది కాదని చెబుతూ శ్రీమతి నటరాజన్ త్రోసిపుచ్చారు. ఢిల్లీ హైకోర్టు విచారణలను ప్రశ్నించడం తన ఉద్దేశ్యం కాదని శ్రీ మహేశ్వరప్ప అన్నారు. ఆ సమస్యను సభలో లేవనెత్తడానికి తన డిమాండుకు మద్దతుగా ఆయన రాజ్యాంగంలోని 123వ అధికరణాన్ని ఈ సందర్భంగా ఉటంకించారు

అటార్నీ జనరల్‌ను సభకు పిలిపించాలని ఆయన డిమాండ్ చేశారు. సభాధ్యక్షుని దూలింగును సభ్యుడు సవాలు చేయడంపై శ్రీ జాకబ్ (కాంగ్రెస్) తీవ్ర అభ్యంతరం తెలిపారు.

రద్దుసవాలు నెదుర్కొంటాం

నందవాసి, జనవరి 9 : తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దుచేసే ఏ సవాలునైనా పాలక డి. ఎం. కె. పార్టీ ఎదుర్కొంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి అన్నారు.

వంగై-అన్నా, ఉత్తర అర్కాట్ అంబేద్కర్, తిరువన్నామలై శంబువరి తుడన్న సంగతి గుర్తించుకోవాలన్నారు. బి. జె. పి. అధ్యక్షుడు శ్రీ అద్వానీ జరిపిన రథయాత్ర మాత్రమే కేంద్రంలో నేషనల్ ఫ్రంటును అధికారంనుంచి కూల్చి వేసిందని ఆయన అన్నారు. అయోధ్యలో ఆలయ నిర్మాణం వారి ఉద్దేశ్యమైతే వారు ఇప్పుడు మౌనంగా ఎందుకున్నారు అని ఆయన ప్రశ్నించారు. బి. జె. పి. వారు మండల్ కమిషన్ నివేదిక సిఫార్సులు అమలు కోరుకోవటల్లేదన్నారు.

కరుణానిధి

యూనిట్ జిల్లాలో రెండు రోజుల విస్తృత పర్యటన ముగింపు సందర్భంగా గత రాత్రి ఇక్కడ ఒక బహిరంగసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయన్న ఆరోపణలపై తన ప్రభుత్వాన్ని రద్దు చేయించడానికి కొందరు కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారని శ్రీ కరుణానిధి ఆరోపించారు. డి. ఎం. కె. పదవే ముఖ్యంకాదని, 13 యేళ్లపాటు అధికారంలో లేకుండా అనేక కష్టాలను అనుభవించిందని ఆయన అన్నారు. అన్ని అత్యాచారాలను తట్టుకుని మేము నిలబడ్డాం. అందుకే ప్రజలు తమకు ఓటు వేశారని, కాని ఏ త్యాగాలు చేయని వారు, ఏ బాధలూ అనుభవించని వారు తన మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండు చేస్తున్నారని ఆయన విమర్శించారు. తన ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని ప్రధాని దగ్గరకు వెళ్లిన వాళ్లు ప్రధాని శ్రీ చంద్రశేఖర్ తనకు స్నేహితుడన్నారు.

కూలిన సోవియట్ యుద్ధ విమానం

లండన్, జనవరి 9 : స్కాట్‌హోమ్‌కు 200 కి.మీ. దూరంలో సోవియట్ యుద్ధ విమానమొకటి మంగళవారం బాల్టిక్‌సీలో కూలిపోయినట్లు టాస్ వార్తాసంస్థ తెలిపింది. విమాన సిబ్బంది ఇద్దరూ బయటకు దూకేసారు, రబ్బరు పడవలో వున్న వారిని గంట తర్వాత స్వీడిష్ హెలికాప్టర్ తీసుకు వెళ్ళింది.

పాక్ నుండి అమెరికా పౌరుల తరలింపు

ఇస్లామాబాద్, జనవరి 9 : గల్ఫ్‌లో యుద్ధం అనివార్యమయ్యే పక్షంలో పాకిస్తాన్‌లోని ముస్లిం మత ఛాందసులు పశ్చిమ దేశాల దౌత్యకార్యాలయాలపై విరుచుకుపడే ప్రమాదం వుంది. ఈ సమాచారాన్ని అమెరికా దౌత్యకార్యాలయం పసిగట్టింది. అందుకే పాకిస్తాన్ నుండి వెళ్లిపోదలచిన అమెరికన్ పౌరులను స్వదేశానికి తరలిస్తానని ప్రకటించింది. ఇతర పశ్చిమ దేశాల దౌత్య కార్యాలయాలు కూడా తమ భవనాల చుట్టూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసుకున్నాయి.

జనవరి 15 తరువాత ఇరాక్‌పై అమెరికా నేతృత్వంలోని బహుళ జాతి సైన్యాలు దాడిచేసే ముస్లిం మత ఛాంద సవర్గాల ప్రదర్శనలు జరపాలని సంకల్పించినట్లు పాకిస్తాన్ ప్రభుత్వం తెలియజేసిందని దౌత్యవర్గాలు వెల్లడించాయి. భద్రతా ఏర్పాట్ల గురించి పాక్ ప్రభుత్వ అధికారులతో అమెరికా, ఇతర పశ్చిమ దేశాల దౌత్యాధికారులు చర్చలు జరిపారు. అమెరికా, ఇతర పశ్చిమ దేశాల పౌరుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పాక్ అధికారులు హామీ ఇచ్చారు. ముందు జాగ్రత్త చర్యలు గైకొనవలసిందిగా పాక్ ప్రభుత్వాన్ని అమెరికా కోరింది. వచ్చే వారంలో అమెరికన్ పౌరులెవరైనా పాకిస్తాన్ నుండి స్వదేశం వెళ్లాలనుకుంటే ఏర్పాట్లు చేయవలసిందిగా వాషింగ్టన్ సూచించింది. ఇది స్వచ్ఛందంగా జరుగుతుందనీ, అమెరికా దౌత్యకార్యాలయం ఎవరినీ బలవంతంపెట్టదనీ దౌత్యాధికారి చెప్పారు.

పాకిస్తాన్ ప్రభుత్వం 5000 మంది సైనికులను సౌదీ అరేబియాకు తరలించింది. త్వరలో మరో 6 వేల మందిని గల్ఫ్‌కు పంపిస్తానని వాగ్దానం చేసింది. అయితే గల్ఫ్‌లో అమెరికన్ సేనల ఉనికిపట్ల పాకిస్తాన్‌లో క్రమంగా వ్యతిరేకత పెరుగుతోంది. ఇస్లామాబాద్, పెషావర్, లాహోర్, కరాచీలలో అమెరికన్ దౌత్య కార్యాలయాలవద్ద ఇటీవల శాంతియుత ప్రదర్శనలు జరిగాయి.

అమెరికా ముద్దులుగల ఉగ్రవాదులు మక్కాలో మసీదును స్వాధీనం చేసుకున్నారనే తప్పుడు వార్త ప్రచారం కావడంతో 1979లో ఇస్లామాబాద్‌లోని అమెరికా దౌత్య కార్యాలయంపై ముస్లిం తీవ్రవాదులు దాడిచేసి కొల్లగొట్టారు కార్యాలయాన్ని దగ్ధం చేశారు. 1989 ఫిబ్రవరిలో సాల్మన్ రష్దీ నవల శాటనిక్ వర్సెస్‌కు వ్యతిరేకంగా అమెరికా రాయబార కార్యాలయం ఎదుట జరిగిన ప్రదర్శన హింసాత్మకంగా మారి 7గురు మరణించారు.

స్వామి సదాచారి అరెస్ట్

న్యూఢిల్లీ, జనవరి 9 : భగవత్ స్వరూపుడిగా చెప్పుకుంటున్న స్వామి సదాచారి అలియాస్ వినోద్ అనంద్‌ఝూను మంగళవారం రాత్రి ఇక్కడ అరెస్ట్ చేశారు. దక్షిణ ఢిల్లీలోని ఆయన ఇంటిపై పోలీసులు దాడిచేసి అక్రమ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

జమ్ము, జనవరి 9 : నగరంలోని చేదమందిర్ ప్రాంతంలో బుధవారం ఉదయం ముగ్గురు ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఒక వ్యక్తి గాయపడ్డారు. గాయపడిన వ్యక్తిని పింకీ రాణీ‌పుత్‌గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

భారత్‌లోకి శ్రీలంక తమిళుల ప్రవేశం తగ్గుదల

విశాఖపట్నం, జనవరి 9 : గత రెండు వారాలుగా దేశంలోకి శ్రీలంక తమిళుల ప్రవేశం గణనీయంగా తగ్గినట్లు నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ ఎల్. రామ్‌దాస్ బుధవారం ఇక్కడ పేర్కొన్నారు. గతవారం శ్రీలంక తమిళుల ప్రవేశం పూర్తిగా నిల్చిపోయిందనీ, అంతకుముందు వారంలో కేవలం 15 నుండి 20 మంది మాత్రమే భారత్‌లోకి ప్రవేశించారని ఆయన విలేకరులకు తెలిపారు.

అయినప్పటికీ నౌకాదళం తన గస్తీని ముమ్మరం చేయగలదన్నారు. గల్ఫ్ పరిస్థితిని ఆయన ప్రస్తావిస్తూ నౌకాదళాన్ని అప్రమత్తం చేయగలమన్నారు. ప్రభుత్వం ఏ బాధ్యత అప్పగించినా నిర్వహించేందుకు సిద్ధంగా నౌకాదళం వుండగలదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో త్వరలో సైనిక శిక్షణ స్కూల్‌ను నౌకాదళం త్వరలో నెలకొల్పగలదన్నారు. త్రివిధ దళాలకు చెందిన అధికారులకు, సైనికులకు అక్కడ శిక్షణ ఇవ్వగలమనీ, ఈ సైనిక శిక్షణస్కూల్ ఏర్పాటు మూడేళ్లలో పూర్తి కాగలదని భావిస్తున్నామన్నారు. తొలుత శ్రీ రామదాస్ నౌకాదళం గౌరవ వందనాన్ని స్వీకరించి అధికారుల, నావికుల నుద్దేశించి ప్రసంగించారు.

శాంతికావాలాయుద్ధంకావాలా

నాసింబ్లస్, జనవరి 9 : ఇరాక్ నేత సద్దాం హుస్సేన్‌తో రాజీపడవలసిందిగా ఏయే దేశాల నుండి వస్తున్న వత్తిడికి లొంగరాదని మిత్రరాజ్యాలకు అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్ విజ్ఞప్తి చేసారు. శాంతి కావాలో, యుద్ధం కావాలో తేల్చుకోడానికి ఇరాక్ అధ్యక్షుడికి మరో ఆరునెలలు గడువు వుందని జార్జిబుష్ అన్నారు.

కువైట్ నుండి ఇరాక్ సేనల ఉపసంహరణను ఐక్యరాజ్యసమితి పెట్టిన గడువు జనవరి 15వతేదీతో ముగుస్తుంది. జనవరి 15వతేదీ గడువు యుద్ధం ప్రారంభానికి కాదనీ, శాంతి కావాలో, సమరం కావాలో సద్దాం తేల్చుకోవడానికి పెట్టిన గడువని ఆయన స్పష్టం చేశారు. మిత్రరాజ్యాల ప్రజలను ప్రేరేపించి జార్జిబుష్ ప్రసంగించారు. జనవరి 15లోగా కువైట్ నుండి ఇరాక్ దళాలు శాంతియుతంగా వైదొలగడానికి జెనీవా సమావేశమే ఆఖరి అవకాశమన్నారు.

జనవరి 15 గడువు పూర్తిగానే గల్ఫ్‌లో మోహరించిన పశ్చిమ దేశాల సేనలు, అరబ్ సేనలు ఇరాక్‌పై తక్షణం దాడి చేస్తాయని భావించిన వసరంలేదనీ, మిత్రరాజ్యాలు ఇరాక్‌పై దాడి చేయాలనుకుంటే చేయవచ్చునని ఆయన అన్నారు. సద్దాంను హెచ్చరించడానికే ఈ గడువు ఉద్దేశమన్నారు.

'కువైట్ నుండి వెనుదిరుగు.

సద్దాం తేల్చుకోవాలి: బుష్

జాగు చేయవద్దు, పరతులు వద్దు. లేకుంటే ఐక్యరాజ్య సమితి ఆదేశాన్ని అమలు చేయడానికి అవసరమైన చర్యలను మిత్రరాజ్యాలు తీసుకుంటాయి. మిత్రరాజ్యాలను ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండుమని సద్దాంను హెచ్చరించడమే జనవరి 15 గడువు లక్ష్యం' అని అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు.

రికార్డు చేసిన 7 నిముషాల బుష్ ప్రసంగాన్ని నిన్న మధ్యాహ్నం అమెరికా సమాచార సంస్థ ట్రాన్స్‌మిటర్ల ద్వారా ప్రపంచంలోని అన్ని అమెరికన్ దౌత్యకార్యాలయాలకు ప్రసారం చేశారు. బుష్ ప్రసంగాన్ని ఏ దేశంలో సైనా ప్రసారం చేయడానికి వీలవుతుంది.

ఏమైనా సరే యుద్ధాన్ని నివారించాలని పశ్చిమ వర్తకులకు లొంగిపోరాదని మిత్రరాజ్యాల ప్రజలకు తెలియచెప్పడమే బుష్ కోరిక.

ఎర్రసముద్రంలో సోవియట్ ఆయుధనౌక

ఎర్రసముద్రంలో నిలిపివేయబడిన సోవియట్ ఆయుధ నౌకలో టాంక్ భాగాలు, ప్రేలుడు పదార్థాలు, ఇతర సైనిక సామగ్రి వున్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. ఇరాక్‌పై ఐక్యరాజ్య సమితి ఆంక్షలకు సోవియట్ చర్య విరుద్ధమని అమెరికా అధ్యక్ష భవనం ప్రతినిధి పిట్జ్‌వాటర్ పేర్కొన్నారు. నౌకలోని సామగ్రి భద్రతా మండలి తీర్మానాలకు అనుగుణంగా వున్నట్లయితే నౌకను జోర్డాన్ రేవుకు అనుమతించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

20 వేల లబ్ధిదారులకు 10వేల ఎకరాలపంపిణీ

కాకినాడ, జనవరి 9:: తూర్పు గోదావరి జిల్లా ఇంతవరకు మొత్తం 10 వేల ఎకరాల మిగులు భూమిని 20 వేలమంది బలహీనవర్గాల లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ సి. ఉమామహేశ్వరరావు తెలియజేశారు.

ఈరోజు కాకినాడలో పత్రికా విలేకరుల సమావేశంలో మిగులు భూమిని పంపిణీ చేయుటకు 3889 ఎకరాల భూమిని 6623 మంది షెడ్యూలు కులాల వారికి 2501 ఎకరాల భూమిని 1142 షెడ్యూల్డు తెగలవారికి 2336 ఎకరాల భూమిని 4126 మంది వెనుకబడిన తరగతుల వారికి 760 ఎకరాల భూమిని 1812 మంది ఇతర కులాలకు చెందిన బలహీనవర్గాల వారికి పంపిణీ చేసినట్లు, ఇండ్ల స్థలాల క్రింద 6034 మంది లబ్ధదారులకు పంపిణీ చేసినట్లు వివరించారు.

1990-91 ఆర్థిక సంవత్సరానికి 500 ఎకరాల మిగులు భూమిని పంపిణీ చేయుటకు లక్ష్యంగా పెట్టి ఇప్పటి వరకు 370 ఎకరాల భూమిని 450 మంది బలహీనవర్గాల వారికి పంపిణీ చేసినట్లు తెలియజేశారు.

మిగులు భూములను స్వాధీనపరుచుకోవటంలో జిల్లాలో 1840 కేసులు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు.

జిల్లాలో పౌరసరఫరా వ్యవస్థ గురించి వివరిస్తూ ప్రజలకు నిత్యావసర వస్తువుల పంపిణీ క్రమబద్ధం చేసినట్లు ఒక ప్రత్యేక తేదీని నిత్యావసర వస్తువులను చౌకదుకాణాలకు చేరవేయడానికి ఒక నిర్దిష్టమైన తేదీనాటికి ప్రజలకు ఆయా నిత్యావసర వస్తువులు పంపిణీ అయ్యేలాగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.

జిల్లాలో 10 లక్షల కొత్త రేషన్ కార్డుల అవసరముండగా ఇప్పటికే 2 లక్షల కార్డులు ముద్రించినట్లు, కొత్త కార్డులు ఇవ్వడం ముద్రణ పూర్తి అయిన వెంటనే చేపడతామని వివరించారు.

గత 4, 5 సంవత్సరాల నుండి భూమిశిస్తు వసూలు జరగలేదని, ఈ సంవత్సరం వసూలు చేయవలసిన శిస్తు కలుపుకొని జిల్లాలో మొత్తం 13 కోట్ల రూపాయలు భూమిశిస్తు వసూలు కావలసి వుందని ఈ డిసెంబరు నెలాఖరుకు ఒక కోటి రూపాయలు మాత్రం వసూలు కాబడినట్లు జాయింట్ కలెక్టర్ చెప్పారు.

ఈయన ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమిశిస్తు వసూలు విషయంలో జిల్లా కలెక్టర్ క్రింద అధికారులకు నిర్బంధంగా భూమిశిస్తు వసూలు చేయవద్దని ఆదేశాలు ఇచ్చినట్లు వార్తలు ప్రచురించడంలో యథార్థం లేదని, వచ్చిన సమాచారులు పరిశీలించి ప్రభుత్వం వారికి పంపగలమని మాత్రమే కలెక్టర్ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

ప్రస్తుత సంవత్సరంలో 'టుంగ్రో వైరస్' వలన దెబ్బతిన్న ప్రాంతాలను సర్వే జరిపి, ఏఏ ప్రాంతాలలో ఎంత దెబ్బతిందో ఆ ప్రాంతం వారు మాత్రమే రెమిషన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, ఇది సుమారు ఒక కోటి రూపాయలు ఉంటుందని, కావున పాత బకాయిలు ఈ సంవత్సరం రెమిషన్ లేనివారు భూమిశిస్తు మొత్తం కట్టవలసి వుందని ఆయన వివరించారు. (వి)

స్టా ప్రమాదంలో గృహిణికి గాయాలు

వైరా, జనవరి 9: (నవవార్త): మండల కేంద్రమైన వైరాలో ఆదివారం ఉదయం ప్రమాద వశాత్తూ స్టా మంట చీరకు అంటుకొని శరీరం కాలిన ఒక గృహిణి పరిస్థితి ఆందోళనకరంగా వుంది.

పోలీసువర్గాల కథనం ప్రకారం శ్రీమతి జి. రాణి (21) ఆదివారం ఉదయం తమ గృహంలో స్టాపై పాలు వేడిచేస్తున్న సమయంలో చేయితగిలి స్టా కిందపడి తన చీరకు అంటుకొన్నట్లు ఆమె పోలీసులకు తెలిపినట్లు వారు తెలిపారు.

భర్త శ్రీ సోమణ, ఆమె ఇద్దరు స్థానిక ప్రైవేట్ విద్యాలయంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వీరిద్దరికి గత మార్చి 12వ తేదీన వివాహం జరిగింది. తీవ్రంగా కాలిన శ్రీమతి రాణిని వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి ఆందోళనకరంగా వుందని ఆమె సమీపబంధువులు తెలిపారు.

రెండుగూడ్స్‌రైళ్లు ఢీ: ఇద్దరు మృతి

గౌహతి, జనవరి 9 : హౌతారా రైల్వే స్టేషన్ వద్ద చేటి తెల్లవారుఝామున రెండు గూడ్స్ రైళ్లు ఎదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరు రైల్వే ఉద్యోగులు మరణించగా మరో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో బ్రాడ్‌గేజ్ కోల్ స్పెషల్ డ్రైవర్ ఎన్.సి. ధర్, డీజిల్ అసిస్టెంట్ డ్రైవర్ ఎ.సి. కలిత్ అక్కడికక్కడే మరణించారు.

ఈప్రమాదం కారణంగాఅన్నారుకు, దేశంలోని ఇతర ప్రాంతాలకు బ్రాడ్‌గేజ్ లైన్‌పై రైళ్ళ రాకపోకలు నిల్చిపోయాయి.

తెలుగుయువత సమావేశం

నెల్లూరు, జనవరి 9: (నవవార్త): నెల్లూరు పట్టణ తెలుగుయువత సమావేశం సోమవారం జిల్లా తెలుగుయువత ప్రచార కార్యదర్శి శ్రీ కందుల విజయభాస్కర్ ఆధ్వర్యంలో జరిగింది. సభ్యత్వ నమోదు, కమిటీల నిర్మాణం తదితర విషయాలపై సమావేశంలో చర్చలు జరిగాయి.

సమావేశంలో తెలుగుదేశం పట్టణ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు శ్రీ వై.వి. సుబ్బారావు తదితర యువత నాయకులు పాల్గొన్నారు. దాదాపు 500 మంది కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు.

బూర్గంపాడుసారపాకరోడ్డు

బూర్గంపాడు, జనవరి 9: (నవవార్త): మండల కేంద్రమైన బూర్గంపాడు నుండి సారపాక మీదుగా భద్రాచలం చేరుకునే జాతీయ రహదారి అధ్వాన్నంగా తయారైంది.

ఈ రహదారి నిత్యం అనేక ఖ్యాత మోటారు వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది.

ఈ రోడ్డుపై మరమ్మత్తులు జరిపి చాలా కాలమయినందు, భారీవర్షాలు, వరదల కారణంగా ఈ రోడ్డు కొంత మేరకు కృంగి కంకరరాళ్ళు బయటపడి, గోతులమయం కావటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దూరప్రయాణీకులకు, ఈ అరు కిలోమీటర్ల అధ్వాన్న రోడ్డు ప్రయాణం ఒక ప్రత్యక్ష నరకాన్ని మాపించగలదనటంలో సందేహంలేదు. అందువల్ల రానున్న శ్రీరామనవమి నాటికి ఈ జాతీయ రహదారిని బాగుచేసి, కల్వర్టులను మరమ్మత్తుచేసి, సారపాక వద్ద ఉన్న 'ఎప్టా'ను ఎంతయిన వంతెనగా మార్చాలని ప్రయాణీకులు ఆర్ అండ్ బి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

డ్రైవర్ హత్య; టాక్సీ అపహరణ

కొవ్వూరు, జనవరి 9: (నవవార్త) : టాక్సీని బాడుగకు మాట్లాడుకుని, డ్రైవరుని హత్యచేసి టాక్సీని అపహరించిన ఉదంతం మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘోరానికి పాల్పడిన దుండగులు పట్టివేత

దుండగులను హైదరాబాద్‌వద్ద పోలీసులు పట్టుకోవడంతో అసలు కథంతా బయటపడింది.

రాజమండ్రి నుండి కొవ్వూరుకు ముగ్గురు వ్యక్తులు టాక్సీ మాట్లాడుకున్నారు. తర్వాత వారు టాక్సీ యజమాని, డ్రైవర్ అయిన చిన్నం ఎర్రయ్య (34)ను దారుణంగా హత్య చేసి కొవ్వూరు ఫాక్టరీ వద్ద గోదావరిలో పడేసి కారుతో సహా పరారయ్యారు. హైదరాబాద్ పాలిమేరల్లో దుండగులు కారు నెంబరు ప్లేటు మారుస్తుండగా, పోలీసులు అనుమానించి పట్టుకోవడంతో, హత్య విషయం వెల్లడయింది. మంగళవారం ఉదయం డ్రైవర్ శవాన్ని కొవ్వలోనుండి వెలికి తీసి పోస్టుమార్టం జరిపారు.

కేసును డి. ఎస్. పి. శ్రీ సి. వీరభద్రరావు ఆధ్వర్యంలో సి. ఐ. శ్రీ సి. కృష్ణమోహన్, స్థానిక ఎస్. ఐ. శ్రీ ఎం. వెంకటరెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

హత్యచేయబడిన రాజమండ్రికి చెందిన టాక్సీ డ్రయివరు యర్రయ్య (35) ఫొటో.

రాజమండ్రికి చెందిన టాక్సీడ్రయివరు యర్రయ్య (35)ను హత్యచేసి గోదావరిలో పడవేసినప్పటిఫొటో. (చేతులను వెనుకకుకట్టివేసినారు).

దినఫలం

గురువారం
10-1-1991
గంటల పంచాంగము

శ్రీ ప్రమోద నామ సం. పౌష మాసం, బ. దశమి : గురువారం

1991వ సంవత్సరము జనవరి 10, గురువారం, గురు : బ. దశమి : సా. 4-47, విశాఖ : పూర్తి, వర్జ్యం : ప. 11-03 మొదలు 12-51 వరకు.

1991వ సంవత్సరము జనవరి 11, శుక్రవారం, శుక్ర : బ. ఏకాదశి : సా. 7-21, విశాఖ : ఉ. 7-40, వర్జ్యం : ప. 12-11 మొదలు 1-59 వరకు.

మేషం : వత్తిళ్లకారణాన మీకు అధికవృద్ధికరమైన మార్పు కానున్నది. మీ యింట శుభం జరుగుట నిశ్చయం.

ఇరిగినేని వారసుడెవరో?

ఒంగోలు, జనవరి 9 (నవవార్త) :రాష్ట్రంలో పి.సి.సి. కార్యవర్గ విస్తరణ, అనేక జిల్లా అధ్యక్షుల మార్పుతో ఇరిగిన విషయం మీ పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా పని చేస్తున్న, కనిగిరి తానన నభ్యుడు శ్రీ ఇరిగినేని తిరుపతి నాయుడి స్థానంలో, మరో అభ్యర్థిని ఎంపిక చేయాలనే యోచనలో పి.సి.సి. ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లా డి.సి.సి. అధ్యక్ష పదవి నుండి, తాను స్వచ్ఛందంగా తప్పుకోవటానికి, శ్రీ ఇరిగినేని నిర్ణయించుకున్నాడని ఆయన వర్గీయులు తెలిపారు. శ్రీ ఇరిగినేని శాసనసభ్యుడుగా కనిగిరి నియోజకవర్గం అభివృద్ధికి ఎక్కువ సమయం కేటాయించవలసినట్లుగా, కనిగిరి ప్రాంతానికి కృష్ణాజలాల కోసం ఇరిపేక్షిపై ప్రధానపాత్ర వహించే విషయంలో మరింత శ్రద్ధ వహించటానికి నిశ్చయించుకొన్నట్లు ఆయన వర్గీయులు వెల్లడిస్తున్నారు. అదీగాక శ్రీ ఇరిగినేనికి మంత్రి పదవి కూడా లేదా రాష్ట్ర స్థాయిలో ఒక ఉన్నత పదవి ఇవ్వటానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి పార్టీ అధిష్టానవర్గం పరిశీలిస్తున్నట్లు కూడా తెలిసింది.

ఇది ఇలా ఉండగా జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షపదవి రేసులో ఎందరో ఆశించవచ్చునని అనుకుంటున్నా, ఇరిగినేని తిరుపతి నాయుడు పలువిధాలుగా నిరాకరించినా దా చెన్నారెడ్డి మంత్రి వర్గంలో ఉన్న జిల్లాకు చెందిన శ్రీ [illegible] మంత్రి పదవి కోల్పోవలసి వచ్చినా, కొత్త మంత్రివర్గంలో ఈ జిల్లా నుండి మళ్ళీ వైశ్య హోదాన శాసనసభ్యుడు శ్రీ జి.వి.కే. షికి పదవులేకపోవటంవల్ల, కనిగిరి నియోజకవర్గాన్ని మరొకసారి చెప్పించటం కోసం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షపదవి పూర్తిగా ఆయనకు కేటాయించాలని రాష్ట్ర నాయకత్వం ఆలోచిస్తున్నదని, అందువల్ల ఈ జిల్లా కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడిగా శ్రీ ఆంగిలకుర్తి జాలయ్యకే ఈ పదవి లభించే అవకాశాలు మెండుగా ఉన్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. ఒక వేళ వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే ఆలోచన పార్టీ నాయకులకు వస్తే, ప్రస్తుత డి.సి.సి కార్యదర్శి శ్రీ వై.వి యాదవ్‌కు ఈ పదవి లభించగలదని తెలుస్తున్నది. వైశ్య శ్రీ యాదవ్ పి.సి.సి. నెత్తి శ్రీ హనుమంతరావుకు ముఖ్య అనుచరుడుగా పేరుంది. ఎన్నో సంవత్సరాల నుండి పార్టీని అంటిపెట్టుకొని, పార్టీ అభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తున్న, కార్యశీలి కూడా శ్రీ యాదవుడు అధిక శాతం అంగీకారం కలదని తెలుస్తున్నది.

ప్రకాశం జిల్లాలో కాపు సంఘానికి కాంగ్రెస్‌పార్టీలో ఏ విధమైన గుర్తింపు లభించలేదని, ఆ సంఘ కార్యకర్తలు తీవ్ర నిరాశతో వున్నారని తెలుస్తున్నది. ఈ కారణంగా అధిక శాతం గల కాపు కులానికి ప్రాధాన్యత కల్పించే పరిస్థితి వస్తే శ్రీ వెన్నలపాటి వెంకటేశ్వర్లకు కూడా అవకాశాలున్నాయి. ప్రమత్తనాదానేటెడ్ పదవులపట్ల చూపుతున్న శ్రద్ధ పార్టీ అభివృద్ధి పట్ల చూపించలేదని, ఏ విధమైన పదవులు ఆశించకుండా పార్టీ అభివృద్ధికే, ప్రధానంగా కృషి సలిపే వారికే పార్టీ నాయకత్వం అప్పగించాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు అభిప్రాయపడ్డారు.

మండల్ కమిషన్ అమలుపరచాలి

పాల్వంచ, జనవరి 9 (నవవార్త) : కేంద్రప్రభుత్వం మండల్ కమిషన్‌ను అమలు పర్చాలని, లోపభూయిష్టమైన విధానంలో మార్పులు తీసుకొని రావాలని ఎ.ఐ.యస్.యఫ్ జిల్లా కార్యదర్శి శ్రీ కె. అల్లాంరెడ్డి అన్నారు.

స్థానిక ఏ. ఐ. టి. యు. సి కార్యాలయంలో జరిగిన ఏ. ఐ. ఎస్. ఎఫ్. మండల సమాఖ్య మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వార్తాపత్రాల వర్గాలు కురిపిస్తున్నారే తప్ప, అవి ఆచరణలో మాత్రం అమలు పరుచుట లేదని శ్రీ రెడ్డి పేర్కొన్నారు. పట్టణ సి.పి.ఐ కార్యదర్శి శ్రీ యు. భాదర్‌బాబా మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలపై జరిగిన చర్చలో పినపాల్ స్టేజి వద్ద బోరు వేసే విషయం పెండింగ్‌లో ఉండి పరిష్కారం కాలేదని, భానాపురంలో డ్రిల్లింగ్ చేశారు కాని హెడ్ మాత్రం అమర్చలేదని, అలాగే ముసలమడు గ్రామంలో బోరు అపరిష్కృతంగా వుందని వైరా సర్పంచ్ శ్రీ టి.ఎస్. ప్రసాద్ సభ దృష్టికి తెచ్చారు ఇంజనీరింగ్ శాఖ వారు భానాపురంలో హెడ్ పంప్ పెడతామని, గరికపాడులో ఏని పూర్తయిందని వివరించారు. డి.ఆర్. డి.ఎ. రుణాలు ఒక ప్రహసనంగా తయారయ్యాయని ఈ పథకాలు ఎందుకు మంజూరు చేయాలని అన్ని గ్రామాల సర్పంచ్‌లు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సమావేశంలో అన్ని శాఖాధికారులు పాల్గొన్నారు.

ఆతృత పసిగట్టి ఆరగించిన చోరులు

నెల్లూరు, జనవరి 9 (నవవార్త). సినిమా తెల్లారిన అనతికాలంలో ఇంటి ధ్యాన మరచిపోతే దోపిడీ దొంగలు ఇల్లుగుల్ల చేసిపోతారని తెలియజెప్పే ఒక సంఘటన జిల్లాలోని ఆత్మకూరు పట్టణంలో జరిగింది. సినిమా చూడాలన్న తపనతో, అందులో సినిమాకు సమయం దాటిపోతుందన్న ఆతృతతో సి.హెచ్. కృష్ణవేణి అనే మహిళ తన ఇంటికి తాళం వేసి ఎంచక్కా మ్యాటినీ సినిమాకు వెళ్లింది. ఈ విషయాన్ని పసిగట్టిన దోపిడీ దొంగలు తాళం పగులగొట్టి ఇంటిలోకి ప్రవేశించి ఇంట్లో వున్న రెండు బంగారు గొలుసులు, ఒక ఉంగరం, రెండు వేల నగదు దొంగిలించుకొనిపోయారు. సినిమా నుంచి వచ్చిన ఆ మహిళ ఇంటిలో జరిగిన దొంగతనం తెలుసుకొని అలోచిస్తోందట ఆమె భర్త ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్మకూరు ఎస్.ఐ. శ్రీ యు కోటేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధులకు సత్కారం

వీరాల, జనవరి 9 (నవవార్త). స్థానిక ప్రొటెస్టెంట్ ఎతుర్త హైస్కూల్‌లో జరిగిన సంక్రాంతి సమాఖ్యలో పలువురు వృద్ధులను ఆదివారం నాడు కార్యదర్శి సత్కరించారు. ఈ కార్యక్రమానికి న్యాయవాది శ్రీ ఎ. వి. జ్వాలా నరసింహశాస్త్రి అధ్యక్షత వహించారు. మండల రెవెన్యూ అధికారి శ్రీ కె. లక్ష్మణరావు, శ్రీ రావుల గోవింద్రనాథం, డా. రామలింగప్రసాద్, శ్రీ ఎం. రామారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

శ్రీ టి సి వెంకటస్వామి, శ్రీ తాళ్ళ హేమాద్రి, శ్రీ యు. లక్ష్మీ నారాయణ, శ్రీ జి. వి జ్వాలా నరసింహశాస్త్రి, శ్రీ శీలం యతిరాజు, డా ఎస్. వి ప్రభాకరం లను ఈ సందర్భంగా సత్కరించారు. జర్నలిస్టు శ్రీ కన్నంరెడ్డి లక్ష్మయ్య వైద్యచికిత్సకై క్లబ్ వారు రు 200 లు విరాళం యిచ్చారు

క్లబ్ నూతన కార్యవర్గంలో శ్రీ జి. వి. జె. శాస్త్రిని అధ్యక్షునిగా, శ్రీ మునగపాటి రామారావును ఉపాధ్యక్షునిగా, శ్రీ ఎం. వెంకటేశ్వరరావును కార్యదర్శిగా, శ్రీ ఎస్. ఉమామహేశ్వరరావును కోశాధికారిగా ఎన్నుకున్నారు

ధర్మాసుపత్రికి షీల్డు

పాల్వంచ, జనవరి 9 (నవవార్త). స్పాంక్ ఇరన్ స్థాపనా డినోత్సవాల సందర్భముగా జరిగిన నాటికల పోటీలలో కొత్తగూడెం ధర్మల్ ఎనర్ స్టేషన్ ప్రదర్శించిన ధర్మాసుపత్రి నాటిక ఉత్తమ ప్రదర్శన షీల్డును గెలుచుకుంది. ఉత్తమనటుడుగా నవభారత్ ఫెర్రో ఎల్లాయిస్ లిమిటెడ్ ఆధ్వర్యములో ప్రదర్శించబడిన "పద్మవ్యూహం" నాటికలో పాత్రధారి శ్రీ పి. రాజేశ్వర్‌రావుకు లభించింది.

ఉత్తమనటనామతి పొందిన ధర్మాసుపత్రి నాటికలో ఓ దృశ్యం.

ధర్మాసుపత్రి నాటికలో వీరయ్య పాత్రధారి శ్రీ ఎం. ప్రసాదరావుకు ఉత్తమపాత్ర పోషణ అవార్డు లభించింది. ఉత్తమ హాస్యనటుడుగా స్పాంక్ ఇరన్ ప్రదర్శించిన "వాలక్కి, పార్టి" నాటికలో అంజనేయులు పాత్రధారి శ్రీ అంజయ్యకు లభించింది. ఉత్తమ సహాయ నటుడుగా నవభారత్ ప్రదర్శించిన "పద్మవ్యూహం"లో చుట్టం పాత్రధారి శ్రీ కె ఎస్. కె. ప్రసాద్‌రావుకు లభించింది.

'అవేర్' కార్యాలయంలో ప్రత్యేక విభాగం

ఖమ్మం, జనవరి 9 (నవవార్త) :పట్టణంలోని "అవేర్" కార్యాలయంలో వినియోగదార్ల సమస్యలపై పనిచేయుటకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక అవేర్ న్యాయ సలహా కేంద్రం ఆధ్వర్యంలో వినియోగదార్లకు తోడ్పడేందుకు కొత్తగా వినియోగదారుల చైతన్య సమాఖ్య ఏర్పాటుచేసినట్లు కేంద్రం కన్వీనర్లు శ్రీ ఎం.వెంకటరావు, శ్రీ ఎం.వి. రామారావు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి చేసే ఈ సంఘ కార్యాలయానికి వచ్చి సమస్యలు తెలుపుకోవచ్చునని, వినియోగదారులను చైతన్యపరచేందుకు వినియోగదార్ల రక్షణ చట్టము సమీక్ష అనే తెలుగు పుస్తకాన్ని కూడా 'అవేర్' ప్రచురిస్తున్నట్లు వారు తెలిపారు.

చెరుకుసాగుకు నీరువిడుదల చేయాలి

వైరా, జనవరి 9 [నవవార్త] : ప్రాజెక్టు ఆయకట్టు క్రింద భూములలో చెరకు పంట సాగుకుగాను కుడికాల్వ 19వ నెంబర్ తూము వరకు, ఎడమ కాల్వ 12వ నెంబర్ తూము వరకు నీరు విడుదల చేయాలని జిల్లా కలెక్టరును కోరినట్లు మధిర శాసనసభ్యుడు శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావు వైరా మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో తెలిపారు. ఈ సమావేశానికి మండలాధ్యక్షుడు శ్రీ బొల్లా భద్రయ్య అధ్యక్షత వహించారు.

మండలంలోని 937 మంది వ్యవసాయ కూలీలలో 440 మంది వృద్ధాప్య పెన్షన్‌లు పొందుతున్నారని, వీరిలో అనర్హులైన వారిని తొలగించినపుడుగాని, ఇతర్థా ఏర్పడ ఖాళీలోనే కొత్తవారినే తీసుకొంటామని సదావరి కొత్తవారికి పెన్షన్ ఇవ్వడానికి ప్రభుత్వ నిబంధనలు సిద్ధంగా లేవని ఎం.ఆర్.వో. తెలిపారు. మండలంలోని కొన్ని గ్రామాలలో అర్హులు కూడా వృద్ధాప్య పెన్షన్ పొందుతున్నారన్న విషయం తన దృష్టికి వచ్చిందని వారిని గుర్తించాలని సర్పంచ్‌లను ఎం.ఆర్.ఓ.కోరారు సర్పంచ్ లంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

పశుసంవర్ధక శాఖ పనితీరుపై జరిగిన సమీక్షలో తాటిపూడి సర్పంచ్ తీవ్ర స్వరంతో డి ఆర్.డి ఎ. పథకం కింద మేలు జాతి పశువులను డాక్టర్లు కొనమన్న చోటనే కొనవలసివస్తుందని డాక్టర్లు అంచాలు మరిగి పనికిరాని పశువులను రైతులతో కొనుగోలు చేయిస్తున్నారని ఆరోపించారు. డాక్టరు ఎన్. ప్రకాశరావు జోక్యం చేసుకొంటూ అసిస్టెంట్ డైరెక్టరు అనుమతితో పశువులు కొనుగోలు చేశామని తెలిపారు.

అలాగే విద్యాశాఖ పని తీరుపై సమీక్ష జరగ్గా ఆపరేషన్ బ్లాక్‌బోర్డు కింద పక్కా భవనాలు లేని పాఠశాలకు రెండు గదులను నిర్మించవలసినట్లు విద్యాశాఖాధికారి శ్రీ ఎం వెంకటనారాయణ చెప్పారు. పాఠశాలకు వచ్చిన టి.వి లు ఉపయోగించకుండానే చెడిపోతున్నాయని సర్పంచ్‌లు ఆక్షేపించారు. ఇంజనీరింగ్ పనులపై జరిగిన చర్చలో పినపాల్ స్టేజి వద్ద బోరు చేసే విషయం పెండింగ్‌లో ఉండి పరిష్కారం కాలేదని, భానాపురంలో డ్రిల్లింగ్ చేశారు కాని హెడ్ మాత్రం అమర్చలేదని, అలాగే ముసలమడు గ్రామంలో బోరు అపరిష్కృతంగా వుందని వైరా సర్పంచ్ శ్రీ టి.ఎస్. ప్రసాద్ సభ దృష్టికి తెచ్చారు ఇంజనీరింగ్ శాఖ వారు భానాపురంలో హెడ్ పంప్ పెడతామని, గరికపాడులో ఏని పూర్తయిందని వివరించారు. డి.ఆర్ డి.ఎ. రుణాలు ఒక ప్రహసనంగా తయారయ్యాయని ఈ పథకాలు ఎందుకు మంజూరు చేయాలని అన్ని గ్రామాల సర్పంచ్‌లు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సమావేశంలో అన్ని శాఖాధికారులు పాల్గొన్నారు.

గాయత్రి సంగీత కళాశాలవారి ఆధ్వర్యంలో వీరాల బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన శ్రీ త్యాగరాయ ఆరాధనోత్సవాల సభలో ప్రసంగిస్తున్న డా. పోలవరపు వెంకటేశ్వరప్రసాద్.

ఒంగోలు జిల్లా పోలీసు క్రీడలలో విజేతలు వీరే

ఒంగోలు, జనవరి 9(నవవార్త) : ఒంగోలు జిల్లా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో గెలుపొందిన విజేతల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి

15 వందల మీటర్ల పరుగు వందెంలో కందుకూరుకు చెందిన కానిస్టేబుల్ శ్రీ కె వి ఎన్. రాజు ప్రథమ, వీరాలకు చెందిన కానిస్టేబుల్ శ్రీ హెచ్. చెంచయ్య ద్వితీయ బహుమతులు అందుకొన్నారు.

800 మీటర్ల పరుగు వందెంలో ఒంగోలుకు చెందిన కానిస్టేబుల్ శ్రీ కె. వేణు ప్రథమ, కందుకూరుకు చెందిన కానిస్టేబుల్ శ్రీ ఎం. పోలరాజు ద్వితీయ బహుమతులు గెల్చుకొన్నారు.

400 మీటర్ల పరుగువందెంలో ఒంగోలుకు చెందిన కానిస్టేబుల్ శ్రీ కె. వేణుగోపాల్ ప్రథమ, మార్కాపురం కానిస్టేబుల్ శ్రీ కె శ్రీనివాసరావు ద్వితీయ బహుమతులు అందుకొన్నారు

100 మీటర్ల పరుగు వందెంలో మార్కాపురం కానిస్టేబుల్ శ్రీ కె. శ్రీనివాసరావు, ప్రథమ, ఒంగోలు కానిస్టేబుల్ శ్రీ కె. వేణుగోపాల్ ద్వితీయస్థానం పొందారు.

హామర్ త్రో వందెంలో ఒంగోలు కానిస్టేబుల్ శ్రీ వై. వి. రావు ప్రథమ, మార్కాపురం కానిస్టేబుల్ శ్రీ కె. ఏసయ్య ద్వితీయ బహుమతులు గెలుచుకొన్నారు. షాట్‌పుట్‌లో మార్కాపురం కానిస్టేబుల్ శ్రీ కె. ఏసయ్య ప్రథమ, కందుకూరు కానిస్టేబుల్ శ్రీ డి మురళీధరరెడ్డి ద్వితీయ బహుమతులు అందుకొన్నారు. జావలిన్ త్రోలో మార్కాపురం కానిస్టేబుల్ శ్రీ కె. ఏసయ్య ప్రథమ, లచే ఊరుకు చెందిన కానిస్టేబుల్ శ్రీ కె వాగేశ్వరరావు ద్వితీయస్థానం పొందారు. డిస్కస్‌త్రోలో మార్కాపురం కానిస్టేబుల్ శ్రీ కె. ఏసయ్య ప్రథమ, ఒంగోలు కానిస్టేబుల్ శ్రీ పేణుగోపాల్ ద్వితీయస్థానం గెల్చుకొన్నారు.

లాంగ్ జంప్ రేస్‌లో ఒంగోలు కానిస్టేబుల్ శ్రీ సైదా ప్రథమ, కందుకూరు కానిస్టేబుల్ శ్రీ మురళీధరరెడ్డి ద్వితీయ బహుమతులందుకొన్నారు.

హైజంప్‌లో కందుకూరు కానిస్టేబుల్ కె. విద్యాసాగర్ ప్రథమ, ఒంగోలు కానిస్టేబుల్ శ్రీ సి హెచ్. సుధాకర్ ద్వితీయ స్థానాలు గెలుపొందారు. పోల్ వాల్ట్ లాంగ్ జెంప్ రేస్‌లో కందుకూరు కానిస్టేబుల్ శ్రీ బి ఎంగరిధరరెడ్డి ప్రథమ, ఒంగోలు కానిస్టేబుల్ శ్రీ కె వేణుగోపాల్ ద్వితీయ బహుమతులు అందుకొన్నారు

4 x 400 మీటర్ల మిడిలే రిలే పరుగు వందెంలో ఒంగోలు సబ్ డివిజన్‌కు ప్రథమ, కందుకూరు సబ్ డివిజన్‌కు ద్వితీయ స్థానాలు లభించాయి. రెండవ 4 x 400 పరుగు వందెంలో ఒంగోలు, వీరాల సబ్ డివిజన్‌లు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందుకొనగా డ్రిల్ కాంపిటిషన్‌లో ఒంగోలు సబ్ డివిజన్ ప్రథమ, వీరాల సబ్ డివిజన్ ద్వితీయ స్థానాలు పొందాయి స్టాఫ్ సర్జెంట్స్ లోపీస్ స్టాఫ్ నందు శ్రీ షేక్ అబ్దుల్ మజీద్ ప్రథమ, శ్రీ ఎస్ పి. కాసింటిప్ ద్వితీయ స్థానాలు పొందాయి స్టాఫ్ సైడ్ లింగ్ జోన్‌లో శ్రీ పిదూరావు ప్రథమ, శ్రీ నరసింహయ్య ద్వితీయ స్థానాలు పొందాయి 1000 మీటర్ల బహిరంగ పరుగు వందెంలో కానిస్టేబుల్స్ శ్రీ జి వీరయ్య ప్రథమ, శ్రీ [illegible] ద్వితీయ స్థానాలు గెలుపొందారు

కందుకూరు డి వై ఎస్ పి శ్రీ శివప్రసాద్, వీరాల డి వై ఎస్ పి శ్రీ కె ఎస్. సింగ్, మార్కాపురం డి వై ఎస్.పి. శ్రీ కోటిరెడ్డి, ఒంగోలు డి వై ఎస్ పి. శ్రీ చంచల్ దాస్ తమ డివిజన్‌లోని క్రీడాకారులకు ప్రత్యేక స్ఫూర్తి నిచ్చే విధంగా ఎంతో ప్రోత్సాహమిచ్చారు.

గొల్లపాలెంలో దొంగతనం

వీరాల, జనవరి 9 (నవవార్త): స్థానిక టు టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వీరాల గొల్లపాలెంలోని శ్రీ కె. లక్ష్మీనారాయణ ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి జరిగిన దొంగతనంలో 7 సవర్ల బంగారం, 4వేల రొక్కం పోయినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది ఇంటి వెనుక తలుపుగడి తొలగించి దొంగలు ప్రవేశించినట్లు తెలుస్తోంది. ఎస్.ఐ. శ్రీ శాంతిపీరా దర్యాప్తు జరుపుతున్నారు.

ఆటోడ్రైవర్‌కు గాయాలు

స్థానిక ప్రసాద్ థియేటర్‌వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మాలుమిల్లు ఆటోడ్రైవర్ కావాటి భాస్కరరావు గాయపడ్డారు. వీరాలనుంచి పేటపాలెం వెళుతున్న సిటీ బస్సును ఆటో ఢీకొనడంవల్ల ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. భాస్కరరావు స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు. వీరాల పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

బాలుని దుర్మరణం

కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామంలో శ్రీ సాతులూరి బ్రహ్మయ్య కుమారుడు మురళీకృష్ణ(7) ఈ నెల 4వ తేదీన ప్రమాదవశాత్తు మేడమీద నుండి క్రిందపడి దుర్మరణం పాలయినట్లు వీరాల సి.ఐ. శ్రీ బి. హెచ్. వృద్ధ్యనారాయణ తెలిపారు. కారంచేడు ఎస్ ఐ. శ్రీ మగ్బూల్ దర్యాప్తు జరుపుతున్నారు

బూదరాజు కాలధర్మం

స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రముఖ న్యాయవాది శ్రీ బూదరాజు లక్ష్మీనారాయణ(84) సోమవారం ఉదయం వీరాలలో కాలధర్మం చెందారు. ఈయన మంచి టెన్నిస్ క్రీడాకారుడే కాక మల్లయోధుడుగా పేరు గాంచారు.

బాలికపై కామం కాటు

నెల్లూరు, జనవరి 9 (నవవార్త): కామం కళ్లు గప్పిన ఒక కామాంధుడైన యువకుడు 10 సంవత్సరాల బాలికను మానభంగం చేసిన సంఘటన నెల్లూరు జిల్లాలోని అల్లూరు మండల పరిధిలోగల ఎల్లైపాడు గ్రామంలో జరిగింది. పోలీసుల కథనాన్ని బట్టి ఆ బాలిక గ్రామంలోని పొలాల్లో గడ్డి కోస్తుండగా కామరక్కసి ఆవరించిన బి. రమణయ్య అనే యువకుడు ఆ బాలికను మానభంగం చేశాడు. ఈ మేరకు ఆ బాలిక బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేసారు అల్లూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వెంకయ్యనాయుడు నెల్లూరు పర్యటన

నెల్లూరు, జనవరి 9 (నవవార్త) రాష్ట్ర భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడుగా తిరిగి ఎన్నికైన తరువాత శ్రీ ఎం వెంకయ్యనాయుడు ఈనెల 11వతేదీ నెల్లూరు వస్తున్నారు స్థానిక పర్మనెంట్ ఫండ్ ఆఫీసులో జరిగే బి.జె.పి. జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొంటారు.ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ వేణుగోపాలరెడ్డి, రాష్ట్ర జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొంటారు

తన్నీర్... తన్నీర్ భూతలనరకం

వైరా, జనవరి 9 (నవవార్త) : వేసవికాలం సమీపించక ముందే నుజాల ఎగర్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, ఈ సమస్యలను వెంటనే ప్రభుత్వం అత్రద్ధ చేస్తుందని నుజాతనగర్ శాసనసభ్యుడు మహ్మద్ రజబీ విమర్శించారు.

వైరాలో ఐ.బి. విశ్రాంతి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఐదువందల మందికి ఒక మంచినీటి బోరు వేయాలని, మరమ్మత్తులకు నోచుకోని వాటిని యుద్ధప్రాతిపదికపై మరమ్మత్తులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా ప్రణాళికాలోన్నులో ఆవిశ్రతో జలాధారమైన మెరక ప్రాంతాలలోని చెరువులు, కుంటల మరమ్మత్తులు పదేళ్లుగా విస్మరించారన్నారు భవి రిపేర్లరు నోచుకోనందున పూడిక ఏర్పడి, నీటి పరిమాణం తగ్గి పోతుందని ఆయన తెలిపారు

మరమ్మత్తులకు జిల్లా ప్రణాళికా సంఘంలో నిధులు కేటాయిస్తే జాలూరుపాడు, ఖిమ్మారు, కొత్తగూడెం, కేసుకుపల్లి మండలాలలోని కుంటలు, చెరువులు రిపేర్లు చేయవచ్చన్నారు.

వీటికి వెంటనే మరమ్మత్తులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పలివాగు (ఎమ్మార్కు) నివోజనగర్ వద్ద వానల్ నిర్మిస్తే 300 ఎకరాలలో మాగాణి పంటలు శాశ్వతంగా సేద్యమవుతాయని ఈ రజబీ పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం, సిద్ధించి 42 ఏళ్ళు అయినా నుజాతనగర్ నియోజకవర్గంలోని 15 గ్రామాలకు రహదారి సౌకర్యం లేదన్నారు.

బుగ్గువాగుపై వంతెన నిర్మించేందుకు రు 10 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయాలని ఆయన కోరారు.

సమస్యల సాధనకు కృషి చేస్తాను

ఇల్లెందు, జనవరి 9 (నవవార్త): నేడు రాష్ట్ర ప్రజానీకం కట్టే పన్నులతో అనేక ఇబ్బందులకు గురి అవుతున్నాని, నిత్యం వినియోగదారులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలు, నిరాహారదీక్షలు, ఊరేగింపులు జరిపి అయినా సమస్యల పరిష్కార సాధనకై శక్తిమేరకు కృషి చేయగలనని వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సాంబాని బాలపోచయ్య అన్నారు.

ఆదివారం స్థానిక జగదాంబ సెంటర్‌లో రాజీవ్ యువసేన అధ్యక్ష కార్యదర్శులు రత్నాలరావు, జానప్రసాద్‌ల సంయుక్తంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శ్రీ పోచయ్య పైవిషయాన్ని తెలిపారు

స్థానిక గోవింద్ సెంటర్ నుండి శివాలయం వరకు ఈ కాలువలు తవ్వుతున్నారని, వీటికి 2 లక్షల 53 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నామని శ్రీ వినయ్‌కుమార్ అన్నారు

గత ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ప్రయోజనంలేదని, ఈనెల 11న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టగలమని శ్రీ పోచయ్య అన్నారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీ అమెర్జిన్ శ్రీ అక్కిరాజు గణేష్‌లు పాల్గొన్నారు.

డ్రైనేజిపనులు ప్రారంభం

ఇల్లెందు పట్టణంలో డ్రైనేజి కాలువల పనులు ప్రారంభమైనాయని మున్సిపాలిటీ వైర్మన్ శ్రీ వినయ్‌కుమార్ తెలిపారు.

స్థానిక గోవింద్ సెంటర్ నుండి శివాలయం వరకు ఈ కాలువలు తవ్వుతున్నారని, వీటికి 2 లక్షల 53 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నామని శ్రీ వినయ్‌కుమార్ అన్నారు

నదులు ప్రక్కనే ఉన్నా నాలుక తడవని దౌర్భాగ్యం

బూర్గంపాడు, జనవరి 9 (నవవార్త) ఉత్తరాంధ్ర గౌతమి కృష్ణాగోదావరి నదులు ఉన్న బూర్గంపాడు 1990 ఆగష్టు నెలనుండి మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నది. ఈ సమస్యను పంచాయితీ కమిటీ తీర్చలేక పోయిందని పలువురు విమర్శిస్తున్నారు

గత [illegible] నుండి [illegible] పూర్తిగా [illegible]

దీనివల్ల ప్రజలు మంచినీటి కొరత ఎదుర్కొంటున్నారు [illegible] ఇప్పటికీ బిందె నీళ్ల గూపాలుండి [illegible] కాలేదు, కాబోదు [illegible]

[illegible] యిస్తున్నామని, ఇండ్ల లు పాడైపోయాయని కాలం వెళ్లబుచ్చుతున్నారే కాని, తగిన చర్యలు తీసుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు

మంచినీటి సమస్యను తక్షణం పరిష్కరించాలంటే ఇటీవల స్థానిక యువకులు ఖమ్మం జిల్లా కలెక్టరు ఎంపాయితీరాజ్, మరియు రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞాపనల ద్వారా తెలియచేసినట్లు శ్రీ వి గోపాల్ మరియు జి వెంకన్నలు పత్రికలవారికి తెలియచేశారు

స్థానిక ప్రజల అవసరాల పట్ల కనీస శ్రద్ధ చూపని పంచాయితీ సర్పంచ్ విధానం పట్ల ప్రజలు తమ నిరసన తెలుపుతున్నారు దీనితోటు కోతలు [illegible] మరింతగా పెరిగిపోయాయి ఇవి గ్రామీణ [illegible] పడ్డాయి. [illegible] తెలు, పాఠశాలలకు [illegible] ముఖ్యంగా బీటి దాటికి గురి అవుతున్నారు

వేసవిరాకముందే

తన్నీర్... తన్నీర్ భూతలనరకం

పారు

మరమ్మత్తులకు జిల్లా ప్రణాళికా సంఘంలో నిధులు కేటాయిస్తే జాలూరుపాడు, ఖిమ్మారు, కొత్తగూడెం, కేసుకుపల్లి మండలాలలోని కుంటలు, చెరువులు రిపేర్లు చేయవచ్చన్నారు.

వీటికి వెంటనే మరమ్మత్తులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పలివాగు (ఎమ్మార్కు) నివోజనగర్ వద్ద వానల్ నిర్మిస్తే 300 ఎకరాలలో మాగాణి పంటలు శాశ్వతంగా సేద్యమవుతాయని ఈ రజబీ పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం, సిద్ధించి 42 ఏళ్ళు అయినా నుజాతనగర్ నియోజకవర్గంలోని 15 గ్రామాలకు రహదారి సౌకర్యం లేదన్నారు.

బుగ్గువాగుపై వంతెన నిర్మించేందుకు రు 10 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయాలని ఆయన కోరారు.

నెల్లూరు జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

నెల్లూరు, జనవరి 9 (నవవార్త): ముఖ్యమంత్రి శ్రీ వేదురుమల్లి జనార్దన రెడ్డి తన స్వంత జిల్లా అయిన నెల్లూరు జిల్లాలో ఈనెల 20వతేది పర్యటించనున్నారని, పర్యటన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ కె.రాజు తెలియజేశారు.స్థానిక సైక్లోన్ మీటింగ్ హాలులో మంగళవారం జరిగిన పత్రికా విలేఖర్ల సమావేశంలో ఆయన ముఖ్యమంత్రి పర్యటన వివరాలన్ని తెలిపారు. ఈనెల 20వతేది ముఖ్యమంత్రి శ్రీ వేదురుమల్లి జనార్దనరె

సైకో సీరియల్ 19

నవలాసయాగరా

చిల్లాసుబ్రహ్మణ్యం

ఇచ్చిన అరుణారుణ అక్షరరూపం



(గత సంచిక తరువాయి)

చాలా అందంగా-

ప్రావకేటివ్‌గా-

రెండు చేతులెత్తి బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంది-

ఆ ప్రయత్నంలో పైట జారి.....

అతని కళ్ళు చెదరి- చప్పున తల తిప్పుకున్నాడు.

"ఇప్పుడు నీకు పరీక్ష పెడతాను- అందులో గెలిస్తే- నా హీరోవి నువ్వే" అందామె.

"చెప్పండి" అన్నాడతను.

ఆమె గోడకు అమర్చిన స్టీరియో ఆన్ చేసింది-

మరుక్షణం-

"లవ్ యు లవ్‌యు బేబీ...." మత్తైన కంఠం ఆ గదిలో ప్రతి ధ్వనించసాగింది.

అతను ఆశ్చర్యంగా చూస్తున్నాడు-

"నాది పూర్తిగా రొమాంటికో సినిమా- సైట్స్- వయొలెన్స్ వగైరాలు అసలుండవు- అంచేత - రొమాంటిక్ హీరోగా- నీ పత్తా ఏవిటో నేను చూడాలి-"

ఆమె పరీక్ష ఏమిటో అర్థం కాక- అలాగే చూస్తున్నాడతను.

అతని కళ్ళల్లో కన్పిస్తున్న ఇబ్బందిని గ్రహించి, గలగలా నవ్విందామె.

"ఈ మ్యూజిక్‌కు తగ్గట్టు- నువ్ ఏక్ట్ చేయాలి- ఆఫ్ కోర్స్- హీరోయిన్ ప్రస్తుతం మద్రాసులో ఉంది గనుక- నన్నే హీరోయిన్ అనుకో" అంది నవ్వుతూ.

అతను నిశ్చేష్టుడయ్యాడు-

ఏవో డైలాగ్స్ చెప్పమన్నా- లేక ఏ సన్నివేశాన్నైనా నటించి చూపమన్నా-

అతను చాలా సవాజం చేసి చూపించేవాడు.

కానీ ఇలాంటి పరిస్థితిని అతను ఊహించలేదు.

"ఏమిటి ఆలోచిస్తున్నావ్?"

అతని దగ్గరకొచ్చి అతని భుజాల మీద రెండు చేతులేసి అతని కళ్ళలోకి చూస్తూ అందామె.

ఆ క్షణంలో-

అతని నాసికా పుటాలకు సన్నగా సోకింది- ఖరీదైన ఆల్కాహాల్ పరిమళం!!

ఆమె రెండు చేతుల్ని తప్పించాలని ప్రయత్నిస్తూ అన్నాడు-

"స్లీత్- అలాగే- కానీ- హీరోయిన్‌గా మీరు.....?"

పకాలున నవ్వింది రమాదేవి-

అతని భుజాల మీద ఆమె చేతులు- అతని మెడను వెనవేసి.....

అతని ముఖానికి దగ్గరగా తన ముఖాన్ని చేరుస్తూ-

"ఇలా బెరుగ్గా- భయపడే మగాడంటే- నేను పిచ్చెక్కిపోతాను తెలుసా?- డోంట్ వేస్ట్ దటైమ్ యు హేండ్సమ్. కమాన్" అతనూహించని రీతిలో- హఠాత్తుగా- అతని పెదవుల్ని ముద్దాడిందామె.

"మే....డ.....మ్....."

విభ్రాంతిగా ఆమె నుంచి తప్పుకోవాలని ప్రయత్నిస్తూ అన్నాడు హరీష్-

"నాట్ మేడమ్ యంగమాన్-సేడాలింగ్...."

ఆమె చేతులు అతని షర్ట్ బటన్స్ విప్పుతూ.....

అతనికి పరిస్థితి పూర్తిగా అర్థమైంది-

జీవితంలో ఎంతో క్రమశిక్షణగల మనిషితను.

నాటకాలు వేసేటప్పుడు- నాటకాల్లో నటించే అమ్మాయిలు చాలా మంది అతనికి దగ్గరకావాలని ప్రయత్నించారు- కానీ అతను ఎప్పుడూ వారికి దూరంగా ఉండేవాడు. సినిమా ఛాన్సుల కోసం తిరిగేటప్పుడు కూడా చాలా మంది దగ్గర ఈ అనుభవం ఎదురైనా- అతను తప్పుకున్నాడు-

కానీ- ఇప్పుడు-ఎలా తప్పుకోవాలో- ఈ పరిస్థితిని ఎలా పరుబుకోవాలో అతనికి అర్థం కాలేదు- సినిమా ఛాన్స్ కోసం ప్రయత్నించి ప్రయత్నించి పూర్తిగా అలసిపోయాడతను. ఆఖరి అవకాశంగా గోపాల్ వర్మ దగ్గరకొచ్చాడు-

అతను ఆలోచిస్తుండగానే-

రమాదేవి అతని షర్ట్‌లాగి కుర్చీమీద విసిరేసింది-

జీన్స్ ప్యాంట్ మీద- కండలు తిరిగి దృఢంగా ఉన్న అతన్ని చూసి ఆమె అతనికి అల్లుకుపోతూ ఏదో పలవరించసాగింది.

స్టీరియోలో గొంతు మత్తుగా మూలుగుతోంది-

"మేడమ్ ప్లీజ్" ఆమెను విడిపించుకోవడానికి విఫలయత్నం చేస్తూ అన్నాడతను.

"సే డార్లింగ్ మైలవ్- నా హీరోవి నువ్వు- నా ప్రతి చిత్రంలో నువ్వు పర్మినెంట్ హీరోవి- కమాన్-కమాన్ ఐసే...."

అరమోడ్పు కన్నులతో పరవశంగా అతన్ని అల్లుకుపోతూ అంటోందామె-

ఒక్క ఉదుటున-

ఆమెను విసిరికొట్టి-

"టు హెల్ విత్ యువర్ బ్లడీ ఆపర్చ్యునిటీ- లీవ్‌మీ యూ డర్టీ బిచ్" అని వెళ్ళిపోవాలనుకున్న అతను-

ఒక్క క్షణం ఆలోచించాడు-

"హేవ్‌మీ యూ జె- గాంటిక్ స్టుపిడ్- కిల్‌మీ- యూ... ఫూల్!"

* * * * * * *

గ్లాసులో స్కాచ్‌ని-

ఓ సిప్ చేసి- టేబుల్ మీద పెట్టి తలెత్తి ఆమెను చూశాడు గోపాల్ వర్మ- ఆమె ముఖంలో కన్పిస్తున్న అలసటలో తృప్తిని చూసి చిన్నగా నవ్వాడు. నగం గ్లాసు ఖాళీ చేసి టేబుల్ మీద పెట్టి కళ్ళు తెరచి అంది రమాదేవి-

"మైగాడ-ఎ ఫాంటాస్టిక్ అండ్ బార్బేరియన్ ఎక్స్‌పీరియన్స్ గోపాల్-

బెడ్‌మీద వాడు మనిషికాదు- రాక్షసుడు....."

'థాంక్యూ ఆంటీ" ఉత్సాహంగా అన్నాడు గోపాల్ వర్మ.

"బైదిబై- ఔరిత్వ్స్ట్-" అందామె.

"చెప్పండి" అన్నాడతను.

"ఇతన్ని పర్మినెంటుగా నేనే మెయిన్‌టెయిన్ చేస్తాను- మరొకరి దగ్గరకు పంపించకు" అంది-

(ఇంకా వుంది)

చిప్పిల్లిన కన్నీటి బిందువు అనుభవాల ఇంద్రధనుస్సయితే చిందినప్రతిరక్తపుబొట్టుఓఆవేదనా సింధూరం....

ఈ సీరియల్‌ను సమర్పిస్తున్నవారు అమృతాంజన్ లిమిటెడ్ Sponsered By AMRUTANJAN LTD

గ్రామాల పురోభివృద్ధికి గోదావరిగ్రామీణబ్యాంక్ కృషి

కాకినాడ, జనవరి 9: (నవవార్త): ఉభయగోదావరి జిల్లాలకు ప్రధాన కేంద్రమయిన రాజమండ్రిలో "గోదావరి గ్రామీణ బ్యాంకు" ప్రారంభమయి కొద్దిరోజులే అయినా గ్రామాల్లోని సన్న, చిన్న, బడుగువర్గాల లబ్దిదారులకు అనేక విధాల - ఆర్థిక సహాయం అందిస్తూ తనకు నిర్దేశించిన లక్ష్యాలను నెరవేరుస్తూ, సేవలందిస్తూ గ్రామాల పురోభివృద్ధికి తన సేవలందిస్తున్నది.

రాజమహేంద్రవరం కేంద్రంగా కల్గిన గోదావరి గ్రామీణ బ్యాంకుకు ఉభయ జిల్లాలలో 33 బ్రాంచీలున్నవి. తూర్పు గోదావరి జిల్లాలో 16కేంద్రాలు, పెద్దాపురం డివిజనులో కొండ్రకోట, సోమవరం, మర్రిపూడి, వి. కొత్తపల్లి, మరియు గెడ్డనాపల్లి కేంద్రాలలో పని చేస్తున్నాయి. గెడ్డనాపల్లి గోదావరి గ్రామీణ బ్యాంకు అందిస్తున్న సేవలను ఆ బ్రాంచి మేనేజరు శ్రీ కొడవాను సుధాకర్ కొన్ని ఆసక్తి గల విషయాలు తెలిపారు. గెడ్డనాపల్లి గ్రామం జనాభా సుమారు 4వేలు. ఈ గ్రామం ప్రస్తుతం రాష్ట్ర దేవాదాయ మంత్రిగా వున్న శ్రీ పంతం పద్మనాభం గ్రామం ఇది. ఈ ప్రాంతం జిల్లాకు రాజకీయ పాఠాలు నేర్పిన పాఠశాల. ఈ గ్రామానికి దగ్గర్లోగల భూపాలపట్నం, ఎస్.తిమ్మాపురం మరియు శృంగరాజపురంలలో గల 11 వేల జనాభాకు సేవలందిస్తున్నది.

190మంది లబ్దిదారులకు రూ.6ల క్షల వరకు ఆర్థిక సదుపాయాలనందించి ఇందులో పాడి పశువులకు 15మందికి 50వేల రూపాయల వరకు 6 కిరాణా షాపులకు 15వేల రూపాయలు, స్వయం ఉపాధి కల్పనకు ఆలంబనగా 10మందికి 16వేల రూపాయలు, చిన్న వృత్తులు చేసుకున్నవారికి నల్గురికి 14వేలు ఆర్థిక సహాయం అందించింది. బడుగు వర్గాల బాసటగా నిలిచింది. ఈ ప్రాంతంలో చిన్న, సన్నకారు రైతులుగాని, యితర బడుగు వర్గాలలో ఎవరూ కూడా గత సంవత్సరం తీసుకున్న ఆర్థిక సహాయాన్ని తిరిగి చెల్లించనివారు లేరని చెప్పటకు బ్రాంచి మేనేజరు చాలా సంతోషంగా చెప్పారు. ఈ ప్రాంత ఆర్థిక పరిపుష్టికి ఇదొక తార్కాణం

చెరుకు ఎక్కువగా పండించే ఈ ప్రాంతంలో రైతులకు కావలసిన ట్రాక్టర్లు మరవాగళ్ళు, విద్యుత్ పంపుసెట్లు, పురుగుమందులు చెడజల్లే యంత్రాలు, యంత్రాల బాగుచేతలకు నిలచే యింజనీరింగు వర్క్‌షాపులు అప్పు రూపంలో ఇవ్వడానికి బ్యాంకు ఎల్లప్పుడూ సిద్ధంగా యున్నది.

ఈ గెడ్డనాపల్లి గ్రామీణ బ్యాంకు 1990-91 సంవత్సరంలో జిల్లా యంత్రాంగంచే నిర్దేశింపబడిన లక్ష్యాలకు మించి ఆర్థిక వనరులను సన్న, చిన్న రైతులకు మరియు బలహీన వర్గాలకు అందించింది. 15లక్షల రూపాయల ఆర్థిక లక్ష్యాలు నిర్దేశించగా యిప్పటికే 25లక్షల రూపాయల వరకూ అప్పుల రూపంలో అందించింది. ఈ సంవత్సరం 9 మాసాల్లో 437మంది ఈ బ్యాంకు ద్వారా లబ్ధి పొందారు. వీరిలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, షెడ్యూలు కులాల సంఘం మరియు స్త్రీ ఆర్థిక సంస్థ అందించిన సబ్సిడీలు, మరియు మార్జిన్ మనీ పొందినవారు కూడా ఉన్నారు.

"మా ఊరిలో మా గోదావరి గ్రామీణ బ్యాంకు మాకింత అండగా నిలిచింది మేము నిలుహోను ఆలంబనగా చెంత నిలచిందని" శ్రీమతి మల్రాజ్యోతి అనే హరిజన స్త్రీ తెలిపింది ఈమె తన యిద్దరి పిల్లలనూ స్థానికంగాను, మరిదిని పెద్దాపురం కళాశాలలోను చదివించుకొని, బ్రతుకుబాటలో వదలించిపోతున్నది. ఈమె బ్యాంకు ద్వారా 2వేల రూపాయలు, స్త్రీ ఆర్థిక సంస్థ ద్వారా 5వందల రూపాయలు సహాయం అందుకుంది.

1990-91 సంవత్సరంలో ఈ బ్యాంకు 16లక్షల 50వేల రూపాయలను 1069మంది నుండి డిపాజిట్ల రూపంలో సేకరించింది. మామూలు ప్రభుత్వ బ్యాంకులిచ్చే వడ్డీ రేటుకన్నా ఈ బ్యాంకు 0.5 శాతం అధిక వడ్డీ చెల్లిస్తున్నది. గ్రామాల్లోని భూస్వాములు, యితర ఆర్థిక స్తోమతు కలిగినవారు ఈ బ్యాంకులో డిపాజిట్లు పెంచుకొని ప్రాంత ఆర్థిక అభివృద్ధికి సహాయపడినట్లే ఈ ప్రాంత గ్రామాలు, మరియు గ్రామీణ ప్రజలు మరింతగా ఆర్థిక పరిపుష్టిని సంతరించుకోగలరు.

మహిళపై అత్యాచార యత్నం

నెల్లూరు, జనవరి 9: (నవవార్త): జిల్లాలోని దగదర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో గల అనంతవరం గ్రామంలోని లైన్స్ క్లబ్ కాలనీలో ఒక వివాహితపై అత్యాచార యత్నానికి అదే గ్రామానికి చెందిన గంగపట్నం మనోహర సుందరం యత్నించాడని పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆ మహిళ తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఎవరూ ఇంటిలో లేకపోవడాన్ని ఆసిగట్టిన మనోహర సుందరం ఆమె చేయిపట్టుకొని బలవంతం చేయబోయాడు. ఆమె తప్పించుకొని బయటపడి దగదర్తి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దగదర్తి పోలీసులు అత్యాచారానికి ప్రయత్నించిన సుందరం కోసం గాలిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దుకాణాల వేళలలో సడలింపు

నెల్లూరు, జనవరి 9: (నవవార్త): సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలోని అందరు వ్యాపారస్థులు తమ దుకాణాలను రాత్రి 9-30 గంటల వరకు తెరచి వుంచుకోవచ్చు. ఈనెల 8వ తేది నుండి 14వ తేదీ వరకు ఈ సడలింపు ఇచ్చినట్లు జిల్లా కార్మికాధికారి శ్రీ సి. ప్రసాద్ తెలిపారు. ఎలాంటి సెలవుదినాలు పాటించాల్సిన అవసరం లేదన్నారు.

విజ్జేశ్వరం రెండవదశ జనవరిఆఖరుకుప్రారంభం

రాజమండ్రి, జనవరి 9: (నవవార్త) : ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలాఖరుకు విజ్జేశ్వరం గ్యాస్ విద్యుత్ కేంద్రంలో మిగిలిన రెండు యూనిట్లు కూడా పని చేయడం ప్రారంభిస్తాయని ఆంధ్ర రాష్ట్ర విద్యుత్ బోర్డు సభ్యులు శ్రీ వి. రామారావు చెప్పారు.

విశాఖపట్నంలో నిర్మించ తలపెట్టిన వెయ్యి మెగావాట్ల విద్యుత్ నిర్మాణాన్ని ప్రైవేట్‌రంగంలో స్థాపించాలా లేక ప్రభుత్వమే స్థాపించాలా అనే తుది నిర్ణయం ఇంకా గైకొనలేదని వారు చెప్పారు.

33 x 3 కె.వి.ఎ. సామర్థ్యంగల విజ్జేశ్వరం స్టేషన్‌లో మొదటి దశ విద్యుదుత్పత్తి ప్రారంభించిన దరిమిలా ఈ నెలాఖరుకు గాని, వచ్చేనెల్లో గాని రెండవ యూనిట్ విద్యుదుత్పత్తి ప్రారంభించనున్నట్లు తెలిపారు

తూర్పు గోదావరి జిల్లాలో నిర్మించ తలపెట్టిన మరో రెండు విద్యుదుత్పత్తి కేంద్రాలకు సంబంధించి స్థల సేకరణ ప్రయత్నాలు జరుగుతున్నాయని అమలాపురంలోని సూర్‌సేవ్ వద్ద నిర్మించే విద్యుత్ కేంద్రానికి స్థల సేకరణ యత్నాలు మరుకుగా సాగుతున్నాయన్నారు.

ఆంధ్రరాష్ట్రంలో ఈ నెల 8వ తేది నుండి హైటెన్షన్ విద్యుత్ కనెక్షన్‌దార్లకు 25 నుండి 40 శాతం వరకు కోత విధించబోతున్నట్లు శ్రీ రామారావు తెలిపారు.

రాష్ట్రంలో12 మిలియన్ యూనిట్లు విద్యుత్ అవసరం ఉండగా సగం మాత్రమే ప్రస్తుతం ఉత్పత్తి అవుతోందని మిగిలిన ఆరు లక్షల యూనిట్లను మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి తెచ్చుకోవడానికి ప్రభుత్వపరంగా చర్చలు జరుగుతున్నాయని వారు చెప్పడించారు.

ఏలూరులో దొంగతనాల జోరు

ఏలూరు, జనవరి 9: ఇక్కడ విజయవిహార్ సెంటర్‌లో శ్రీ బి. వెంకటనరసింహారావు ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి దొంగలుపడి సుమారు 50 వేల రూపాయల విలువగల బంగారు నగలను ఎత్తుకుపోయారు.

దక్షిణపు వీధి రాజాగారి మేడవద్ద శుక్రవారం రాత్రి ఓ వర్తకుడు ఇంటికి వెళ్తుండగా, ఓ యువకుడు అతణ్ణి బెదిరించి ఆరువేల రూపాయలు ఎత్తుకుపోయారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (వి)

శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు పాడిగింపు

ఏలూరు, జనవరి 9:: ఇక్కడ రామచంద్రరావుపేటలో వేంచేసిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 9 వ తేదీన ముగియవలసి ఉండగా, భక్తుల కోరిక మీద ఈనెల 16 వ తేదీవరకు పొడిగించినట్లు బ్రహ్మోత్సవ కమిటీ కన్వీనర్ శ్రీ మైనంపాటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ వారం రోజులు హరికథలు, పురాణ ప్రవచనాలు, కథాకాలక్షేపాలు జరుగుతాయి. 16 వ తేదీన శ్రీవారి దర్బారు, జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ యర్రా నారాయణస్వామి అధ్యక్ష తన జరుగుతుంది

ఈ దర్బారులో ప్రముఖ కవి, పండితులు, మధురకవి శంకర శ్రీ రామారావు, సామవేదం జానకిరామశర్మ, చిర్రావూరి శివరామకృష్ణశాస్త్రి, జంధ్యాల నరసింహశాస్త్రి, నందిబొట్ల సత్యనారాయణ, చిల్లర శేషగిరిరావు, కాళ్ళకూరి అన్నపూర్ణ, భావరాజు జయప్రదలు పాల్గొంటున్నారు. (వి)

ప్రయోగదశలోస్టార్ వార్స్!!

షంషుద్దీన్ ఉద్ఘాటన!

రాజమండ్రి, జనవరి 9(నవవార్త) : ఈ విశ్వాంతరాళంలోని అన్ని శక్తులమధ్య పరస్పరాకర్షణ శక్తి ఉంటుందని న్యూటన్ మహాశయుడు ఏనాడో చెప్పాడని, అందుకే భూమి, చంద్రుడు, సూర్యుడు వగైరాలన్నీ తమ తమ పరిధిల్లో ఆ ఆకర్షణ శక్తులమధ్యగల విభిన్న ప్రభావాల కారణంగా నిలచి ఉన్నాయని శాస్త్రజ్ఞులంటూవచ్చారని, కానీ ఇప్పుడు కొత్త చిక్కొకటి వచ్చిందని, ఏదో తెలిసి ఒక ఆకర్షణశక్తి ఈ భూమినే కాకుండా మనపాలపుంత నక్షత్ర మండలాన్నిఅంతా సెకనుకు 250 మైళ్ళ వేగంలో తనవైపుకు లాక్కుంటోందని ప్రముఖ యువ భౌగోళిక శాస్త్ర విజ్ఞానవేత్త షేక్ షంషుద్దీన్ చెప్పారు.

రాజమండ్రి గౌతమీ గ్రంథాలయానికి ఇటీవల తన పరిశోధన విమిత్తం పుస్తక వరనానికై విచ్చేసినవుడు 'నవవార్త' ప్రతినిధి ఆయనను కలిసినపుడు అనేక విషయాల్ని వివరించారు.

దాదాపు 1500 కోట్ల సంవత్సరాల క్రితం పెద్ద పేలుడు సంభవించింది. ఈ విశ్వం రూపుదిద్దుకున్నతాటినుంచి పాలపుంత ఈ అనంత విశ్వంలో ప్రయాణిస్తూనే ఉందని, 1500 కోట్ల సంవత్సరాల క్రితంనాటి పెద్ద పేలుడుకు సంబంధించిన ప్రతిధ్వనులను మైక్రోవేవ్-రేడియేషన్‌ల రూపంలో శాస్త్రజ్ఞులు అనేక విజ్ఞానదాయక విషయాలు వెల్లడయ్యాయని శ్రీ షంషుద్దీన్ వివరించారు.

అణుకేంద్రాలవల్ల అనేక ఇబ్బందులెదురౌతాయని, ఎంతో అభివృద్ధి చెందిన అమెరికా రష్యాలలో అణుకేంద్రాలవల్ల ప్రమాదాలు జరిగాయని, అణు కేంద్రాలలో మిగిలే అణువ్యర్థాలను వదిలించుకోవడం తేలికైన విషయంకాదని వివరిస్తూ అణుధార్మిక గుణం ఉన్న ఖనిజాలకు స్వతహాగానే తమ స్వభావం మార్చుకునే శక్తి ఉందని, కాలం గడిచేకొద్దీ అణుఖనిజాలన్నీ పేర్చేరు స్వభావం ఉన్న ఖనిజాలుగా రూపొందుతుంటాయని, అణు ఖనిజాలను ఎలా ఉపయోగించినా, ఎంత శుద్ధి చేసినా ఈ సహజగుణం అంతరించిపోదని శ్రీ షేక్ షంషుద్దీన్ విశ్లేషించారు.

గత కొన్నిసంవత్సరాలుగా ఏమాత్రం చడీచప్పుడు లేకుండా పడిఉన్న స్టార్‌వార్స్ కార్యక్రమం గత ఏడాది పరిశోధన దశ నుంచి ప్రయోగదశలో పడిందని, గత రెండు సంవత్సరాలలో అమెరికా రక్షణశాఖ చేపట్టిన ప్రయోగ కార్యక్రమాల్ని చూస్తే ఆశ్చర్యపడతామన్నారు.

లక్ష్యాలకు గురిచూసి సేలకూల్చగల కొత్తరకం ఆయుధాలు, లక్ష్యాలను గుర్తించగల సెన్సర్లు ఎన్నిటినో అమెరికా ప్రయోగించి చూసుకుంటోందని, ఈ ప్రయోగాలలో 5.5 టన్నుల ఇన్‌ఫ్రారెడ్ సెన్సర్ న్యూట్రల్ పార్టిసల్ చేయేలు సైతం ఉన్నాయని, ఇవికాకుండా పలురాకెట్ల పతనాన్ని గుర్తించడానికి వీలుగా సెన్సర్లు ఉండే ఉపగ్రహాన్ని భూమిమీద నుంచి వచ్చే లేజర్ కిరణాలను వేరే ప్రదేశాలకు ప్రతిఫలించే పరికరాలంటివి సాధనాలంటే మరొక ఉపగ్రహాన్ని ప్రయోగం కోసం సిద్ధం చేసి ఉంచారని శ్రీ షంషుద్దీన్ పేర్కొన్నారు.

ఈ ప్రయోగాలన్ని కలసి తమను సాంకేతికంగా చాలా ముందుకు తీసుకుపోవుట తథ్యమని, అమెరికాలోని స్టార్‌వార్స్ కీలక రక్షణ ఉద్యమం స్ట్రాటజిక్ డిఫెన్స్ ఇనీషియేటివ్ డైరక్టర్ లెఫ్టినెంట్ జనరల్ జేమ్స్ ఎ. అబ్రహాంసన్ స్పష్టం చేసారని ఆయన తెలిపారు.

చేపల చెరువులవల్ల మంచినీటి కాలుష్యం

గణపవరం, జనవరి 9: (నవవార్త) : కొల్లేటి తీరగ్రామాలలో మంచినీరు కాలుష్యవంతమవటంవలన ప్రజలకు మంచినీరు సౌకర్యము కలిగించే దృష్టిలో ఈ ప్రాంతంలో రక్షిత నీటి పథకాలు నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత యిస్తూ నిర్మించుచున్నామని అయితే యిటీవల కాలంలో ఈ ప్రాంతంలో చేపల చెరువులవల్ల త్రాగునీరు మరింత కలుషిత మవుచున్నందున కొన్ని గ్రామాల ప్రజలు చాలా యిబ్బంది పడటం తన దృష్టికి వచ్చిందని జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ యర్రా నారాయణస్వామి నేడు గణపవరం మండలంలోని 4 రక్షిత నీటి పథకాలకు శంఖుస్థాపన చేసిన సందర్భముగా మాట్లాడుతూ అన్నారు. మండలంలోని వివిధ పథకాల ఒనరులతో 4.5 లక్షలతో కొమ్మూరు గ్రామంలోను, 3 లక్షలతో వరదరాజపురం, 3 లక్షలతో వల్లూరులోను, 2.5 లక్షలతో దామిళ్ళకు మదవల్లిలోను నిర్మించలోవు 4 రక్షిత నీటి పథకాలకు ఆయన నేడు శంకుస్థాపన చేసారు. గ్రామాలలోని గ్రామస్తులు అభివృద్ధి కార్యక్రమంలో సహకరించి ఆర్థికంగా తోడ్పాటు చేయలేకపోయినప్పటికీ కనీసం శ్రమదానం చేసినట్లైతే నష్టంతో కూడిన ఆయా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి అవుతాయని ఆ విధముగా పూర్తి చేసుకొంటూ మరిన్ని విధులు యివ్వటానికి అవకాశం వుంటుందని ఆయన అన్నారు. లోగడ సమస్యాగ్రామాలుగా గుర్తింపు పొందని గ్రామాలకు రక్షిత నీటిపథకాలు అమలు చేయుటంలో జాప్యం అయినదని అటువంటి గ్రామాలను యిప్పుడు అసాధ్యం కలుగచేస్తున్నామని ప గో. జిల్లా ప్రజాపరిషత్‌లోని రక్షిత నీటి పథకాలకు కేటాయించిన నిధులకంటే 3 కోట్లు అదనంగా ప్రభుత్వ ఉత్తర్వులు కాదని ఖర్చు పెట్టటం జరిగిందని దానికి కారణం రక్షితనీటి పథకాలు తక్షణం ఏర్పాటు చెయ్యాలని తమ ఉద్దేశమని ఆయన తెలిపారు.

తన పదవీకాలంలో అత్తిలి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, బలహీనవర్గాలు యింట్ల నిర్మాణం చేపట్టి పూర్తి చెయ్యటం జరిగిందని ఇందు కూడా చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమంలో ప్రజలు పార్టీ రహితంగా సహకరించాలని కార్యక్రమంలో పాల్గొన్న అత్తిలి శాసన సభ్యులు శ్రీ డి. శివరామరాజు కోరారు. రెవిన్యూ అధికార్లు పన్నుల కోసం రైతాంగాన్ని యిబ్బంది పెట్టుచున్నారని, టుంగ్రోపైరస్ వలన నష్టపోయిన రైతాంగం పన్నులు కట్టలేని పరిస్థితులలో వున్నందున పనులు వాయిదా వెయ్యాలని రైతులు పన్నులు కట్టరాదని ఆ మేరకు రైతాంగంపెంటాము వుంటామని పల్లారు గ్రామంలో జరిగిన శంఖుస్థాపన సభలో అన్నారు. అభ్యోనంపై అదే కార్యక్రమానికి విచ్చేసిన గణపవరం ఎం. ఆర్. ఒ. శ్రీ హరినారాయణ స్పందించి ప్రజాప్రతినిధులు ఈ విధముగా రైతులను పన్నుకట్టవద్దనటం సబబుకాదని, పన్నులు వసూలు చెయ్యకపోతే ప్రభుత్వానికి విధులు ఎట్లా వస్తాయని, చిన్నరైతాంగాన్ని ఏమీ యిబ్బంది పెట్టటం లేదని, పెద్ద రైతులవద్ద పన్ను బకాయిలు కోసం గట్టిగా ఒత్తిడి చేస్తున్నామని. పై అధికార్లు ఆదేశాల ప్రకారం మేము పనిచెయ్యాలని గణపవరం మండలంలో 50 లక్షలు పన్ను బకాయిలు వున్నవని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పల్లారులో జవహర్‌రోజ్‌గార్ యోజన పథకంక్రింద 80 వేలతో నిర్మించుచున్న పంచాయితి భవనానికి మండల అధ్యక్షులు శ్రీ యిందుకూరి సుబ్బరాజు శంఖుస్థాపన చేసారు.

వీరితోపాటు ఈ కార్యక్రమంలో లయన్ మాజీ గవర్నర్ తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, మండల టి. డి. పి యు. కన్వీనరు ఎన్. రాచంద్రరావుతో పాటు మండలంలోని పలు కార్యకర్తలు, ఆయా సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఒరులేయవి యొనరించిన నరవర దుష్కృతము తన మనంబున కను దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

అధికారపక్షం అత్యాచారం

స్పీకర్ రబీరే మెడలు వంచి తమకు అనుకూలంగా కథ నడిపించుకోవడానికి అంగుష్ఠమాత్ర అధికారపక్షం జనతాదళ్ [ఎస్] వేసిన ఎత్తులు, కుయుక్తులు బెడిసికొట్టి న్యాయ, శాసనవ్యవస్థల మధ్య సంగ్రామానికి శంఖమూదాయి.

వాణిజ్య, న్యాయశాఖల మంత్రి వాచాల స్వామి స్పీకర్ ఛాంబర్‌లోకి వెళ్లి కోర్టు ధిక్కార నేరం కింద ఆయనను అరెస్టు చేయిస్తానని బెదిరించినప్పుడే పాలకపక్షం వాలకం బయటపడింది. స్పీకర్ రబీరేను బెదిరించి, అవమానపరచి దారికి రప్పించుకోవాలనే దురిత వ్యూహం నడుస్తున్నదనే అభిప్రాయం అప్పుడే బలపడింది. స్పీకర్‌ను బెదిరించిన మాట వాస్తవమని రూఢి అయిన తర్వాత రెండు రోజులకుగాని మంత్రి క్షమాపణలు చెప్పకోకపోవడంతోనే సభాగౌరవం, సభాపతి స్థానానికి గల మానమర్యాదలు వలచబడ్డాయి. అంతటితో పాలకపక్షం బుద్ధి తెచ్చుకొని ఉంటే బాగుండేది. స్పీకర్‌పై కోర్టు చర్యను కోరుతూ తన సభ్యులు అయిదుగురు దాఖలు చేసుకున్న పిటిషన్‌ను ఉపసంహరించ చేసుకుంటే లెస్సగా ఉండేది. కోర్టును వనికట్టుకొని ముగ్గులోకి లాగి పార్లమెంటు స్వతంత్రతను, సమున్నత పోదాను నవ్వుల పాలు చేసిన పాపం ముమ్మాటికీ పాలకపక్షానిదీ, దానిదన్ను దారులదే. పార్లమెంట్ స్వతంత్రమనుగడ మీద, స్పీకర్ సర్వం సపోధికారాల మీద అధికార పక్షం అల్పత్వంతో, అహంకారంతో జరిపిన అత్యాచారమే ఇది.

అయితే ఒకందుకు సంతోషించవలసి ఉంది. ఫిరాయింపుల నిరోధ చట్ట ప్రకారం 37 మంది జనతాదళ్ [ఎస్] సభ్యుల పార్లమెంట్ సభ్యత్వాలపై స్పీకర్ తీర్పు ఇవ్వరాదని ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన స్టే ఉత్తర్వులను ప్రతిఘటించాలని అఖిలపక్ష సమావేశం ఏకాభిప్రాయాన్ని ప్రకటించడం ఉన్నంతలో పార్లమెంట్ గౌరవాన్ని కాపాడింది.

మామూలుగానే న్యాయ, శాసన వ్యవస్థలకు స్వతంత్ర అధికార పరిధులున్నాయి. ఒకరి పరిధులలోని వ్యవహారంలోకి ఇంకొకరు జోక్యం చేసుకోరాదనే నియమాన్ని అవి పాటిస్తున్నాయి. ఎప్పుడైనా ఏవైపు నుంచైనా ఈ నియమోల్లంఘన జరిగితే అది ఉభయ వ్యవస్థల మధ్య సమరానికి, సంఘర్షణకు దారితీయడమూ మనకు తెలుసు. ఇప్పుడు పార్లమెంటుకూ ఢిల్లీ హైకోర్టుకూ మధ్య నిప్పు రాజవేసిన ఈ వ్యవహారం పూర్తిగా, నూటొక్క శాతమూ స్పీకర్ నిరంకుశాధికార పరిధిలోనిది.

రాజ్యాంగం 10వ షెడ్యూలులో చేర్చిన ఫిరాయింపుల నిరోధ చట్టం ఏది ఫిరాయింపో, ఏది కాదో, ఎవరి సభ్యత్వాలు చెల్లుతాయో ఎవరివి చెల్లవో నిర్ణయించే సంపూర్ణ సర్వాధికారాలను స్పీకర్‌కే కట్టబెట్టింది. అంతేకాదు ఈ చట్టం పరిధిలోకి నూదిమొన నందైనా చేసుకొనే అధికారం కోర్టులకు లేదని స్పష్టంగా పేర్కొన్నది. అటువంటప్పుడు ఎదుగురు జనతాదళ్ [ఎస్] సభ్యులు స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ కోర్టుకు ఎలా వెళ్లారో అవగతం కావడం లేదు. వారు పార్లమెంట్ సభ్యత్వాలను అనుభవిస్తూ పార్లమెంట్‌పై కోర్టును ప్రయోగించే పనికి దిగజారడం ఎంతమాత్రం క్షంతవ్యం కాదు. వారు వెళితే వెళ్లారు. కోర్టు వారు ఏ అధికారంతో స్పీకర్‌కు స్టే ఉత్తర్వులు జారీ చేశారో తెలియడం లేదు. రాజ్యాంగం ప్రకారం, శాసన వ్యవస్థ చేసే చట్టాల ప్రకారం నడచుకోవలసిన న్యాయస్థానాలు ఇటువంటి వ్యవహారాలలో ఇంచుక ముందు వెనుకలాలోచించి నడచుకొంటే ఈ పేచీలు తల ఎత్తవు.

అవకాశవాద రాజకీయ కుక్షింభరులు, కుత్సిత పదవీ రాజకీయ చదరంగ క్రీడానిపుణులు ఇటు పార్లమెంటరీ వ్యవస్థ పవిత్రతను, అటు న్యాయవ్యవస్థ నిక్కచ్చితనాన్ని ఏ విధంగా మొక్కవోయేలా చేస్తున్నారో ఇప్పటి ఈ ఫిరాయింపుల నిరోధ ప్రహసనం స్పష్టంగా రుజువు చేస్తున్నది.

స్పీకర్ స్థానంలోని రబీరే మాజీ ప్రధాని విశ్వనాథ ప్రతాప్ సింగ్ వర్గానికి అనుకూలురని భావించడానికి అంతో ఇంతో ఆస్కారముండవచ్చు. కాని ఆయన ఆ విధమైన పక్షపాతాన్ని ఇప్పటి వరకూ ప్రదర్శించలేదు. ప్రస్తుత వ్యవహారంలో ఇంతవరకూ ఆయన నిబంధనల ప్రకారమే నడచుకొన్నారు. గత నవంబర్ మాసారంభంలో విశ్వనాథ ప్రతాప్ సింగ్ ప్రభుత్వ పతనానికి దారి తీసిన పరిణామ క్రమంలో చంద్రశేఖర్ వర్గానికి చెందిన జనతాదళ్ ఎం.పీలు విడిగా సమావేశమై వేరుకుంపటి పెట్టుకొన్నారు. జనతాదళ్ అధికారిక సమావేశంలోనే వారు చీలిక అభిమతాన్ని ప్రకటించి ఉంటే వ్యవహారం ఇంతదాకా వచ్చేది కాదు. దానితో ప్రధాని చంద్రశేఖర్‌తో సహా 24 మంది పార్లమెంట్ సభ్యులను జనతాదళ్ నుంచి బహిష్కరించినట్టు ఆ పార్టీ అధ్యక్షుడు బొమ్మయ్ ప్రకటించారు. వారిని పార్లమెంట్‌లో ఏ పార్టీకి చెందని వారుగా స్పీకర్ పరిగణించారు. ఇదే సమయంలో చంద్రశేఖర్ వర్గంలోని మిగతా 37 మంది ఫిరాయింపులకు పాల్పడ్డారంటూ, ఫిరాయింపుల నిరోధ చట్టం కింద వారి సభ్యత్వాలను రద్దు చేయాలని కోరుతూ జనతాదళ్ పార్టీ స్పీకర్‌కు పిటిషన్ దాఖలు చేసుకొన్నది.

స్పీకర్ రబీరే తలచుకుంటే ఈ 37 మందిని ఎప్పుడో పార్లమెంట్ నుంచి పంపించేసే వారు. చట్టం ఆయనకు అన్ని అపరిమిత అధికారాలూ కల్పించింది. కాని, ఆయన అలా చేయలేదు. రేపు ఏమి చేయబోతారో తెలియదు. ఈలోగానే గుండె బేజారెత్తిన జనతాదళ్ [ఎస్] స్పీకర్ తీర్పు త్వరగా వెలువడ కుండా చేయడానికి బెదిరింపుతో సహా సకల అవరోధాస్త్రాలనూ సంధించింది.

ఈ వ్యవహారం ఎన్ని మలుపులు తిరిగి చివరికి ఎక్కడికి దారి తీస్తుందో ఇప్పుడే చెప్పలేము గాని స్పీకర్‌ను స్పీకర్‌గానాక, రబీరేగా పరిగణించి రాలుగాయితనాన్ని ప్రదర్శించిన పాలక పక్షాన్ని పార్లమెంటు ముఖంగా గట్టిగా మందలించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

మంచిపుస్తకాలు జ్ఞానసేతువులు

అఖిల భారత స్థాయిలో గొప్ప పుస్తకప్రదర్శనం గత సంవత్సరం విజయవాడలో ఒక వారం రోజులపాటు జరిగింది ఈ సంవత్సరం ఎల్లి ద్వితీయ పుస్తక ప్రదర్శనం జరుగుతోంది

పారిశ్రామిక ప్రదర్శనలలాగో, ఫల పుష్పప్రదర్శనల మాదిరిగానో పుస్తక ప్రదర్శనం ప్రజలను అమితంగా ఆకర్షించదేమోనని మొదట్లో ప్రదర్శకులు భయపడ్డారు. కాని అదే ఉత్తుత్తి భయంగానే రుజువైంది

వేల సంఖ్యలో వ్రేక్షకులు రోజూ రెండు పూటలా ప్రదర్శనం వీక్షించి, సన్నిహితంగా ప్రతి స్టాయిలోనూ నూడ్క్ష పరిశీలన జరిపి లక్షల ఖరీదైన పుస్తకాలు కొనుక్కుని తీసుకుపోయారు. ప్రదర్శనం కేవలం కన్నుల పండుగేకాదు, మెదళ్లకు నిత్యనైమిత్తిక జీవితంలో పట్టే బూజునూ దుమ్మునూ దులిపి-జీవితాన్ని మరింత జీవనీయంగా మార్చగలవని ఈ ప్రదర్శనలు రుజువుచేస్తున్నాయి.

ఐతే పాఠకులెన్ని రకాల వారుంటారో ప్రదర్శింపబడే గ్రంథాలూ అన్ని రకాలవీ ఉంటాయి సంస్కారస్థాయి సమన్వరించి గ్రంథపఠనమూ జరుగుతుంది. వ్యాపార లాభాపేక్షసమన్వరించి ప్రచురణకర్తలూ పుస్తక ప్రచురణ చేస్తారు. ఏమైనా ఈ గ్రంథ ప్రదర్శనలు -పెంపొందుతున్న నాగరికతకూ, సంస్కృతి స్థాయికీ అద్దం పడుతున్నాయనడంలో ఎవ్వరికీ సంశయం కలగదు. సంశయాలకు స్థానమూ లభించదు.

పాఠకుల దృష్టిని దూరం నుంచే ఆకర్షించే పుస్తకాలు కొన్ని తప్పకుండా ఉంటాయి. అలాంటి గ్రంథాల సాంఘ్యత దూరం నుంచి ఆకర్షించడం వరకే. దానితో వాటి పని తీరినట్లే! దూర దర్శనా ప్రాప్తితో ఆ పుస్తకాల అవసరం పాఠకులకూ తీరినట్లే! ముట్టుకుంటే మాత్రం కొన్నిపుస్తకాలు అంటుకుంటాయి. ముఖాకర్షణకు వివశుడై కేబు తడుముకున్నాడా-పాఠకుడి గుండె ఖాళీ అయిపోతుంది. అలాంటి పుస్తకాల పట్ల నిర్లిప్తత వహించి చూసీచూడనట్లు తప్పించుకుపోవడంలోనే వ్రేక్షకుడి ఉజ్ఞ భాసిస్తుంది, కృతార్థతా అభిస్తుంది.

ఏకాలంలోనైనా సార్వత్రిక పాఠకులకు లభించే మంచి పుస్తకాలు కొన్నే ఉంటాయి. అలాంటివాటిని ఎమ్మకోగలగడంలోనే పాఠకుడికి ధన్యత! సన్నిహిత దృష్టితో మనమనంతా కేంద్రీకరించి పరిశీలించవలసిన గ్రంథాలవి! గ్రంథకర్తలు కూడా తమ నిండుమనసులను కేంద్రీకరించి, ఒక పరమపవిత్ర కార్యనిర్వహణగా 'మంచిపుస్తకాలు రచిస్తారు. ప్రతి పుటకూ హృదయ పూర్వకంగా తమ పూచీకత్తును అందిస్తారు కనుకనే యథాలాపంగా కాక పాఠకులు నిశిత దృష్టినీ, నిశితపరిశీలననూ కేంద్రీకరించుకోవలసి ఉంటుంది. పఠనీయతతో పాటు, సమాలోచనీయతనూ పెంపొందించుకోవలసి వుంటుంది. ఉత్తమనే కనులు సారించడం కాక- అధ్యయనం చేయవలసిన అవసరమూ కలుగుతుంది.

అలాపరిగ్రహణీయ గ్రంథాలలో కాల్పనిక సాహిత్య శాఖకు చెందినవీ ఉంటాయి. అలాంటి గ్రంథాలలో రచయిత తన సృజనాత్మక శక్తినంతా మగ్నంచేస్తాడు. నిశిత దృష్టితో లోతైన లోకనం కావిస్తాడు. తన మనసు భావించిన సుందర చిత్రాన్ని దీక్షగా ఒక్క రజబద్దం చేస్తాడు. అందుకోసం సంవిధాన చాతుర్యమంతా సమకూర్చుకుంటాడు కథన వైవిధ్యం వెలారుస్తాడు. ప్రతి పాత్ర చిత్రణలోనూ ఆద్యంతమూ శీలపరిశీలన పుష్కలంగా శిల్పీకరిస్తాడు. అప్పుడా పాత్రలు బ్రతుకుతాయి. మన చుట్టూ తిరుగుతూనే ఉంటాయి. సంఘంనా నిర్మాణంలో రచయిత యాథార్థ్యాన్ని నిబిడీకరిస్తాడు. సజీవ భావాలో చిత్రిస్తే ప్రభావ జాలాన్ని గర్భీభూతం చేస్తాడు.

ద్వితీయ పుస్తకమహోత్సవ పరిచయ వ్యాసాలు (విజయవాడ, జనవరి 5-15తేదీలు)

సర్వసమగ్రంగా పాఠక హృదయాన్ని శోభరచుకొని, కైవసం చేసుకోగలుగుతాడు. రచయిత అనుసంధించుకున్న ఉత్తమ సంస్కారమూ, కళాభిజ్ఞత,కథనైపుణ్యాలనే త్రికరణాలే ఏకీకృతం వల్లనే యీ విజయం సాధిస్తాడు. అలాంటి రచయితలందించిన గ్రంథాలే తరంనుంచి తరానికంది జాతిని ప్రబుద్ధం చేస్తాయి.

మరో రకం పుస్తకాలున్నాయే-అవి అంత ఉత్తమమైనవీకాదు, మరీ అధమమైనవీ కాదు. అతి సన్నని కాంతిరేఖగా పాఠకుల దృష్టిని ఆకర్షించగలుగుతాయి. అతివల్పని మధుర రసాన్ని అందించగలుగుతాయి. తాత్కాలిక ఉపశమనం అందిస్తాయి. ఉపరితల అనుభూతులను కలిగిస్తూ సాగుతాయి. అంటే చిరస్మరణీయ ఆనందాన్ని ప్రోదిచేయ జాలవన్నది స్పష్టమే!

పాఠకులు లోలోతులకు దిగి అధ్యయనం చేయవలసిన ఉత్తమ గ్రంథాలకు బాహ్యాకర్షణల అట్టహాసాలతో నిమిత్తం లేదు స్థూలదృష్టిని సాధించే ప్రయత్నమూ అవసరముండదు. కాని ముందుగా అది ఉత్తమ గ్రంథమో తద్భిన్నమో తెలుసుకుందురు పాఠకుడు దాన్ని స్పృశించాలి, మర్శించాలి. అలా స్పర్శించాలంటే గ్రంథ స్వరూపం ఆకర్షించాలి కదా! అందుకే వర్తమాన వ్యాపార పారావారం దాటడానికి దానికి ఆకర్షవంతమైన ఆవోర్యం తప్పడంలేదు! తద్వారానే ఆ గ్రంథమందించే ఆవోరం పుష్టిపోషణకో తెలిసేది.

నిజానికొక ఉత్తమ పుస్తకం అస్తిత్వమే పాఠకులకానికి ఆనందకారకమవుతుంది అదే ఒక జ్ఞానసేతువుగా అలరారుతుంది ఆ గ్రంథంలోని ప్రతి పుటా అంతర్గత కాంతిరేఖలతో ప్రతి తులు ప్రసరిస్తూనే వుంటుంది. పాఠకుల అంతరాంతర అనుభవ సీమల్ని చకచ్చకిత మొనరిస్తుంది. సవరుచులతో రసమయ మధుకణాలనందిస్తూ సాగుతుంది. పాఠకుడి మస్తిష్కంలో తెలివిడి తలువులు తెరుస్తుంది. విస్తృతాను భూతులను మనస్సు ఉపరితలానికి తోడ్కొని వచ్చి చిరస్మరణీయ సంతృప్తిని సందానిస్తుంది. జీవితాంశాలన్నిటినీ వ్యాఖ్యానిస్తుంది. ఉత్తమ గ్రంథం మనోమయ లోకానికి అందించే ఉదాత్త సంపదను పాఠకుడు ఆలగా పొదువుకుంటాడు. తీవ్ర మగ్నతతో ఆసాంతం పరిశీలిస్తాడు. గ్రంథాంతర్గతమైన ప్రతిపదమూ, ప్రతి అంశమూ, ప్రతి సన్నివేశమూ పాఠకుని స్వంతమై, అతని హృదయంలో చిరావాసం కల్పించుకుంటాయి. తమశూన్యాలలో లోచిర్నివహశ్యమంతకంగా భాసిస్తాయి.

వయస్సు ముదిరికొద్దీ పాఠకుని బుద్ధి నైశిత్యం తగ్గుముఖాన పడవచ్చు. తీక్ష్ణత మందగించవచ్చు. సాధనలో పెంపొందవావచ్చు. ఉదాత్త గ్రంథాన్ని వయస్సు మీరిన పెద్దలు క్షుణ్ణంగా అవగాహన చేసుకోవడం అరుదుగా జరుగుతుంది. ఉదాహరణగా ఒక్కనంగతి, అరవై ఏళ్లు పైబడ్డ ఒక సాధారణ మేధావికి కొత్తగా ఐన్‌స్టయిన్ సాపేక్ష సిద్ధాంతం ఎంత వివరించినా పూర్తి అవగాహన కలిగించడం దాదాపు అసాధ్యమే. అదే ఆరంభయౌవనుని హృదయమైతే-తళతళలాడుతూ చొచ్చుకుపోతుంది. ఏకొత్త విషయాన్నయినా ఎదుటనుగా ఇట్టే అందుకోగలుగుతుంది. ఎంత గహనమైన విషయాన్నయినా ఆకళించుకుందుకు సంసిద్ధంగా ఉంటుంది.

-సోమసుందర్

సోవియట్‌లో మతవర్గాలు

1980 వాటికి సోవియట్ యూనియన్‌లో వివిధ మతవర్గాలూ, నాస్తికులు గురించి 'వర్ల్డ్ క్రిస్టియన్ ఎన్‌సైక్లోపీడియా' సంఖ్య చదరాం ప్రకారం అక్కడ సమాచికి నగం ప్రజలు నాస్తికులు ఏ మతవర్గానికీ చెందని వారే- బహుశా ప్రపంచంలో నాస్తికులింత సంఖ్యలో ఉన్న దేశం మరొకటి లేదేమో చూడండి.

	కోట్లు	శాతం
నాస్తికులూ,		
ఏమతానికీచెందనివారు.	13	70
సనాతనవర్గానికి చెందిన	8	40
క్రిస్టియన్లు		
ముస్లిములు	3	06
ప్రోటెస్టాంట్లు	0	80
కేథలిక్కు	0	50
యూదులు	0	30
ఇతరులు	0	10

పొగాకు వాడకం రష్యన్ల విరుగుడు

సోవియట్ యూనియన్‌లో 'పొగాకు వ్యతిరేక' ప్రచారంవల్ల ఐదేళ్లలోను పొగాకు పండించే విస్తీర్ణం 39 శాతం తగ్గిపోయింది. 1985లో 2 లక్షల ఎకరాలలో జరుగుతున్న పొగాకు సాగు ఇప్పుడు 89 వేల ఎకరాలకు కుదించుకుపోయింది. పదేశాల నుండి దిగుమతి చేసుకునే పొగాకు ఉత్పత్తుల ధరలను ప్రభుత్వం మూడురెట్లు పెంచి వాటిని విరుత్సాహపరుస్తుంది.

దేశబహిష్కారం

తిన్ మూన్ స్కైర్ (1989) మటనల సమయంలో బీజింగ్‌లోని అమెరికా రాయబారి కార్యాలయంలో చేరి తలదాచుకున్న చైనా శాస్త్రజ్ఞుడు ఫాంగ్ లిజి (54) అతని భార్య లిషక్సియాన్‌లను చైనా దేశం నుండి బహిష్కరించింది (1990).

చట్టసభల్లో దుష్టధోరణులు

పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో శాసనసభ, కార్యనిర్వాహకవర్గం, న్యాయశాఖ అనేవి ప్రభుత్వ ముఖ్యాంశాలు. వీటిలో శాసన సభకే అధిక ప్రాధాన్యత ఉంటుంది.

శాసనసభ రూపొందించిన శాసనాలే కార్యనిర్వాహక వర్గం అమలుకు, న్యాయశాఖ ఏవి విధానానికీ ప్రాతిపదికగా ఉపయోగపడతాయి. ప్రజా ప్రతినిధులతో నిర్వడే ఈ శాసన సభలు ప్రజలు అనవరాలను గుర్తెరిగి కాలానుగుణ్యంగా, తదనుగుణమైన శాసనాలను రూపొందించాలి. ఆధునిక కాలంలో శాసనాల తయారీ అనేది ఒక సంక్లిష్టమైన ప్రక్రియగా భావింపబడ్డున్నది. ప్రజాస్వామ్య ప్రక్రియలో శాసన సభకుగల ప్రాముఖ్యత మరీ ఎక్కువ అని పేరుగా చెప్పవక్కరలేదు.

రాష్ట్రాల శాసనసభల పనితనంలో ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నాయకులు, సభాపతులు అతిప్రముఖమైన పాత్ర నిర్వహిస్తారు. వీరి మధ్య నెలకొనే సహృద్భావ వాతావరణంపైనే శాసన సభల పనితనం వన్ను ఆధారపడి ఉంటుంది. వీరిలో ఒకరు అధికారపక్షానికి ప్రతినిధిగా భావింపబడితే మరొకరు ప్రతిపక్ష పార్టీల ప్రధాన వక్తగా భావించబడగా, నియమనిబంధనల సమపరించి నిష్పక్షపాత వైఖరిలో సభా కార్యక్రమమాలను నిర్వహించాల్సిన వ్యక్తి సభాపతి. వీటన్నింటికంటే అతి ముఖ్యమైనది, అత్యంత విలువైన అంశం, కాలం!

భారత రాజ్యాంగం పార్లమెంటు, రాష్ట్రాల శాసన సభల సమావేశాలు సంవత్సరానికి కనీసం రెండు పర్యాయాలు తగ్గకుండా నిర్వహించాలని, రెండు సమావేశాల మధ్య వ్యవధి ఆరుమాసాలకు మించరాదని నిర్దేశిస్తున్నది. ఇవి సాధారణ పరిభాషలో వర్షాకాల, శీతాకాల సమావేశాలని వ్యవహరించబడ్డున్నాయి.

ఇవ్వాళ్టూ ఈ సమావేశాలు కొంతవరకు ఎక్కువకాలం పాటు నిర్వహించడమేకాక వాటిలో ఎంతో అర్థవంతమైన చర్చలు జరుగుతుండేవి. దీనికి విదర్భనంగా ఆనాటి పార్లమెంటు, శాసన సభల సమావేశాల చర్చలవల్ల దేశప్రజ యావత్తు అత్యంత శ్రద్ధాసక్తులను కనబరచింది. అందువల్లనే అప్పటి పార్లమెంటు సభ్యులలో కొందరిని ప్రఖ్యాత పార్లమెంటేరియన్‌లుగా అభివర్ణించడం కూడా మనకు తెలిసిన విషయమే.

సమావేశాలు జరిగే కాలంలో ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు పార్లమెంట్, శాసన సభ సమావేశాలకు విధిగా హాజరు కావడం, చర్చల్లో చురుకుగా పాల్గొనడం అనవాయితీగా ఉండేది. అలా వారు తమను ఎన్నుకున్న ప్రజలపట్ల తమ బాధ్యతను నిర్వర్తించిన వారవడమే కాకుండా దేశప్రజల యొక్క ఆ అత్యుత్కృష్టసభల సమయాన్నీ, ధనాన్ని పద్దినియోగం చేసిన వారయేవారు.

ఈ చట్టసభల నిర్వహణకొరకు దేశంలో ఎంతో ప్రజాధనం వినియోగింపబడ్డున్నదనే విషయాన్ని విస్మరించలేం. ఉదాహరణకు పార్లమెంటు సమావేశం నిర్వహణకొరకు ప్రతిరోజూ 3 లక్షల 39 వేల రూపాయలు ఖర్చవుతున్నది అంటే ప్రతి గంటకు 48 వేల రూపాయలు! కాగా మన రాష్ట్ర శాసనసభ సమావేశ నిర్వహణకు ప్రతినిముషానికీ వెయ్యి రూపాయలు ఖర్చు అవుతున్నట్లుగా అంచనా వేయబడింది. అంటే సభా నిర్వహణకుగాను వెలకొక్కంటికి-సభ్యుల జీతభత్యాలు తదితర ఖర్చులు సహా-దాదాపు 1 కోటి రూపాయల వరకు ఖర్చు అవుతున్నది. దీనినిబట్టి చట్ట సభల సమయం వృధాకాకుండా వడపాల్సిన అవసరం ఎంతవున్నదో విశదమవుతుంది.

కాని గత దశాబ్దంగా పార్లమెంటు, అలాగే రాష్ట్ర శాసన సభల పనితీరు కొంతవరకు నిరాశాజనకంగా ఉంటూ వచ్చింది. అయితే ప్రస్తుతం ఈ శాసన సభల పనితీరు మరింత నిరుత్సాహాన్ని కల్గించేదిగా తయారయిందని చెప్పవచ్చును. ప్రస్తుతం వివిధ రాష్ట్రాల శాసన సభలు శాసన సంబంధమయిన విషయాల చర్చకంటే అధికార పక్ష, ప్రతిపక్ష వాయకుల పరస్పర నిందారోపణలు చేసుకునే వాగ్వివాద వేదికలుగా మారిపోయాయి.

ఇప్పటి శాసనసభల్లో చర్చలకంటే అల్లర్లే ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. ఉదాహరణకు 1988 అక్టోబర్ 5న కర్నాటక శాసన సభలో టెలిఫోన్ టాపింగ్ ఆరోపణల సందర్భంగా తలెత్తిన వివాదసంబంధమైన చర్చల సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యులు ఒకరితో ఒకరు శాసనసభలో ప్రత్యక్షంగా తలపడే పరిస్థితి ఏర్పడింది. 1988 డిసెంబరు 30న త్రిపుర శాసన సభలో, 1989 ఫిబ్రవరి 27న పశ్చిమబెంగాల్ శాసన సభలో కూడా పై విధమైన సంఘటనలే పునరావృత్తమైనాయని చెప్పవచ్చు. ఇక మార్చి 25, 1989న తమిళనాడు రాష్ట్ర శాసనసభలో జరిగిన సంఘటనలు మొత్తం శాసన సభల యొక్క మనుగడనే ప్రశ్నించే స్థితికి దారితీసినాయి. ఇకపోతే నిన్న మొన్నటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభల సమావేశాలు కూడా దాదాపుగా ఇదే పద్ధతిలో జరిగినాయని చెప్పవచ్చు.

ప్రజాందోళనల సందర్భంలో ప్రభుత్వ అస్తులకు నష్టం కల్గించివారని చర్చించే శాసన సభల్లో సైతం శాసన సభ్యులు సభా ప్రాంగణంలోనే అస్తులను అవగాహనకులను, బల్లలను విధ్వంసం చేసిన సంఘటనలు లేకపోలేదు. శాసనసభ్యుల్లో ఇటువంటి ప్రవర్తన కొనసాగడం పార్లమెంటరీ వ్యవస్థల మనుగడను తీవ్ర ప్రమాదం పాలుచేస్తుంది.

ఇది క్రమక్రమంగా శాసనసభలపట్ల ప్రజలు తమ అభిప్రాయాన్ని మార్చుకోవడానికి దారితీస్తుంది. సమాజంలోనే ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయని తలంచే ఈ తరుణంలో శాసన సభలుకూడా ఇటువంటి ఉద్రిక్తతలకు నిలయం కావడం సమాజంలోని ప్రతి ఒక్కరి దృష్టినీ ఆకర్షిస్తుంది.

ఈనాడు సభాకార్యక్రమాల నిర్వహణ అనేది సభాపతులకు ఒక పరీక్షా సమయంగా తయారయింది.

అనేక సందర్భాలలో పరిస్థితిని నియంత్రణ చేయలేక సభాపతులు కన్నీరు కార్చాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇంతటితో ఆగక సభాపతుల నివాసగృహాలు కూడా దాడులకు గురవుతున్నాయనే విషయం నిన్న మొన్న బయటపడి మరింత ఆందోళన కలిగిస్తున్నది. శాసన సభ సభ్యులపై కూడా దాడులు జరుగుతున్నాయనే విషయం తెలిసినదే.

ఈ సంఘటనలన్ని మనకు ఏమి తెలుపుతున్నాయి? పార్లమెంటరీ వ్యవస్థలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే దిశవైపు పయనిస్తున్నాయనే ఈ పరిణామాలు సూచిస్తున్నాయి. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పేటు వంటిది. అందుచేత ఇటువంటి ధోరణి అరికట్టడానికి ప్రయత్నించాలి. శాసన సభలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు శాసన సభ నిమనిబంధనల ననుసరిస్తూ సభా కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించడంలో పరస్పరం సహకరించుకోవాలి. ప్రజాసమస్యల పరిష్కారంపట్ల తమ దృష్టిని కేంద్రీకరించాలి. పరస్పర నిందారోపణలతో వారు కాలాన్ని వృధాచేయరాదు. శాసన సభ సమావేశాలు రాజ్యాంగ కనీస అవసరాల దృష్ట్యా లాంఛన ప్రాయమైన బాధ్యతగా భావింపబడకుండా ప్రయోజకరమైనవిగా నిర్వహించబడాలి. అవి అతి తరచుగా సమావేశమవుతూండడమే ప్రజలకు ప్రయోజనకారి.

శాసనసభల సమావేశకాలాన్ని క్రమక్రమంగా తగ్గిస్తూ వస్తున్న ధోరణిని మార్చుకోవాలి. శాసన సభను సమావేశపర్చడం అంటే సమస్యలను కావి తెచ్చుకోవడమనే భావన అధికార పార్టీలో, ప్రభుత్వాన్ని పలువిధాలుగా దుయ్యబట్టాలనే భావన ప్రతిపక్షంలో చోటుచేసుకోవడం కొంతవరకు వాస్తవంగా తయారైంది. ఈ ప్రవృత్తిలో మార్పు అవసరం. సమావేశాలు జరుగుతున్న కాలంలో సభకు హాజరవడాన్ని ముఖ్యమంత్రి తన విధిగా భావించినట్లయితే సభపోదా, అంతస్తు, గౌరవం పెరుగుతాయి. అంతేకాక సభాపతుల హాజరుకూడా సమావేశాలు సక్రమంగా కొనసాగించడానికి దోహదం చేస్తుంది. మాతనంగా ఎన్నికైన శాసన సభ్యులకు సభాకార్యక్రమ నిర్వహణా నిబంధనలను అవగతం చేయుటకొరకు అవసరమని భావిస్తే రాజ్యాంగ నిపుణులచే శిక్షణా తరగతులను నిర్వహించడం కూడా అనుచితంకాదు. శాసన సభలను పార్టీలు తమ బలప్రదర్శన వేదికలుగా భావించకూడదు. నిరంతరంగా జరుగుతున్న వాకౌట్లు, ధర్నాలకు స్థానం లేకుండా చేయాల్సిన అవసరం ఎంతైనా వున్నది.

ప్రసార భారతి పుణ్యమా అంటూ భవిష్యత్‌లో పార్లమెంటు మరియు రాష్ట్రశాసన సభల సమావేశాలు ప్రత్యక్ష ప్రసారాలను ప్రజలు ఆశించే తరుణం ఆసన్నమైందనే విషయాన్ని ప్రజాప్రతినిధులు గుర్తించాలి. తదనుగుణంగా తమ ప్రవర్తన మరియు శాసనసభల నడిపిన పద్ధతి సాగించడానికి సంసిద్ధులవుతారని ఆశిద్దాము.

-యస్. బుచ్చయ్య

హత్యల్లో వైరుధ్యాలు

మనిషిని మనిషి ఎందుకు చంపుతాడు?

"ప్రాణం తీసేంతటి పాడుపనికి ఎలా సిద్ధపడుతాడు?

అసలు మనిషిని అలా చూస్తూ చూస్తూ తోటి మనిషిని చంపే తెంపరితనం ఎక్కడ నుండి వస్తుంది?

- ఇవాళ్టి ప్రశ్న కాదు ఇది. అయినా ఇప్పటికీ జవాబు దొరకని ప్రశ్నగానే మిగిలిపోయింది పాపం.

మనిషిని మనిషి చంపుకునే కారణాలూ, వాటి స్వభావాలూ అన్ని వేళలా ఒకటిగానే ఉన్నాయా? లేవనే అనిపిస్తుంది కనీసం కొంత మేర. ఒకప్పుడు కడుపు, కక్కుర్తి కోసం జరిగే హత్యలు కడు స్వల్పమే- 'కామ'కోసం 'కామిని'కోసం జరిగే హత్యల సంఖ్య కూడా ఆ రోజుల్లో తక్కువే. కాని ఈ రోజుల్లో?? హత్యలు చేస్తున్న స్త్రీ పురుషుల కారణాలూ, ప్రవృత్తులూ హత్యలతో వారి సంబంధాలూ దీర్ఘకాలం పరిశీలించిన ప్రొఫెసర్ ఇమ్‌గార్డ్ రోజ్ పదేళ్ళపాటు కోలోన్ (జర్మనీ) ప్రభుత్వ అనుమతితో పని చేస్తూ లెక్కలేనన్ని హత్యాసమేతాలూ, పేరుమోసినవి కారణాలూ పరిశీలించారు. అలా శోధించాక ఆమెకు బదేళ్ళ క్రితం అయన తేల్చినదేమంటే-

మగవాళ్ళయితే మాటికి 47 సందర్భాలలో పదుగురి మధ్య వచ్చిన పట్టుదలలూ, విరోకులతో రగిలి చేసే హత్యలే. ఆడవాళ్ళయితే 9 శాతం మాత్రమే ఇలాటి ఉద్రేకంతో హత్యలు చేస్తారు.

మగవాళ్ళు చేసే హత్యల్లో 8 శాతం ముందుగా ఆలోచించి, పేపిన పథకం ప్రకారం చేసేవే. అదే మహిళ అయితే మాటికి ఒక్కరు మాత్రమే ఓ పథకం ప్రకారం ప్రాణం తీయడానికి పూనుకుంటారు.

మాటికి 85 సందర్భాలలో స్త్రీ చంపేసేది ఎవరినో కాదు, విడ్డనో, భర్తనో, దగ్గర బంధువునో, లేకుంటే ప్రియుణ్ణో అయివుంటుంది. కాని మగవాళ్ళు అలాటి వారి జోలికి పోయేది మాటికి 39 సందర్భాలే- చంపాలనే నిర్ణయం సాధారణంగా దీర్ఘకాలం సాగుతూ వచ్చిన సంఘర్షణ, విభేదాల ఫలితంగానే జరుగుతుంది. మాటికి 64 కేసుల్లో స్త్రీ ఒక హత్య చేయడానికి కారణం మానసిక పరిస్థితి ఉద్భవి, వ్యధ ఫలితమే. మగవాళ్ళలో 18 మందికే ఇలాటి కారణ మవుతుంది. - ఇది జర్మనీ స్త్రీ పురుషుల

గూచ్, గోవర్ ల ప్రయత్నం వృధా

3వ టెస్ట్ డ్రా

సిడ్నీ, జనవరి 9: అందరు అనుకున్నట్లే మూడవ టెస్టు మ్యాచ్ డ్రా అయింది. కాకపోతే ఇంగ్లండ్ ఈ టెస్టు మ్యాచ్ గెలవటానికి శాయశక్తుల ప్రయత్నించింది. ఇంగ్లండ్ ఈ టెస్టు మ్యాచ్ గెలుపొందాలంటే 28 ఓవర్లలో 255 పరుగులు చేయవలసివుంది. అయితే ఇంగ్లండ్ 4 వికెట్ల నష్టానికి 43 పరుగుల చేసింది అంతకుముందు ఆస్ట్రేలియా తన రెండవ ఇన్నింగ్స్‌లో 205 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు ఇంగ్లండ్ స్పిన్ బౌలర్ టుఫెనెల్ అద్భుతంగా బౌలింగ్ చేసి 5 వికెట్లు తీసుకున్నాడు.

ఆస్ట్రేలియా తన రెండవ ఇన్నింగ్స్‌లో భాకిస్కోర్ చేయలేక పోయింది. 2 వికెట్ల నష్టానికి 35 పరుగులతో 5వరోజు ఆటను హీల్, బూన్‌లు ప్రారంభించారు. ఆట ప్రారంభమయిన కొద్ది నిమిషాలకే హీల్ అవుటయ్యాడు బూన్‌కూడా క్రీజువద్ద ఎక్కువసేపు నిలబడలేకపోయాడు. బూన్ 29 పరుగులుచేసి టుఫెనెల్ బౌలింగ్‌లో గూచ్‌కి క్యాచ్ యిచ్చి అవుటయ్యాడు. వెనువెంటనే బోర్డరు, జోన్స్‌లుకూడా పెద్ద స్కోరు చేయకుండా పెవిలియన్ దారి పట్టారు. లంచ్ సమయానికి ఆస్ట్రేలియా 5 వికెట్ల నష్టానికి 129 పరుగులు చేసింది.

లంచ్ తరువాత ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ ఇంగ్లండ్ బౌలర్లను ఎదుర్కోలేకపోయారు. ఇంగ్లండ్ స్పిన్ బౌలర్లు టుఫెనెల్, హెమ్మింగ్స్‌లు విజృంభించి బౌలింగ్ చేయడంతో ఏ ఒక్క ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్‌లు పారీ స్కోరు చేయలేకపోయారు. ఆస్ట్రేలియా 205 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు

28 ఓవర్లలో 255 పరుగురు చేయవలసిన ఇంగ్లండ్ 4 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది ఇంగ్లండ్ క్యాప్టెన్ గూచ్, గోవర్‌లు విజయం సాధించటానికి తీవ్రంగా కృషి చేసినప్పటికి ఫలితం దక్కలేదు. గోవర్, గూచ్‌లు 11.5 ఓవర్లలో 84 పరుగులు జతపరచారు గోవర్ 33 బంతులలో 36 పరుగులు చేసి మాడ్యూస్ బౌలింగ్‌లో టైలర్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. గోవర్ తన టెస్టు కేరియర్‌లో 8 వేల పరుగులను పూర్తి చేసాడు.

ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా రెండు టెస్టు మ్యాచ్‌లు గెలుచుకోగా, ఒక టెస్టుమ్యాచ్ డ్రా అయింది.

స్కోరు వివారలు:

ఆస్ట్రేలియా 518

ఇంగ్లండ్ 469/8

ఆస్ట్రేలియా 205 (బూన్ 29, టుఫెనెల్ 5/61, హెమ్మింగ్స్ 3/94)

ఇంగ్లండ్ 114/4 (గోవర్ 36).

కనిపించని హెల్త్ అసిస్టెంట్

రేగిడి, జనవరి 9: (నవవార్త) గ్రామంలో తీవ్రమైన అంటువ్యాధులు సోకినా, మరే యితరు రోగాలోగాని గ్రామంలో నివాసం ఉండవలసిన మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంటు శ్రీ దొరబాబు ఉండడంలేదని గ్రామ ప్రజలందరూ తనవద్ద 'మొర' పెట్టుకొంటున్నారని, ఈ విషయమై సంతకవిటి పి.హెచ్.సి వైద్యాధికారి డా సి.హెచ్. కృష్ణారావు దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లభించలేదని సంతకవిటి మండలం సువరం సర్పంచ్ శ్రీ గుట్టి ఉమామహేశ్వరరావు అన్నారు

వైద్యాధికారి, హెల్త్ అసిస్టెంటుతో లాలాపీ పడ్డారని, ఈ విషయం జిల్లా డిప్యూటీ డైరక్టరుకు తెల్పినా వారు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం వల్ల సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఇకనయినా తక్షణమే ఈ విషయమై దృష్టి సారించి, గ్రామానికి తగు న్యాయం జరపకపోతే తీవ్రమైన చర్యలు చేపడతామని సర్పంచ్ హెచ్చరించారు.

వేల్పు గుండపాలెంకాలనీ సమస్య ఏమయ్యేనో?

యలమంచిలి, జనవరి 9: (నవవార్త): ఆ గ్రామం సాగరతీరానికి చేరువుగా ఉంది. ఏ మాత్రం వర్షం పడినా ముంపుకు గురౌతుంది. అది స్వచ్ఛమైన పల్లపు ప్రాంతం. అయినా అక్కడ కాలనీ నిర్మాణానికి అంగీకరించారు. ఆ గ్రామవాసులు ప్రభుత్వాధికారులు, గ్రామ ప్రజలు అధిష్టానికి తథాస్తు అన్నారు. అంతే అక్కడ ఎస్. సి.లకు 46 కాలనీ గృహాలు నిర్మించడం జరిగింది. దీంతో విశాఖ జిల్లాలోని రాంబిల్లి మండలంలోని గ్రామమైన వేల్పుగుండపాలెంలోని ప్రజలు హర్షించారు.

కాలనీ నిర్మాణం 46 కుటుంబాలకై నిర్మించినా, అందులో ప్రస్తుతం నివశించేది 17 కుటుంబాలవారు మాత్రమే. అదిలో తమ అంతర్యం ప్రకారం అక్కడ కాలనీ నిర్మించిన తడువరి ఇటీవల వర్షాడివ జల ఉత్పాదనకు ఆ ప్రదేశం ముంపుకు గురౌతున్న విజాన్ని చాలా ఆలస్యంగా ఆ కాలనీ వాసులు తెలుసుకునేలోపుగా అక్కడ గృహాలు నిర్మించబడ్డాయి. అది వల్లపుప్రాంతమని చెప్పిన అధికారులు మాటల్లోని యదార్థాన్ని అన్నీ అయిన తర్వాత గ్రహించారు ఆ కాలనీ వాసులు.

వేల్పుగుండంపాలెంలో ఎస్.సి.కాలనీ వాసుల నందిగ్దావస్థనూ ఎవరు తీర్చలేని స్థితి నిర్మడింది. ఓ ప్రక్క కాలనీ నిర్మాణంలో ప్రభుత్వ ధనం నిరుపయోగం, మరోవైపు 46 కుటుంబాల జీవన్మరణ సమస్య.

ఆ కాలనీవాసులు అక్కడ స్థిరపరిచేందుకు నసేమిరా యిష్టపడక, కొండముందున్న మెట్టప్రాంతంలో ఇళ్లు నిర్మించి యివ్వాలని, లేనిపో కుటుంబాలు అవస్థపాలవుతాయని ఇప్పుడు వాపోతున్నారు.

ఈవిషయంలో విశాఖజిల్లా జాయింట్ కలెక్టరు పర్యవేక్షణలో సమస్య పరిష్కారానికి పన్నుతున్నట్లు మండల రెవిన్యూ అధికారి తెలిపారు.

ఈ పర్యవేక్షణలో పర్యవసానం ఎలా ఉంటుందో వేల్పుగుండపాలెం ఎస్.సి. కాలనీ వారు వేచి చూడాలి

ఇళ్ళ స్థలం పట్టాలు ప్రదానం చేస్తున్న యం. ఆర్. ఓ. శ్రీ ఎ. శ్రీరాములు

రిక్షా కార్మికులకు ఇళ్ళ స్థల పట్టాలు

తుమ్మపాల, జనవరి 9: [నవవార్త] : అనకాపల్లి మండలం తుమ్మపాల రిక్షా కార్మికుల సంఘం సభ్యులు నూట ఒక్క మందికి ఇళ్ల స్థల పట్టాలను మండల రెవిన్యూ అధికారి శ్రీ ఎ. శ్రీరాములు అందచేసారు. ఈ సందర్భంగా జరిగిన సభకు హైదరాబాద్ నుండి వచ్చిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి శ్రీ వర్లన్ అధ్యక్షత వహించారు. లబ్ధిదారులు ఇచ్చిన స్థలాల్లను విక్రయించకుండా సద్వినియోగం చేసుకోవాలని అటువంటివి జరిగినట్లు తెలిస్తే వారిపై తగు చర్య తీసుకోవడం జరుతుందని ముఖ్య అతిదిగా విచ్చేసిన మండల రెవిన్యూ అధికారి శ్రీ ఎ. శ్రీరాములు అన్నారు. శారదా పేలిడవలప్‌మెంట్ కార్యదర్శి శ్రీ కె.జె. నాయుడు (జిమ్మి) మాట్లాడుతూ మురికి కాల్వల ప్రక్కన, అద్దె ఇంటిలోన నివాసముంటున్న ఈ శారదా రిక్షా కార్మికులకు ఇళ్ల పట్టాలు ఇప్పున్నందుకు కృతజ్ఞతలు తెలియచేసారు. యస్ వి.డి.ఎస్. నుండి కొంత, ఇతర సంస్థల నుండి కొంత విరాళంగా స్వీకరించి శారదా రిక్షా కాలనీ నిర్మిస్తామని ఆయన అన్నారు. సభాధ్యక్షులు శ్రీ వర్లన్ మాట్లాడుతూ, రిక్షా కార్మికులు దురలవాట్లకు దూరంగా యుండి ప్రతి ఒక్కరు అక్షర జ్ఞానం కల్గియుండాలని ఆయన కోరారు. రిక్షా సంఘం అధ్యక్షులు శ్రీ మంగాల పోతురాజు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. విశాఖపట్నం కో-ఆపరేటివ్ డివిజనల్ కార్యాలయం అధికారి శ్రీ సత్యలింగం మాట్లాడుతూ, తుమ్మపాలలో రిక్షా కార్మికుల సొసైటీని త్వరలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు. జర్మనీకి చెందిన బెర్లిన్ ఎ.ఎస్.డబ్ల్యు ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ బెర్నిసియల్, రిక్షా సంఘం అధ్యక్షుడు శ్రీ మంగాల పోతురాజు, మాజీ అధ్యక్షుడు మూర్తి పోతురాజు మొదలగు వారు ప్రసంగించారు. యస్.వి.డి.యస్. కమ్యూనిటీ అర్గనైజర్ శ్రీ బుద్ధ నూక నాయుడు వందన సమర్పణ చేశారు.

రాష్ట్ర చిన్నపత్రికల సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ వై.వి. యాదవ్.

చిన్న పత్రికల సంఘాధ్యక్షులుగా వై.వి. యాదవ్

ఒంగోలు, జనవరి 9: (నవవార్త): ఆంధ్రప్రదేశ్ తెలుగు చిన్న పత్రికల సంఘాధ్యక్షుడుగా, ఒంగోలు నుండి ప్రచురితమయ్యే "కాలమేఘం" సంపాదకుడు శ్రీ వై.వి.యాదవ్ ఎంపికైనారు.

యువకుడు, విద్యావేత్త శ్రీ వై.వి. యాదవ్, చిన్న పత్రికల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేయగలరనే ఆశాభావాన్ని అజాతశత్రువు పత్రిక ఎడిటర్ శ్రీ సి.హెచ్. వెంకటసుబ్బయ్య, కళాప్రబోధన ఎడిటర్ శ్రీ వి. మూలకొండయ్య, పాత్రికేయులు శ్రీయుతులు వి.హెచ్.వి. పాండురంగారావు, పి. మల్యాద్రి, పి. పాపినాయుడు రావులు శ్రీ యాదవ్‌కు అభినందనలు తెలియచేసారు.

రైతుల నుండి పైకం పొంది రశీదు ఇవ్వని అధికారులు?

గిద్దలూరు, జనవరి 9: [నవవార్త] జాతీయ నూనె గింజల అభివృద్ధి పథకం క్రింద ఎంపిక చేసిన రైతుల నుండి పైకం వసూలు చేసుకొని దానికి సరైన రసీదు ఇవ్వని వ్యవసాయాధికార్లపైనం ఒకటి తెలియవచ్చింది.

రావర్ల సహకార సమిష్టి వ్యవసాయ క్షేత్రంలోని 16 మంది రైతులను జాతీయ నూనె గింజల అభివృద్ధి పథకం క్రింద ఎంపిక చేయటం జరిగింది. ఎంపికైన రైతులకు ప్రభుత్వం నుండి ఉచితంగా సబ్సిడీపై ఎరువులు, పురుగు మందుల సరఫరా అధికార్లు చేయవలసి వుండగా, 16 మంది రైతుల నుండి అధికార్లు రు. 2,500 వసూలు చేసి ఒక పొక్కారురు ఏడు బస్తాల ఫాస్ఫేటు, 50 కిలోల పోటాష్ ఇటీవల యిచ్చారు. అయితే రైతుల నుండి వసూలు చేసుకున్న పైకానికి తగిన రశీదు ఇవ్వలేదని, ప్రభుత్వం నుండి తమకు ఎంత సబ్సిడీ ఎస్తుందో, మార్జిన్ మనీ ఎంత ఇస్తున్నదో తెలపటంలేదని రైతులు తెలిపారు.

ఇదిలా వుండగా ప్రస్తుతం నూనె గింజల అభివృద్ధి పథకం పంట పదిరోజులలో కోతకు వస్తుందని, అధికార్లు తమను గురించి పట్టించుకొనటం లేదని రైతులు వాపోతున్నారు.

జిల్లా అధికార్లు ఇప్పటికైనా జాతీయ నూనె గింజల అభివృద్ధి పథకం క్రింద రైతులకు అందించే రాయితీలు సకాలంలో అందివ్వాలని తమ నుండి వసూలు చేసిన సొమ్ముకు రశీదు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

నారాయణఖేడ్ హాస్టల్ ఘటనపై దర్యాప్తు

సంగారెడ్డి, జనవరి 9: (నవవార్త) నారాయణఖేడ్‌లోని బాలికల వసతి గృహంమీద వచ్చిన వార్తలపై దర్యాప్తు చేయడానికి సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ పాపారావు నేడు నారాయణఖేడ్ వెళ్లారు. శ్రీ పాపారావు వెంట జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ సింహాద్రి కూడావెళ్లారు

ఇటీవల ఒక దినపత్రికలో నారాయణఖేడ్‌లోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో బాలికలపై అత్యాచారాలు జరుగుతున్నాయని వచ్చిన వార్తని పురస్కరించుకుని, ముఖ్యమంత్రి దర్యాప్తునకు ఆదేశించారు

విచారించడానికి వెళ్లిన ఉపవృత్తాధికారులకు ఆ దినపత్రికలో ప్రకటన ఇచ్చిన దుర్గయ్య అనే వ్యక్తి సరైన సాక్ష్యాధారాలు చూపెట్టలేకపోయారు. తాను చేసిన ఆరోపణలను నిరూపించడానికి వారం రోజులు గడువు ఇవ్వవలసిందిగా మాత్రం కోరాడు. అయితే వ్రాతపూర్వకంగా వారికి ఎలాంటి స్టేటుమెంటు ఇవ్వలేదు

జిల్లా కలెక్టర్ శ్రీమతి లతాకృష్ణారావు కూడా నిన్న నారాయణఖేడ్ వెళ్లారు. దుర్గయ్య అనే వ్యక్తిని తన ముందు స్టేట్‌మెంటు ఇవ్వవలసిందిగా కలెక్టర్, కోరగా అందుకు అతను తిరస్కరించాడు.

ఆ హాస్టల్‌లో మాట్రిన్‌గా పని చేసి బదిలీ అయిన శ్రీమతి విద్యావతి కోసం ఒక వ్యక్తిని మెడక్ పంపారు. అయితే ఆ వ్యక్తి అక్కడ దొరకలేదు. ఆవిడకోసం అన్వేషించినా ఫలితం కనపడకపోవడంతో నారాయణఖేడ్‌లో ఆవిడ అద్దెకు ఉంటున్న ఇంటి తాళాన్ని ఎం ఆర్.ఓ ఆదేశాల మేరకు పగలగొట్టారు. అధికారులు సోదాచేయగా ఆమె ఇంటిలో హాస్టల్‌కు చెందిన అనేక వస్తువులు దయటపడ్డాయి. హాస్టల్ పికార్డులు, బాలికలకు ఇవ్వవలసిన పెట్టెలు, మంచినీటి కూతాలు, వంతపండు, అలుకాయ, వైయిడ్ చేసిన దిల్లులు అధికారులు కనుగొన్నారు. కేసు ఇంకా దర్యాప్తు జరుగుతూనే ఉంది

జ్యోతిష్య, తాంత్రిక శాస్త్ర మండలి కార్యవర్గం

తిరుపతి, జనవరి 9: అంతర్జాతీయ జ్యోతిష్య, తాంత్రిక శాస్త్రాల మండలి అధ్యక్షునిగా శ్రీ టి.జె రావు, కార్యదర్శిగా డాక్టర్ ప్రేమరాజ్ శకున్ ఎన్నికయ్యారు సోమవారం ఇక్కడ ముగిసిన మూడురోజుల సెమినార్‌లో వీరు ఎన్నికయ్యారు.

దాగా కర్నింగ్ ప్రెసిడెంటుగా శ్రీ బి.వి. రెడ్డి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ సి.ఎల్ పంచల్, డాక్టర్ ఎంగల్ రాజ్ జోషి, శ్రీ ఎస్ ఎం, సలాలుద్దీన్, శ్రీ కె.సి. ఆచార్య, శ్రీ డాక్టర్ ప్రజ్ ననగా (ఇటలీ), శ్రీ టి ఎం ఎల్ ఎమోజిత్, శ్రీ సతేష్, సి దాని, శ్రీమతి నిలవు ఇంజిల్డ్సి, శ్రీ సేరేంద్రదాస్, డాక్టర్ ఎస్ టి పనగుప్తా, శ్రీ లలిత్ కుమార్ ఎస్సాల్, శ్రీ ఎందుకూరి పురోహిత్‌లు సంయుక్త కార్యదర్శులుగాను, శ్రీ వి.వి ఎస్ రావు కోశాధికారిగానూ ఎన్నికయ్యారు

రాంబిల్లి మండలానికి మిగులు బడ్జెట్

యలమంచిలి, జనవరి 9 (నవవార్త): విశాఖజిల్లా రాంబిల్లి మండల ప్రజాపరిషత్ 1990-91 సవరణ బడ్జెట్, 1991-92 అంచనా బడ్జెట్ ఈనెల 4న మండల ప్రజాపరిషత్ సమావేశంలో ప్రవేశపెట్టారు

1990-91 సంవత్సరపు సవరణ బడ్జెట్ సెక్షన్-1 ప్రారంభ నిల్వ రు. 15,70,795 రాబడులు రు 63,67,700 వ్యయం రు. 61,92,598, ముగింపు నిల్వ 17,45,895 కాగా సెక్షన్-2 ప్రకారం రు. 200,307 రాబడులు రు. 340000 వ్యయం రు 4,53,980 ముగింపు నిల్వ రు. 86,327 కాగా మొత్తం ముగింపు నిల్వలు రు. 18,32,222 గా చూపారు.

ఇక 1991-92 అంచనా బడ్జెట్‌లో ప్రారంభనిల్వ రు. 17,45,895, రాబడి రు. 61,99, 200 వ్యయం రు. 64,06,110 కాగా ముగింపు నిల్వ రు. 15,38,985 సెక్షన్-2 ప్రకారం ప్రారంభనిల్వ రు. 86,327, 3,40,000, రాబడులు, రు. 3,25,000 వ్యయం రు. 1,01, 327 ముగింపు నిల్వ కాగా మొత్తం ముగింపు నిల్వ రు. 16,40,312 అని బడ్జెట్ సమావేశంలో మండలాధ్యక్షులు శ్రీ గొట్టిముక్కల సీతారామరాజు అధ్యక్షతన ఎం. డి.ఓ. శ్రీ కె. సోమయాజులు తెలిపారు.

ఈ బడ్జెట్ సమావేశంలో పంచదార్ల సర్పంచ్ వి. పురుషోత్తమరాజు, ఏడిమాలమ్మ సర్పంచ్ బద్దె కొండమ్మరు, పూడి సర్పంచ్ కృష్ణరావు, మర్రిపాలెం సర్పంచ్ మడగల అయోధ్యరావు, మోటూరి పాలెం సర్పంచ్ ముప్పిసపాపిరెడ్డి, రాంబిల్లి సర్పంచ్ జి. వీరవెంకట రమణమూర్తి సహా ఇతర సర్పంచ్‌లు 18మంది పాల్గొన్నారు

90-91 అంచనా బడ్జెట్ ప్రకారం, తుపాన్ వలన శిథిలావస్థలో ఉన్న పాఠశాలల పునరుద్ధరణకు అర్పు చేయాలన్న ప్రతిపాదనను మండలాధ్యక్షులు అంగీకరించారు జనరల్ ఫండ్స్ నుండి అర్పు భరిస్తున్నట్లు తెలిపారు.

పి.హెచ్.డి. ద్వారా ధారపాలెం పారిశుద్ధ్యంకు 15 వేలు అర్పు పెట్టినా, నిష్ప్రయోజనమని చెప్పిన సర్పంచ్ శ్రీ వి పురుషోత్తమరాజు మాట ప్రకారం, పి. హెచ్.డి. డి.ఎస్.ఓ. చెప్పిన తర్వాత ఆ డబ్బు శాంక్షన్ చేయడం ఇంతవరకు జరిగిందని ఇకపై సర్పంచ్ నిచేదిక ఆమోదిస్తున్నట్లు మండలాధ్యక్షుడు, ఎండి.ఓ. తెలిపారు.

ఈ బడ్జెట్ సమావేశంలో రోజ్‌గార్ నిధుల మంజూరులో భాగమైన సిమ్మెంట్ నాణ్యతలేదని సర్పంచ్ బద్దె కొండమ్మ ఆరోపించారు.

కంటింజెన్సీ బిల్లు పెరుగుతున్న ధరల రీత్యా సరిపడడంలేదని, బిల్లు పెంచాలని లాంకోడూరు సర్పంచ్ భాస్కరరావు అభ్యర్థన అనుసరించి, 20సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టిన షరతులు, నేటి స్థితిలో సమన్వయం జరగలేదని అంగీకరిస్తూ, మండలాధ్యక్షులు ప్రతిపాదన పంపిస్తామన్నారు.

దిమిలి గ్రామంలో మహిళామండలి నిర్మాణానికి స్థలం, డబ్బు కేటాయింపు ఆధిగినా జాప్యం జరుగుతున్నందున్న సర్పంచ్ అభ్యర్థన అనుసరించి త్వరలో మహిళా మండలి నిర్మాణానికి కృషి జరుగుతున్నట్లు ఎం డి.ఓ. తెలిపారు.

89-90, 91-92 సంవత్సరాలలో నీటితీరువా బకాయిలు చెల్లింపు గురించి నిష్కర్షగా జిల్లా అధికారులు చెప్పడం శోచనీయమని, తుపాన్‌కి ముందు రైతు అపార నష్టానికి గురికాగా, ఆతర్వాత ట్రుంగో వైరస్ వలన పంటలు నష్టానికి గురయ్యాయి. తద్వారా పాత బకాయిలకు వాయిదా వద్దతి, తుపాన్ తర్వాత బకాయిలకు మినహాయింపు కావాలని ఏలువురు సర్పంచ్‌లు కోరిక వినుసరించి, త్వరలో జరుగుతున్న నర్సన్నపేట సమావేశానికి, సంబంధిత జిల్లా అధికారుల సమక్షాన సమస్య నిర్మూలన జరుపుతున్నట్లు గొట్టిముక్కల సీతారామరాజు (మండలాధ్యక్షులు) తెలిపారు.

రోజ్‌గార్ పనుల నిర్వహణలో ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ తగిన సహాయ సహకారాలు అందివ్వలేదని సర్పంచ్ ఆరోపించారు.

1990-91, సవరణ బడ్జెట్, 91-92 అంచనా బడ్జెట్ సర్పంచ్‌లు ఆమోదించారు.

ఆరు నెలలుగా జీతాలు అందని ఉపాధ్యాయులు!

గిద్దలూరు, జనవరి 9:(నవవార్త): ఆరు మాసాలుగా జీతాలురాని పారశాల ఉపాధ్యాయుల దీనావస్థ ఒకటి తెలియవచ్చింది.

విద్యాధికార్లకు అవసరమైన సర్టిఫికెట్లు సకాలంలో అందిస్తే, జీతాల బిల్లులు ఏనెలకానెల సంబంధిత విద్యాశాఖ అధికార్ల ద్వారా జిల్లా అధికార్లకు పంపుకున్నప్పటికీ జిల్లాలోని అధికార్లు గత ఆరుమాసాలుగా జీతాలు మంజూరుచేయని వుదంతం యిది.

గిద్దలూరు పట్టణంలోని సొసైటీ కాలనీలో గల సెయింట్‌పాల్స్ అప్పర్ ప్రైమరి పారశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అయిదుమందికి గత ఆగస్టు మాసం నుండి జీతాలు రాలేదని తెలుస్తున్నది. ఈ పారశాల ఉపాధ్యాయులు సక్రమంగా బిల్లులు సమర్పించుకున్నప్పటికి జీతాలు పొందలేకపోయారు.

ఈ విషయమై పారశాలకు చెందిన ఒక ఉపాధ్యాయుడ్ని సంప్రదించగా జీతాలురానిమాట వాస్తవమేనని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయపు క్రింది స్థాయి ఉద్యోగస్థులకు మామూళ్ళుయివ్వని కారణంగా జీతాలు నిలువుదలచేసినట్లు ఆయన చెప్పారు.

తిరుమల జంటహత్యల కేసులో నల్గురు అరెస్ట్

తిరుమల, జనవరి 9 [నవవార్త] : 1989 డిసెంబరు 22న శ్రీ ఎల్లయ్య (50), శశిరేఖ (35) అనే ఇరువురు తిరుమలలోని 473వ కాలేజీలో హత్యకు గురయ్యారు. ఈ జంట హత్యల కేసు లప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ కేసుకు సంబంధించి వీర వెంకట సత్యనారాయణ, చింతలపూడి మురళీకృష్ణ (బాబ్జీ), జొన్నాదుల శ్రీనివాస ప్రసాద్, జి. సుధీర్‌కుమార్ (సుధీర్) అనే నలుగుర్ని సోమవారం తెనాలిలో అరెస్టు చేశారు. తెనాలి డి.ఎస్.పి. శ్రీ రాయలయ్య, అర్బన్ సి.ఐ. శ్రీ మురిబాబు, సి.ఐ. వెంచెల నాయుడు, మూడవ టౌన్ ఎస్.ఐ. శ్రీ చలపతి రావు ముద్దాయిల అరెస్టుకు సహకరించారు. తిరుపతి డి.ఎస్.పి. శ్రీ ఎమ్. నాగరాజారావు, అడిషనల్ ఎస్.పి. శ్రీ కృష్ణ ప్రసాద్‌ల సంపోతో తిరుమల సి.ఐ. శ్రీ ప్రభాకరరెడ్డి, క్రైమ్ ఎస్.ఐ. శ్రీ టి.ఎస్. మోహన్ ఈ అరెస్టులు నిర్వహించి ముద్దాయిలను తిరుమల తీసుకు వచ్చి కోర్టుకు హాజరుపరిచారు. మరో ఇరువురు ముద్దాయిలు చెన్నశేషవరావు, షేక్ జోషీల ఆచూకీ ఇంకా తెలియవలసి వుంది. ఏడవ ముద్దాయి నాగిరెడ్డి ఒక చోరీ కేసులో అరెస్టు కాబడి ప్రస్తుతం తెనాలి సబ్‌జైలులో వున్నాడు. అరెస్టు అయిన నలుగురిని రిమాండ్‌కు పంపారు. వారు శ్రీ ఎల్లయ్య, శశిరేఖలమ్మ సైనైడ్‌తో హత్య చేశారు.

పేదలను దోచుకోవడానికే సారా పాటలు

ఉప్పగుండూరు, జనవరి 9 [నవవార్త] : ప్రభుత్వం సారా పాటలు పెట్టటం పేద ప్రజానీకాన్ని దోచుకోవటమేనని అట్టడుగు ప్రజానీకానికి మేలు చేస్తామంటున్న ప్రభుత్వం ఆ అట్టడుగు ప్రజలను నిలువునా దోచుకుంటున్నదని ఉప్పగుండూరు గ్రామ సర్పంచ్ శ్రీ మాదాసు కృష్ణమూర్తి తీవ్రంగా విమర్శించారు.

నూతన సంవత్సర సందర్భంగా స్థానిక ఫ్రెండ్స్ అసోషియేషన్ వారు గత నాలుగు రోజులుగా వివిధ పోటీలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం స్థానిక గరికపాటి రాజారావు ఓపెన్ థియేటర్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ ఆనాడు సారాత్రాగే వారు చాల తక్కువ మంది ఉండేవారని అయితే ఈనాడు ప్రభుత్వం సారాయి పాటలు పెట్టి బహిరంగంగా అమ్మటం వల్ల సారా ప్రియులు పెరిగిపోయారని ఆయన అన్నారు. గతంలో, ఉప్పగుండూరులో రెండు సారా దుకాణాలు ఉండగా, ఇప్పుడు కొత్త పాటదారుడు మరో బ్రాంచి దుకాణాన్ని హైస్కూలు, కాలేజీ వద్ద పెట్టి అక్కడి విద్యార్థులకు పానికరంగా తయారయ్యాడని ఆయన అన్నారు. ఆ దుకాణం తియ్యమంటే మారు గవర్నమెంటు ఆర్డరు వుంది. మేము ఎక్కడన్నా పెట్టుకోవచ్చు అనటమే కాక ఇటీవల, ప్రతి జిల్లాలో ప్రతి గ్రామంలో రాడికల్స్ మహిళా కార్యకర్తలు సారాయి షేల్లు తగ్గించాలని సారాయి దుకాణాలు ఎత్తివేయాలని నినాదాలు చేస్తూ ఊరేగింపుగా ప్రదర్శన ఇవ్వటంతో రాడికల్స్ వారు ఏమి చేస్తారోనన్న భయంతో సారాయి కాంట్రాక్టర్లకు రక్షణగా పోలీసు బలగాలు తుపాకులు చేతబట్టి గ్రామాల్లో పికెటింగ్ చేయటం ప్రజల్ని భయపెట్టటం చాలా విచారకరమని శ్రీ మూర్తి అన్నారు.

పవిత్ర స్థలాలైన విద్యాలయాల వద్ద సారాయి దుకాణాలు పెట్టకూడదని వీటిని వెంటనే ఎత్తివేయాలని లేకపోతే ప్రజలే వాటిని తొలగిస్తారని ఆయన హెచ్చరించారు.

ప్రముఖ కళాకారుడు శ్రీ ఎల్.కె. రావును సన్మానించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన స్థానిక కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె. శ్రీహరిరావు గ్రామాలలో యువకులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో మంచిదనీ ముందు ముందు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఈ ఫ్రెండ్స్ అసోషియేషన్, వారు నిర్వహించాలని కోరారు. ఈ సభలో పేరాల బ్రాహ్మానందం కూడా ప్రసంగించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ కె. సింగయ్య బహుమతి ప్రదానం చేశారు. అనంతరం బాలబాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

తిరుమలలో చలి తీవ్రత

తిరుమల, జనవరి 9 : తిరుమలలో జనవరి ప్రారంభం నుండి మంచుతోపాటు విపరీతమైన చలి ఏర్పడింది. నుబ్బులతో కూడిన వాతావరణంతో పాటు రాత్రి పూట వీస్తున్న చలి గాలులకు యాత్రికులు గిజగిజలాడుతున్నారు. చలి తీవ్రత ఎల్లయాత్రికులు రాత్రి పూట తిరుమలలో కొద్ది మంది మాత్రమే విడిది చేయగలుగుతున్నారు. కొన్ని వ్యాపార కూడలిలు తప్ప టీస్టాల్స్, హోటల్స్, బంకులు, ఆఫీసులు అన్నీ జనసందోహం లేకుండా ఖాళీగా కనిపిస్తున్నాయి

గత ఐదు సంవత్సరాలుగా ఇంతటి చలి ఎప్పుడూ లేదు ఈ సంవత్సరంలో భారీ వర్షాలు, చలి కారణంగా 90 శాతం కాటేజీలు ఖాళీగా వున్నాయంటే ఆశ్చర్యం లేదు

నాట్యపోటీలు

కూచిపూడి, జనవరి 9: (నవవార్త). ఈనెల 26న రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా కృష్ణాజిల్లా కూచిపూడిలో అఖిలభారత కూచిపూడి నాట్యకళామండలి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి తృతీయ కూచిపూడి నాట్యపోటీలు నిర్వహిస్తున్నట్లు కళామండలి అధ్యక్షులు పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మ తెలిపారు సీనియర్సు, జూనియర్స్, సబ్ జూనియర్స్, విభాగాలలో జరిగే ఈ పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచి 50 దరఖాస్తులు తమకు చేరినట్లు తెలిపారు

మాజీ గ్రామోద్యోగుల నడవడికపై పోలీసువిచారణ?

పెద్దపల్లి, జనవరి 9: (నవవార్త) శ్రీకాకుళం జిల్లాలో 950 వి ఎల్ ఎలను నియమించుటకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది అయితే దరిమిలా ప్రభుత్వం నోటిఫికేషన్‌లోని రెవిన్యూ గ్రూపులు స్థానిక శాసనసభ్యులతో సంప్రదించి జిల్లా కలెక్టరు స్వల్పమార్పులను చేసినట్లు తెలియుచున్నవి మార్పులు చేసిన అనంతరం మరల నోటిఫికేషన్ జారీచేసి త్రొత్తగా దరఖాస్తులు వి ఎల్ ఎ. పోస్టులను భర్తీలు చేయవలసి ఉన్నది కాని ప్రభుత్వం ఈ విషయంలో ఎట్టి నిర్ణయం తీసుకొనలేదు. అయితే ఈ ప్రాంతంలో స్పెషల్ బ్రాంచి పోలీసు వారు లోగడ దరఖాస్తు చేసిన అభ్యర్థుల ప్రవర్తన గూర్చి వివరాలు సేకరించుచున్నారు. యీ విషయంలో దరఖాస్తు చేసిన అభ్యర్థులు వారి నడవడిక లోగడ గ్రామోద్యోగులుగా పనిచేసిన మండల రెవెన్యూ అధికార్ల వద్ద నున్నవి. అయితే గ్రామాధికార్ల వ్యవస్థ రద్దయిన తరిమిలా మాజీ గ్రామోద్యోగులు ఏమైనా ఇబ్బందులకు గురైనారు అన్న సందేహం ప్రభుత్వానికి కలిగి పోలీసు సంతెర్చారి చేయుచున్నట్లు భావించుచున్నారు

తిరుమలలో చలి తీవ్రత

తిరుమల, జనవరి 9 : తిరుమలలో జనవరి ప్రారంభం నుండి మంచుతోపా

అయోధ్యపైఅభిప్రాయపత్రాలమార్పిడి

న్యూఢిల్లీ, జనవరి 9: అయోధ్య వివాదంపై విశ్వహిందూ పరిషత్, అఖిల భారత బాబ్రీ మసీదు కార్యాచరణ కమిటీ సమర్పించిన పత్రాలపై పరస్పర అభిప్రాయాలను కేంద్రప్రభుత్వం మంగళవారం నాడు ఉభయవర్గాలకు బదిలీ చేసింది.

వాస్తవానికి ఈ పత్రాలను బుధవారం అందజేయవలసిఉండగా ఒకరోజు ముందుగానే అందజేసినట్లు అధికార ప్రతినిధి పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ తరఫున కేంద్ర సంయుక్త కార్యదర్శి శ్రీ సూర్యాకృష్ణన్, బాబ్రీ కమిటీ తరఫున శ్రీ సుల్తాన్ సలాఉద్దీన్ ఒవైసీ ఈ పత్రాలను స్వీకరించారు.

అయోధ్య వివాదాన్ని పరిష్కరించే కృషిలో భాగంగా తదుపరి త్రైపాక్షిక సమావేశం గురువారం గుజరాత్ భవన్‌లో జరుగుతుంది.

అయోధ్య వివాదంపై తమ వాదనలకు ముక్తసరిగా ప్రత్యుత్తర రూపం సమర్పించిన పత్రాలపై తమ అభిప్రాయాలను ఉభయ పక్షాలు గత అదివారంనాడు దేశ సర్వసమాచార శాఖ ప్రత్యేక అధికారికి సమర్పించారు.

పర్వలో ప్రభుత్వం పాల్గొనే విషయంలో ఉభయ పక్షాల విరిన్నమైన అభిప్రాయాలు వ్యక్తంచేశాయి. ఈ పర్వలలో ప్రభుత్వం భాగస్వామి కారాదని విశ్వహిందూ పరిషత్ పేర్కొనగా కేంద్రం మధ్యవర్తిగా తన పాత్రను కొనసాగించాలని బాబ్రీ కమిటీ కోరింది.

పరిషత్ తన 78 పేజీల సమాధానంతోపాటు ఒక లేఖను, పురావస్తు శాస్త్రజ్ఞుడు వ్రాసిన లేఖను తమ వాదనలకు మద్దతుగా సమర్పించగా బాబ్రీ కమిటీ తన సమాధానాన్ని దాదాపు 200 పేజీలలో తెలియజేసింది.

ఆలయ నిర్మాణం తథ్యం

అయోధ్యలో రామమందిరం నిర్మించే విషయంలో చేసుకడుగు చేసే ప్రసక్తే లేదని, ఆలయ నిర్మాణాన్ని కొనసాగించగలమని విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్ సింఘాల్ మంగళవారం రాత్రి ఇక్కడ పునరుద్ఘాటించారు. తాము సమర్పించిన పురావస్తు సంబంధమైన సాక్ష్యాన్ని బాబ్రీ మసీదు కార్యాచరణ కమిటీ ఆమోదించేందుకు సిద్ధంగా లేకపోవడం వల్ల అయన వివాదం వచ్చింది చేశారు.

గత 15 రోజులుగా ఆర్య వైద్యశాలలో చికిత్స పొందుతున్న శ్రీ సింఘాల్ మంగళవారం ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ పరిషత్ అనధికారమైన పురావస్తు సాక్ష్యాన్ని సమర్పించిందని, దానిని ప్రభుత్వం కోసం కాకుండా బాబ్రీ కమిటీ కోసం సమర్పించడం జరిగిందని అన్నారు. పరిషత్ తనిన సాక్ష్యాన్ని మాపిస్తే మసీదును హిందువులకు అప్పగించగలమని బాబ్రీ కమిటీకి చెందిన కొందరు నాయకులు హామీ ఇచ్చిన దీక్షయాన్ని ఎయన గుర్తు చేశారు.

పత్రాలను ప్రభుత్వానికి ఎందుకు సమర్పించాలని అనేకమంది ప్రశ్నిస్తున్నారని ఆయన అంటూ హిందువుల వాదనల గురించి ముస్లింలకు నచ్చచెప్పేందుకే పరిషత్ సాక్ష్యాన్ని సమర్పించిందని ఎయన అన్నారు.

చంద్రస్వామితో ఒవైసీ చర్చలు

మతపెద్దల సహకారంతో అయోధ్య సమస్యకు ఒక పరిష్కారాన్ని కనుగొనే కృషిలో భాగంగా అఖిలభారత బాబ్రీ మసీదు కార్యాచరణ కమిటీ అధ్యక్షుడు శ్రీ సుల్తాన్ సలాఉద్దీన్ ఒవైసీ మంగళవారంనాడు శ్రీ చంద్రస్వామితో మూడవ రౌండ్ చర్చలు జరిపారు.

శ్రీ చంద్రస్వామి కొన్ని సూచనలు చేసారని, వాటి గురించి కమిటీలోని ఇతర సభ్యులతో చర్చించవలసి వుందని శ్రీ ఒవైసీ ఆ తరువాత విలేకరులకు తెలియజేశారు.

మూడుమాసాల తర్వాత వెలుగులోనికివచ్చిన హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 9: : పెనమలూరు గ్రామంలో మూడు మాసాల క్రితం ఒక యువతి భర్తచేత హత్యచేయబడిన ఉదంతం ఇప్పుడు వెలుగులోనికి వచ్చింది.

అందమ్మ (25) అనే ఆమెను మూడు మాసాలక్రితం గొడ్డలితో నరికి చంపి, పొలాల్లోని ఒక బావిలో పారేశారు. ఆమె భర్తే ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు అందమ్మ సోదరుడు పోలీసులకు జనవరి 7 న ఫిర్యాదు చేశాడు.

పూర్తిగా చెడిపోయివున్న దశలో వున్న ఆ శవాన్ని పోలీసులు ఇప్పుడు వెలికి తీసి, దర్యాప్తు ప్రారంభించారు.

కట్నం తాలూకు మిగిలిపోయిన రు. 3 వేలు తీసుకొని రావాలని వేధిస్తూ, చివరకు ఆ భర్త ఆమెను హత్య చేసినట్లు అందిన ఫిర్యాదుపై కేసు నమోదు అయింది. నిందితుడిని పట్టుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. గన్నవరం ఇన్‌స్పెక్టర్ శ్రీ బసవరాజు దర్యాప్తు చేస్తున్నారు.

యువతిపై అత్యాచారం

గుంటుపల్లి శివారు ఖాజీపేటకు చెందిన 25 ఏళ్ల యువతిపై ముగ్గురు యువకులు అత్యాచారం జరిపినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదుచేసి బుల్లిబాబు అని పిలవబడే ముసునూరి శ్రీనివాసరావు, దుర్గారావు అని పిలవబడే మారెళ్ల దుర్గాప్రసాద్, చేకూరు వెంకటేశ్వరరావు అనే ముగ్గురినీ అరెస్టుచేసి రిమాండ్‌కు పంపారు. ఆమెను వరీక్షార్థం ఆస్పత్రికి పంపారు.

భారత్‌కు అదనంగా ఇరాన్ నూనె

పారిస్, జనవరి 9: : గల్ఫ్ సంక్షోభం దృష్ట్యా ఏర్పడిన నూనె కొరతను అధిగమించేందుకుగాను భారతదేశానికి మరింతగా నూనె సరఫరా చేసేందుకు ఇరాన్, మలేషియాలు అంగీకరించాయి.

భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ముచ్‌కుంద్ దూబే టెహ్రాన్‌లో ఇరాన్ అధ్యక్షులు అలా అక్బర్ హష్మీ రఫీ సంజానీని కలుసుకొని చర్చించినప్పుడు మరింతగా నూనె విక్రయించగలమని తెలిపారు. రఫీ సంజానీ-దుబేల మధ్య 45 నిమిషాలపాటు సంభాషణలు జరిగాయి. రామన్న మూడు నెలల కాలంలో 10 లక్షల టన్నుల నూనె సరఫరా చేసేందుకు ఇరాన్ ఇంతకుముందే అంగీకరించింది. అదనపు నూనె సరఫరా ఏర్పాట్లను ఖరారు చేసేందుకు త్వరలోనే భారత బృందం టెహ్రాన్‌కు వెళుతుంది.

తమిళ టైగర్‌ల ఆయుధాల స్వాధీనం

లండన్, జనవరి 9: శ్రీలంక తమిళ టైగర్‌ల కొరకు నౌకలలోకి ఎక్కించిన మూడున్నర లక్షల పౌండ్ల విలువచేసే ఆయుధాలను మలేషియాలోని పెనాంగ్ దీవుల వద్ద అధికారులు స్వాధీనపరుచుకున్నట్లు వార్తా పత్రిక తెలిపింది.

ఆయుధాల స్వాధీనం తర్వాత 33 మంది లంక తీవ్రవాదులను కూడా అరెస్టు చేశారు. రెండు వారాలక్రితం ఈ ఘటన జరిగినట్లు కౌలాలంపూర్ నుండి తమ విలేకరి పంపిన కదనాన్ని ఉటంకిస్తూ టైమ్స్ దిన పత్రిక తెలిపింది. ఈ ఆయుధాలలో పిరంగులు, ప్రేలుడు సాధనాలున్నాయని, వీటిని థాయ్‌లాండ్ నుండి తరలిస్తున్నారని ఆ పత్రిక పేర్కొన్నది. శ్రీలంక తమిళులు తరుచుగా ఆగ్నేయాసియా దేశాల నుండి ఆయుధాలు కొనుగోలు చేస్తుంటారు.

ధరలఅదుపునకుసరికొత్తవ్యూహం

న్యూఢిల్లీ, జనవరి 9:: పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను అదుపుచేసే ప్రయత్నంలో భాగంగా పంపిణీ వ్యవస్థ లోపాలను సరిదిద్దే వ్యూహాన్ని ప్రభుత్వం రూపొందిస్తున్నదని, అవసరమైన వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్నదని ఆహార, పౌరసరఫరాలమంత్రి శ్రీ రావు బీరేంద్రసింగ్ మంగళవారం నాడు లోక్‌సభలో తెలియచేశారు.

నిత్యావసర సరుకులు నిర్దేశించిన వారికి అందేటట్లు చూసేందుకు ప్రభుత్వ పంపిణీ వ్యవస్థలో లోపాలను సరిచేస్తామని ప్రత్యేక చర్యకు సమాధానమిస్తూ చెప్పారు. ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను కేవలం అట్టడుగు ప్రజలకే పరిమితం చేసే అంశాన్నికూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే నిర్ణయం తీసుకుంటామని మంత్రి వివరించారు. ధరలు పెరుగుతున్నందువల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ప్రభుత్వానికి తెలుసునని, ధరలు అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోగలమని ఆయనన్నారు.

ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు ఉద్దేశించిన సరుకులు ఇతర ప్రాంతాలకు మరలించబడకుండా చూడాలని బ్లాక్ మార్కెటీర్లు, నిల్వదారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిందన్నారు.

ప్రభుత్వం దిగుమతి చేసుకునే నూనెలు ఈ నెలలోనే రాష్ట్రాలకు అందుతాయన్నారు.

సిమెంట్ ధరల పెరుగుదలను ప్రస్తావిస్తూ ధరలను అదుపుచేస్తామనే హామీని సిమెంట్ పరిశ్రమ పాటించలేదన్నారు. త్వరలో సిమెంట్ ఉత్పత్తిదార్లతో ఈ అంశంపై చర్చలు జరుపుతామని శ్రీ బీరేంద్రసింగ్ అన్నారు.

కేంద్ర ఏజెన్సీలు గిడ్డంగులను నిర్మించటంద్వారా సరుకుల నిల్వ సౌకర్యాలను పెంచాలని భావిస్తున్నట్లు తెలిపారు. పెట్రోలియం ఉత్పత్తులను కిరోసిన్‌తో కల్తీ చేయటాన్ని నిరోధించే చర్యలు తీసుకుంటామని హామీ యిచ్చారు, ఈ ప్రయత్నాలలో భాగంగా కిరోసిన్‌కు "పింక్" రంగు వేయాలని పెట్రోలియం మంత్రిత్వశాఖ ప్రతిపాదించిందని తెలియచేశారు. ధరల పెరుగుదల అసాధ్యమైన రీతిలో ఉన్నదని డీజెల్ లభ్యం పరిస్థితి కొంతమెరుగుపడిందని అన్నారు. దొంగ నిల్వలను వెలికి తీసేందుకు ప్రభుత్వం నిర్వహించిన దాడులను ఇంకా ఇతర చర్యలను మంత్రి ఏకరువుపెట్టారు. అయితే కేవలం నిల్వలను వెలికి తీసివంతమాత్రాన సమస్య పరిష్కారం కాదని కొరతలను నివారించవలసిఉంటుందని అన్నారు.

లండన్‌లో రైళ్ళదోపిడీ: 8మంది మృతి

లండన్, జనవరి 9: ప్రయాణీకులతో క్రిక్కిరిసిన లోకల్ రైలు నిలవివున్న రైలును ఢీకొన్నందువల్ల జరిగిన ప్రమాదంలో 8 మంది చనిపోగా 180 మంది గాయపడ్డారు. వారిలో 30 మందికి బలమైన గాయాలు తగిలినందున పరిస్థితి విషమంగా ఉన్నది.

నజ్జు నజ్జు అయిన రైలు బోగీలలో ఇప్పటికీ చిక్కుబడి వున్న 15 మంది ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరి కొందరి మృతదేహాలు కూడా చిక్కుబడి వుండవచ్చునని అనుమానిస్తున్నట్లు అగ్నిమాపక గళాలవారు తెలిపారు.

కాల్పుల విరమణ కొనసాగింపు

కొలంబో, జనవరి 9: ఎనిమిది రోజులనుగా అమలులో వున్న కాల్పుల విరమణను కొనసాగించాలని తమిళ రహస్య లిబరేషన్ టైగర్స్ నిర్ణయించుకున్నది.

శ్రీలంక ప్రభుత్వ దళాలు కాల్పుల విరమణను ఉల్లంఘిస్తున్నప్పటికీ ప్రస్తుతానికి కాల్పుల విరమణను కొనసాగించటమే మంచిదని ఎస్.టి.టి.ఇ. భావించింది. ఎల్.టి.టి.ఇ. అగ్రనాయకులు సమావేశమై తీసుకున్న నిర్ణయాన్ని లండన్‌లో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

కాగా టైగర్లతో జరిగిన పూర్వ లో ఒక సైనికుడు చనిపోయినట్లు ప్రభుత్వం తెలిపింది. కాల్పుల విరమణ ఒక విధంగా తిరుగుబాటుదార్లలోంగుబాటుకు చిహ్నమని ప్రభుత్వం తెలిపింది.

7 రిపబ్లిక్‌లకు సోవియట్ సైన్యం

మాస్కో, జనవరి 9: : భారీ స్థాయిలో సైన్యంలో చేరవలసిన కర్తవ్యాన్ని ఉపేక్షించటం, సైన్యంనుంచి తొలగిపోవడం జరుగుతున్నదృష్ట్యా జాతీయభద్రతకు ప్రమాదం ఏర్పడిందని పేర్కొంటూ, సోవియట్ రక్షణ మంత్రిత్వం 7 రిపబ్లిక్‌లకు చెందిన పారామిలిటరీ సైనికులను తరలించేందుకు ఉత్తర్వులు చేసింది.

లాత్వియా, లిథువేనియా రిపబ్లిక్‌లు తక్షణం ప్రతిస్పందించి, సైన్యంలో చేరేవయస్సులోని యువజనులను సివిలు సర్వీసునుంచి తొలగించటం జరుగుతుందనీ వారు అజ్ఞాతంలోకి వెళ్ళటానికి అనుమతించబడుతుందనీ ప్రకటించాయి. సోవియట్ సైన్యంలో చేర్చుకొనేందుకు సంబంధిత చట్టాలకు అనుగుణంగా వ్యవహరించేందుకు అదివారం దాకా వ్యవధి యివ్వబడిందని లాత్వియా అధికార్లు తెల్పారు.

ప్రెసిడెంట్ మిఖాయిల్ గోర్బచేవ్, సైన్యంకూడా "సామ్రాజ్యం" పరిరక్షించటంలో ఆసక్తి కలిగివున్నదని ఇస్తోనియా అధ్యక్షుడు శ్రీ ఎడ్గార్ సేవిసార్, స్వతంత్రవార్తాసంస్థ 'బాల్డ్ ఫాక్స్'కు చెప్పారు.

ఆర్మేనియా, జార్జియా, మోల్డేవియా, రిపబ్లిక్‌లు డ్రాఫ్ట్ బోర్డులకు (అనగా సైన్యంలో చేర్చుకొనేందుకు సంబంధించే చట్టాలకు సంబంధించిన లోన్లులు) యుక్రెయిన్‌లోని కొన్ని ప్రాంతాలలోను, బాల్టిక్ రాష్ట్రాలయిన లాత్వియా, లిథువేనియా, ఇస్తోనియాలోని డ్రాఫ్ట్‌లోర్జులకు తోడ్పడవలసిందిగా, సాయుధదళాలకు, రక్షణమంత్రిత్వశాఖ ఒక ప్రకటనద్వారా ఉత్తర్వు చేసింది. ఈ ప్రకటన రాత్రిపేళ జాతీయవార్తలను ప్రసారంచేసే "వ్రేమ్యా" సంస్థ, టాస్ తెలియచేశాయి.

"కొన్ని యూనియన్ రిపబ్లిక్‌ల లోని స్థానిక అధికారవర్గాలు, సోవియట్ చట్టాలకు అనుగుణంగా దేశరక్షణ స్తోమతను రూఢిచేసేందుకు అవసరం అయిన విధుల నిర్వహణలో క్రమేపీ మరింత ఎక్కువ నిర్లక్ష్యంగా వుండటం జరుగుతున్న"దని ఆ ప్రకటన విమర్శించింది.

సూపర్‌సోకర్ సీరీస్‌లో ఇండియన్ లెవన్ మరో ఓటమి

బెంగుళూరు జనవరి 9: : ఇక్కడ జరిగిన సూపర్‌సోకర్ సిరీస్ రెండవ మ్యాచ్‌లో పి.ఎస్.పి. ఇంథోవెన్ ఘన విజయం సాధించింది. ఇంతకుముందు న్యూఢిల్లీలో జరిగిన మ్యాచ్‌లో కూడా ఇంథోవెన్ గెలుచుకొన్న విషయం పాఠకులకు విదితమే. ఈ మ్యాచ్‌లో ఇంథోవెన్ 8-1 స్కోరు తేడాతో ఇండియన్ లెవన్‌ను చిత్తుగా ఓడించింది. ఇంథోవెన్‌లో దాదాపు అందరూ ప్రపంచ కప్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నవారే.

క్రిక్కిరిసిన స్టేడియంలో ఇంథోవెన్ ఆటగాళ్లు విజృంభించి ఆడారు. ఆట ప్రారంభం నుంచి ఇంథోవన్ ఆటగాళ్లు దూకుడుగా ఆడారు. ఇండియన్ లెవన్ ఆటగాళ్లు ఏమాత్రం ఉత్సాహంగా ఆడలేకపోయారు. చిక్కిన అవకాశాన్ని ఇంథోవెన్ ఆటగాళ్లు వదులుకోలేదు.

ఈ మ్యాచ్‌లో ఎల్ రయాన్, భావాలన్, జాసి బాస్కాన్‌లు చెరి రెండు గోల్స్ చేయగా జాన్ హెంటేజ్, కొబాంగ్‌లు చెరి ఒక గోల్ చేశారు. ఇండియన్ లెవన్‌లో బిలాస్ పంజీ తప్పా ఎవరూ గోల్ చేయలేకపోయారు. ఈ సీరీస్‌లో జరిగిన రెండు మ్యాచ్‌లను ఇంథోవెన్ జట్టు గెలుచుకొంది. మూడవ మ్యాచ్ ఈనెల 13న జరుగుతుంది.

రక్తపాతానికి టైగర్‌ల పథకం

మద్రాసు, జనవరి 9: : తమిళనాడులోని డి.ఎం.కె. ప్రభుత్వాన్ని కేంద్రం గనుక బర్తరఫ్ చేసేస్థితిలో రక్తపాతం సృష్టించేందుకు మద్రాసులోను, తమిళనాడులోని ఇతరప్రాంతాలలోను శ్రీలంక తమిళ తీవ్రవాదులు సన్నద్ధంగా వున్నారని అన్నా డి.ఎం.కె. ప్రధాన కార్యదర్శి కుమారి జయలలిత అన్నారు.

తమిళ తీవ్రవాదులను శ్రీలంకకు తరిమి పంపించాలంటే ప్రభుత్వం భారీ స్థాయిలో ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి చేసిన ప్రకటన కంటే తులువేనని, అటువంటి ప్రకటనలు మానాలని అన్నా డి.ఎం. కె. మాజీ పోలీసు జడ్జి లలిత చెప్పారు. డి.యం.కె ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తే రక్తపాతాన్ని సృష్టించి డి.యం.కె.ను వ్యతిరేకించే ప్రతిపక్ష నాయకులను నిర్మూలించవలసిందిగా తీవ్రవాదులను సలహా ఇచ్చినట్లు తనవద్ద సమాచారం వున్నదని ఆమె అన్నారు.

రాష్ట్రపతి పాలనలోనైనా ప్రభుత్వ పరిపాలనలో జయలలిత (అన్నా) డి.ఎం.కె. కూడా పాల్గొనగలదని ఆమె అన్నారు. తమిళనాడు కావేరీ జలాలను విడుదల చేయవలసిందిగా కోరుతూ కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ బంగారప్పకు లేఖ రాస్తున్న ప్రధానమంత్రి శ్రీ చంద్రశేఖర్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి సూచనకు అనుగుణంగా నీరు విడుదల చేయాలని శ్రీ బంగారప్పను కోరారు. 750 కోట్ల రూపాయల విలువచేసే పంటను కాపాడేందుకు నీరు అవసరమని ఆమె చెప్పారు.

తమిళనాడు శాసనసభకు రహస్యపద్ధతిలో ఎన్నికలు జరిగిన తర్వాత సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే సమస్య ఉత్పన్నమవుతుందని అన్నారు. తమ పార్టీదే సంపూర్ణమైన మెజారిటీని సాధించే రీతిలో మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాటు చేసుకోగలమని ఆమె అన్నారు. తమకు సంబంధించినంత వరకు మిత్రమ ప్రభుత్వం ఏర్పడవచ్చు లేదా మధ్యంతర ఎన్నికలు జరగవచ్చు. అయితే నిరుద్యోగ సమస్యతో సతమతమవుతున్న ఎల్ ముఖ్యమంత్రి ఎవరనే అంశాన్ని అన్నా డి.ఎం. కె. మాత్రమే నిర్ణయించుకుంటుందని ఆమె చెప్పారు.

గల్ఫ్‌సంక్షోభంధృష్ట్యా యల్.పి.జి. దిగుమతి

న్యూఢిల్లీ, జనవరి 9: : గల్ఫ్‌సంక్షోభం వల్ల ఏర్పడిన కొరతను తట్టుకునేందుకు వంట గ్యాస్ (ఎల్. పి. జి.)ను ప్రభుత్వం దిగుమతి చేసుకుంటున్నదని లోక్‌సభలో పెట్రోలియమ్ శాఖామంత్రి శ్రీ సత్యప్రకాశ్ మాలవ్య తెలిపారు.

పరిస్థితి మెరుగుపడేవరకు రెండవ సిలెండర్ ఇచ్చే పద్ధతిని నిలువు చేశామన్నారు. పెట్రోలు బంక్‌లు, యల్.పి.జి. ఏజెన్సీలను నిరుద్యోగ యువకులకు కేటాయించే పథకానికి గత ప్రభుత్వం తుదిరూపమివ్వలేదని చెప్పారు. అయితే నిరుద్యోగ పట్టభద్రులు, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఇతరులకన్న ఎక్కువ ప్రాధాన్యత విస్తామన్నారు.

పెరిగిన పాక్ సైన్యం గురించి తెలుసు

న్యూఢిల్లీ, జనవరి 9: పాకిస్తాన్ సైన్యం విస్తరించడం పట్ల, క్షణాలవరకు మించి మిస్సైల్స్‌తో సహా మారణాయుధాలను కలిగి వుండటంపై ప్రభుత్వానికి తెలుసునని రాజ్యసభలో రక్షణశాఖ సహాయ మంత్రి శ్రీ లలిత్ విజయ్‌సింగ్ శ్రీ భూతేశ్వర మీనాకు తెలిపారు.

ఆయన శ్రీ ఎమ్.సి. భాండారీ ప్రశ్నకు సమాధానమిస్తూ గత అక్టోబరులో హెరాత్ ప్రాంతంలో కారణం లేకుండా అమానుషంగా కాల్పులు జరిపారని, ముగ్గురు భారతీయులు గాయపడ్డారని తెలిపారు. పాకిస్తానీయుల చర్యలో గాయపడినది ఎవరైనదీ తెలియలేదని ఆయన చెప్పారు. వాస్తవాధీన రేఖ భారత్ వైపు పాక్ క్షణ పొందిన తీవ్రవాదులు కాల్పులు జరపడానికి పాకిస్తానీ దళాలు దోహదపడిన సందర్భాలు వున్నాయని, ఆ మాదిరి కాల్పులను భారతీయ దళాలు సమర్థవంతంగా ఎదుర్కొన్నాయని, మంత్రి చెప్పారు.

శ్రీ సింగ్, శ్రీ కె. కె. బిర్లాకు సమాధానమిస్తూ గత సెప్టెంబరు 21, 22 తేదీలలో మచ్చాల్ ఉప విభాగంలో పాకిస్తాన్ భారీ ఎత్తున మరపిరంగులను సిద్ధం చేసిందని చెప్పారు. ఈ కాల్పులు బహుశా దున సైన్యం దృష్టిని మళ్ళించడం ద్వారా సాయుధ తీవ్రవాదులు సమీప ప్రాంతాలకు చేరడానికే ఉద్దేశించబడినవని ఆయన అన్నారు. ప్రాంతీయమైన యీ సంఘటనలను గమనించ పరిస్థితిని చక్కదిద్దగలదని పాకిస్తాన్ పై ప్రభుత్వం ఆశాభావం కలిగి వున్నదని ఆయన వివరించారు.

ఎం.పి.ల సౌకర్యాల పెంపుదలకు సిఫారసు

న్యూఢిల్లీ, జనవరి 9: పార్లమెంటు సభ్యులకు సౌకర్యాలను పెంచాలని ఎం.పి.ల జీతం, అలవెన్సుల సంయుక్తసంఘం సిఫారసు చేసింది. ఏటా యిచ్చే 30,000 ఉచిత ఫోన్‌కాల్‌లను 60,000కు పెంచాలని, అలాగే పార్లమెంటు సభ్యుల సతీమణులు తమ ప్రాంతంనుండి ఢిల్లీకి, అక్కడ నుండి తిరుగు ప్రయాణానికి ఎన్నిసార్లయినా రైలు ప్రయాణాలు చేసేందుకు వీలు కల్పించడం వంటి 14 సిఫారసులను ఈ సంఘం చేసింది. ఈ సిఫారసు సంబంధిత మంత్రిత్వశాఖల పరిశీలనలో వున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ఎన్. పి. మాలవీయ మంగళవారం లోక్‌సభకు తెలిపారు.

సభ్యుల పెన్షన్‌కు సభ్యత్వపు కనీ సకాలాన్ని సడలించాలని, అలాగే పెన్షన్‌ను పెంచాలని సంఘం సిఫారసు చేసింది. ఒక సంవత్సరంపాటు సర్వీసుకు నెలకు రు.300 చొప్పున అయిదేళ్ళపాటు, రు.5000 పరిమితితో ఆ తర్వాత సంవత్సరంలో నెలకు రు.100 చెల్లించాలని సూచించింది. ఇతర పెన్షన్‌లతోపాటు నెలకు గరిష్ట చెల్లింపు రు.5000 వరకు పెన్షన్‌ను యివ్వాలని అది సిఫారసుచేసింది. కేంద్రప్రభుత్వ సర్వీసులద్వారా మాజీ ఎం.పి.లు, వారి కుటుంబ సభ్యులకు, మరణించిన సభ్యుల విషయంలో వారిమీద ఆధారపడివున్న వారికి, రైల్వేపాస్‌లు, వైద్యసౌకర్యాలు కల్పించాలని సూచించింది. ఎం.పి.లు ఒక్కరి విమాన ప్రయాణాన్ని సంవత్సరానికి 16 నుండి 24కు పెంచాలని, ఈ సౌకర్యం సభ్యులే పూర్తిగా వాడుకోపోతే వారి భార్యలు ఉపయోగించుకోనివ్వాలని కమిటీ సిఫారసుచేసింది.

థాంసన్ ప్రెస్‌కు విద్యుత్ సరఫరా

న్యూఢిల్లీ, జనవరి 9: థాంసన్ ప్రెస్‌కు విద్యుత్ సరఫరాను మంగళవారం సాయంత్రానికి పునరుద్ధరించినట్లు ప్రధానమంత్రి శ్రీ చంద్రశేఖర్ పార్లమెంటులో తెలిపారు.

విద్యుత్ సరఫరాను రాత్రోజు సాయంత్రానికే పునరుద్ధరిస్తామని రాజ్యసభలో మొదట చెప్పారు. ఆ తర్వాత లోక్‌సభలో ఇదే విషయమై సభ్యులకు సమాధానం ఇస్తూ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే పనిని ప్రారంభించినట్లు పార్యానా ప్రభుత్వం తెలిపిందని, సాయంత్రానికి ఇది పూర్తికాగలదని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు. పత్రికా స్వేచ్ఛకు తన ప్రభుత్వం కట్టుబడి వున్నదని ఆయన మరోసారి వాగ్దానం చేశారు.

ఈ ప్రెస్ నుండి "ఇండియా టుడే" పత్రిక ప్రచురితమవుతుంది.

దుబారా నివారణకు ఆడిట్ వ్యవస్థ పాత్ర

న్యూఢిల్లీ, జనవరి 9: పెరుగుతున్న అవసరాలకు వీలుగా, జపాన్‌లో నివారిస్తూ రెవిన్యూ (అంశే ఆదాయం) వసూళ్ళు అత్యధిక ప్రయోజనం సాధించగల గరిష్టస్థాయిలో చేరేట్లు వసూలులో నష్టాలు లేకుండా చేసేందుకు సర్వవిధాల కృషి, ప్రయత్నాలు జరగాలని, దానితోపాటుగా ప్రజాధనం తెలివిగా వుత్పాదనకు దోహదంచేసే రీతిగా వ్యయం అయ్యేట్లుకూడా చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ మంగళవారం ఉద్బోధించారు.

రాష్ట్రపతి యివటి 18వ అకౌంటెంట్ జనరల్‌ల మహాసభకు ప్రారంభోత్సవం గావిస్తూ ప్రసంగించారు. ఈ సూత్రాలకు ప్రభుత్వాలు కట్టుబడి సమచితంగా పాటించేట్లు చూడటం ఆడిట్ వర్గాల విద్యుక్తధర్మం అని తమ ప్రసంగంలో రాష్ట్రపతి నొక్కి చెప్పారు.

సంక్షేమరాజ్యంలో కార్యకలాపాలు విస్తృతం అవుతాయని, సాంఘిక న్యాయం చేకూర్చడంలో వ్యయప్రయోజనాలు అధికంగా వుంటాయని, ఈ దృష్ట్యా మితిమీరిన వ్యయం దుబారా, దుర్వ్యయాలు ఉపేక్షించబడుటమేగాక అవి ఏవో అని వార్యం అయినట్లు ఆమోదించే పరిస్థితి కూడా వుంటుందని ఆయన హెచ్చరించారు.

పరిపాలనా నిర్వహణ, అభివృద్ధి వ్యయాలు విపరీతస్థాయికి ఎదిగిపోయిన తరుణంలో ఈ మహాసభ జరుగుతున్నదని ఆయన అన్నారు.

రెవెన్యూ అంచనాలు సమచితంగా వున్నవా లేదా అని చూడటం అనే విధి నిర్వర్తించటం, ఆడిట్‌వర్గాల బాధ్యత. దానితోపాటుగా యీ అంచనాల తక్కువగాగాని మించిపోయినదీతిలోగాని వుండకుండా జాగ్రత్తపడటం కూడా కడు ఆవశ్యకం.

అంచనాచేసిన రెవెన్యూలు వసూలు అయేటులు రూఢిచేయవలసిన బాధ్యత కూడా ఆడిట్ వర్గాలపై వుంది అని ఆయన పేర్కొన్నారు.

రెవెన్యూ అంచనా తక్కువగా వేసేట్లయితే, ప్రజలపై అనివార్యమైన భారాలు పడే ప్రమాదం వుందని సూచిస్తూ- ప్రభుత్వం కేవలం, వ్యయానికి అవసరం అయిన వనరులు మాత్రమే సమకూర్చుకోవటం ఎలాగైనా పబ్లిక్ ఫైనాన్స్‌లో ప్రముఖమైన అంశం అని రాష్ట్రపతి అభిభాషించారు. అదే రీతిగా, వ్యయం అంచనాలను తనిఖీ చేయటం కూడా ఆడిట్ బాధ్యత, దానితోపాటుగా, దుబారాగానీ, అసమర్థతగానీ లేకుండా చూడటం అవశ్యకం అని ఆయన చెప్పారు.

దేశాన్ని కార్యనిర్వాహకవర్గపు దుబారానుంచి, అసామర్థ్యంనుంచి కాపాడి ప్రజలుగావుండేట్లు కాపలికాసే సాధనం ఆడిట్ వ్యవస్థ అని రాష్ట్రపతి అభివర్ణించారు.

బడ్జెట్ ఆమోదించటంతో ఆర్థిక వ్యవహారంపై పార్లమెంటరీ కంట్రోలు ఆగిపోదు. వ్యయంపై తనిఖీ బాధ్యత కూడా వుంటుంది.

కంట్రోలర్ ఆడిట్ జనరల్ నిర్వహించేపాత్ర, రాజ్యాంగబద్ధమైన ధర్మం కర్తవ్యం. అది దేశానికి చాల ప్రాముఖ్యం అయింది.

జుడిషియరీ స్వాతంత్ర్యమేగాకుండా ఆడిట్‌సంస్థల స్వతంత్రతకూడా రూఢి చేయటం ప్రజాస్వామిక ప్రభుత్వంపై నమ్మకం పెంపొందటానికి చాలా ముఖ్యం అని ఆయన పేర్కొన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందిలగాయతు, కంట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ (కాగ్) పదవి నిర్వహించ వచ్చిన వ్యక్తులు అందరూ, సమర్థతకు, స్వాతంత్ర్యానికీ విస్తృతమైన పరిపాలనా నిర్వహణ అనుభవానికి పేరెన్నికగన్నవారు కావడం ముదావహం అని రాష్ట్రపతి ప్రశంసలు వ్యక్తంచేశారు.

మూడురోజులు జరిగే యీ సమావేశానికి, భారత ఆడిట్ అండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంటుకు చెందిన, అకౌంటెంట్ జనరల్, ఆ సైన్యాలోని 100 మందిపైగా సీనియర్ ఆఫీసర్లు హాజరుఅవుతున్నారు. దీనికి కంట్రోలర్ ఆడిటర్ జనరల్ అధ్యక్షత వహిస్తున్నారు.

మారే పరిస్థితులకు అనుగుణంగా అకౌంటింగ్, ఆడిటింగ్ పద్ధతులను పునఃచూర్చుచేయటానికి యీ మహాసభలు నిర్ణీత వ్యవధులలో నిర్వహించటం పరిపాటే.

వ్యవసాయ విధానంపై దేవీలాల్ కమిటీ

న్యూఢిల్లీ, జనవరి 9: వ్యవసాయ విధాన తీర్మానాన్ని పరిశీలించి తుది రూపమిచ్చేందుకు ఉపప్రధానమంత్రి శ్రీ దేవీలాల్ అధ్యక్షతన అత్యున్నత స్థ

చెరకు ధర రు. 400 నిర్ణయించాలి

గుంటూరు, జనవరి 9 (నవవార్త): ఒక టన్ను చెరుకుపై రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు రు 2 వేలు ఆదాయం లభిస్తుండగా, మన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చెల్లిస్తున్నది కేవలం రు 285 మాత్రమే రైతులకు గిట్టుబాటు ధర ఏ మాత్రం దక్కటం లేదన్నది సుస్పష్టం. ఇతర రాష్ట్రాలలో నిర్ణయించబడిన చెరుకు ధరలతో పోల్చి చూస్తే మన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర ఎంత అల్పమో తెలుస్తుంది

అయితే చెరుకును ఫ్యాక్టరీలో క్రష్ చేసి పంచదారను తయారు చేయునపుడు లభించే వివిధ వై ప్రోడక్టులను పరిశీలిస్తే చెరుకుధర నిర్ణయంలో మన రాష్ట్ర ప్రభుత్వం రైతులపట్ల ఎంత నిర్లక్ష్యతను ప్రదర్శిస్తున్నదో గ్రహించవచ్చు.

ఒక టన్ను చెరుకునుండి 85 నుండి 100 కిలోల పంచదార లభిస్తుంది. గురజాల సహకార చక్కెర ఫ్యాక్టరీలో 85 కిలోలు లభిస్తుండగా, ఉయ్యూరు ఫ్యాక్టరీలో 100 కిలోల పంచదార లభిస్తుంది. అలాగే టన్ను చెరకుకు కర్నాటకలో 700 కిలోల బగాసి లభిస్తుండగా, మన రాష్ట్రంలో 320 నుండి 350 కిలోలు లభిస్తుంది. బగాసి నుండి 13 నుండి 19 కిలోల న్యూస్ ప్రింట్ తయారవుతుంది. దీనిని వంట చెరకుగావాడితే 250 కిలోల బొగ్గుతో సమానం కాగలదంటారు. కంట్రోల్ రేటు ప్రకారం దీని విలువ రు. 150 ఉండగా, బ్లాక్‌లో రు. 225 ఉంది. ఇక 40 కిలోల మొలాసిస్ లభిస్తుంది. దీని నుండి 113 లీటర్ల ఆల్కహాల్ తయారు చేస్తారు. ఇంకా టన్ను చెరుకునుండి వెరి శ్రమలలో వినియోగించబడే సోడాఆష్, ఎలక్ట్రిక్ ఏసిడ్, ఆగ్జాలిక్ ఏసిడ్, లేకెటిక్ ఏసిడ్ అపారంగా లభిస్తుంది. ఈ బైప్రోడక్టులు అమ్మగా వచ్చు డబ్బు అధికం. ఇక పంచదార అమ్మగా వచ్చే డబ్బును తాకినవసరంలేదు ఇంత ఆదాయం లభిస్తున్నా చెరకు రైతులపట్ల కనీసం చూపు కరువటం దారుణం

పంటలనుండి లభించే ఆదాయంతోనే రైతులు తమ కుటుంబాల అవసరాలు తీర్చుకోవలసి ఉంది. ఆ ఏడాది ఒక ఎకరం చెరకుపంటను సాగు చేయటానికి సగటున 11 వేలు ఖర్చు అయినది. వారు గౌరవంగా జీవించటానికి కావలసిన కొంత లాభాన్ని ఈ ఉత్పత్తి ఖర్చులకు కలపాలి "అత్యవసర వస్తువులచట్టం" ఇ.సి.ఎ. ప్రకారం వ్యవసాయ వంటలకు ధరలు మదింపువేయునప్పుడు 14 శాతం లాభాన్ని రైతులకు ముట్టేలాగ నిర్దేశించటమైంది రూ 11 వేలు వ్యవసాయ ఖర్చులకు రు. 1470 లాభాన్ని కలపాలి ఎకరానికి 30 టన్నులు చెరుకు పండితే కనీసం 13 వేలు ఆదాయం రావాల్సి ఉండగా, టన్నుకు రు. 285 ధర ప్రకారం కేవలం రు 8550 మాత్రమే వస్తుంది ఈ పరిస్థితులలో కనీసం టన్నుదరము రు 400కు పెంచవలసిన అవసరం ఉంది

నౌలూరు గ్రామానికి ఎన్నికలు జరపాలి

మంగళగిరి, జనవరి 9 (నవవార్త): గత 12 సంవత్సరాలుగా పంచాయితీ ఎన్నికలు నిర్వహించని నౌలూరు పంచాయితీకి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని నౌలూరుకు చెందిన శ్రీ రాజారావు, శ్రీ భాషీం, శ్రీ సాంబశివరావు, శ్రీ నరశింహారావులు ప్రభుత్వానికి పంపిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

1978 నుండి ఇప్పటి వరకు నౌలూరు పంచాయితీకి ఎన్నికలు నిర్వహించలేదని, అప్పుడు ఆ గ్రామం మంగళగిరి మున్సిపాలిటీలో విలీనం చేయాలనే ప్రతిపాదన చేయగా అందుకు గ్రామస్తుల అభ్యంతరంతో ఆప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకున్నదని ఇప్పటి వరకు పంచాయితీ ఎన్నికలు నిర్వహించలేదని, ప్రజాప్రతినిధి ఎవ్వరూ లేనందున గ్రామంలో రోడ్లు, వీధి దీపాలు బాగు చేయడం లేదని, కనీస సౌకర్యాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని వారు ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు.

12న లాంఫారంలో రైతు జనోత్సవం

గుంటూరు, జనవరి 9 (నవవార్త): స్థానిక లాం ఫారంలో ఈనెల 12న రైతు జనోత్సవం జరుగుతుందని ప్రకాశం, గుంటూరు, కృష్ణా, గోదావరి, ఖమ్మం, నల్గొండ జిల్లాల రైతులు హాజరు కావాలని అసోసియేట్ డైరెక్టర్ శ్రీ మొవ్వ రామారావు కోరారు.

ఆరోజు క్షేత్ర సందర్శనము, వ్యవసాయ ప్రదర్శనం ఉంటుందన్నారు. సదస్సులో జాయింట్ కలెక్టరు శ్రీ సురేష్‌చంద్, ఎం.పి. డాక్టర్ వై. శివాజి, వ్యవసాయాధికారి శ్రీ ఎం. అప్పారావు పాల్గొంటారు.

మిలటరీ రిక్రూటింగ్

ఈనెల చివరి వారంలో ఆర్మీ మిలటరీ రిక్రూటింగ్ ట్రయినింగ్ నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల్గినవారు 10వ తరగతి సర్టిఫికెట్, ఫోటోతో ఈనెల 18లోగా తమ కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా సైనిక సంక్షేమాధికారి మేజర్ వి.ఆర్.కె. వారి కోరారు. ఎత్తు 162 సెం.మీ. 50 కిలోలబరువు, 77-82 సె.మీ. ఛాతి ఉండాలన్నారు.

అగస్సీకి భారీ జరిమానా

అగస్సీ

లండన్, జనవరి 9 : అమెరికా యువకిశోరం ఆండ్రూ అగస్సీకి రికార్డుస్థాయిలో 25 వేల డాలర్ల జరిమానా విధించారు. డిసెంబర్‌లో జరిగిన గ్రాండ్‌స్లామ్ కప్ టోర్నమెంట్ నుండి అగస్సీ చివరిక్షణంలో తగిన కారణం చూపకుండా వైదొలగినందుకుగాను గ్రాండ్ స్లామ్ కమిటీ నిబంధనల మేరకు ఈ జరిమానా విధించినట్లు కమిటీ అధ్యక్షుడు శ్రీ బిల్ బాల్ కోక్ తెలిపారు అయితే ఈ సంవత్సరం జరుగనున్న ప్రధాన టోర్నమెంట్ల నుండి ఎహిష్కరణను గురికాకుండా అగస్సీ తప్పించుకున్నాడు

నాలుగు గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్‌ల డైరెక్టర్లతో గ్రాండ్ స్లామ్ కప్ కమిటీని ఏర్పాటు చేశారు 1991లో జరుగనున్న నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్లలో కొన్నింటిలో అగస్సీ పాల్గొనకుండా అతనిని సస్పెండ్ చేసే అవకాశం కూడా వుంది ప్రవర్తన సరిగా లేని కారణంగా ఒక టెన్నిస్ క్రీడాకారునికి ఇంత భారీగా జరిమానా విధించటం టెన్నిస్ చరిత్రలో ఇదే ప్రథమం.

రైల్లో రు. 3 లక్షలు దోపిడీ

దేవ్‌ఘర్, జనవరి 9 : సోమవారం రాత్రి ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌లో బందిపోట్ల ముఠా దొరుడి ప్రయాణీకుల నుండి రు. 3 లక్షల విలువైన వస్తువులను దోచుకుంది తూర్పు రైల్వేకు చెందిన అస్సంసాల్ డివిజన్‌లో మధుపూర్-జసిదిహ్ స్టేషన్లమధ్య ఈ సంఘటన జరిగింది. దాదాపు 12 మంది బందిపోట్లు ఆ రైల్లో ఎక్కి దాదాపు 200 మంది ప్రయాణీకులను తుపాకులతో బెదిరించి విలువైన ఆభరణాలను, చేతి గడియారాలను, నగదును దోచుకొని శంకరపుర సమీపాన రైలుదిగి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనలో ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. మధుపుర్ పోలీసులు కేసును నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు

ఎర్షాద్‌పై రెండవ కేసు

ఢాకా, జనవరి 9 : పదవీచ్యుతుడైన బంగ్లాదేశ్ అధ్యక్షుడు ఎర్షాద్‌పై అవినీతి నిరోధక శాఖ సోమవారం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, ప్రజల సొమ్మును భారీగా దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై కేసు నమోదుచేసింది అవినీతి నిరోధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ సలావుద్దీన్ అహ్మద్ ఈ కేసు పెట్టారు. 1982లో పదవిలోకి వచ్చిన జనరల్ ఎర్షాద్ పెద్ద మొత్తంలో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారనే ఆరోపణలకు గురయ్యారు. జస్టిస్ షహాబుద్దీన్ అహ్మద్ నాయకత్వంలోని ఆపద్ధర్మ ప్రభుత్వం శ్రీ ఎర్షాద్‌పై దాఖలు చేసిన కేసులో ఇది రెండవది. అధికార నివాసంలో అనధికారికంగా ఆయుధాలను వుంచారనే అభియోగంపై తొలుత శ్రీ ఎర్షాద్‌పై కేసు నమోదయ్యింది. ప్రస్తుతం శ్రీ ఎర్షాద్, ఆయన సతీమణి రాషన్ గృహ నిర్బంధంలో వున్నారు.

వ్యవసాయకార్మికచట్టంఊ సేలేదు!

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, జనవరి 9 : కేంద్రం వద్ద సిద్ధంగా వున్న సమగ్ర వ్యవసాయ కార్మిక బిల్లును తక్షణం పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ గుజ్జల యల్లమందా రెడ్డి కోరారు.

బుధవారం ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, గత వి.పి.సింగ్ ప్రభుత్వం ఇందుకు కొంత ప్రయత్నం చేసిందని, అయితే చంద్రశేఖర్ ప్రభుత్వం వచ్చాక ఆ ఊసుఎత్తలేదని ఇటీవల జరిగిన రాష్ట్రాల కార్మిక శాఖామంత్రుల సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు కూడా రాలేదని ఆయన అన్నారు.

రాజ్యసభలో ఒక అనధికార బిల్లు వచ్చిందని, ప్రభుత్వం వైపు నుంచి మాత్రం కదలికలేదని ఆయన అన్నారు.

గ్రామీణ కార్మిక జాతీయ కమిషన్ వద్ద బిల్లు సిద్ధమై వున్నదని ఆయన చెప్పారు.

ఆ కమిషన్ ఆధ్వర్యాన గత మార్చిలో జరిగిన రెండు రోజుల సదస్సులో అన్ని సంస్థలు, రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై అనేక సూచనలు చేసి వున్నారని, ఆ సూచనలను పొందుపరుస్తూ బిల్లును తక్షణం ప్రవేశపెట్టాలని ఆయన కోరారు.

అదే విధంగా భూవివాదాలకు సంబంధించి సుప్రీంకోర్టు మూడు నాలుగు మాసాల క్రితం [సవ్యసాచి ముఖర్జీ హయాంలో] ఒక విప్లవాత్మకమైన తీర్పు ఇచ్చి వున్నదని, ఆ తీర్పునమనరించి రాష్ట్రాలు చట్టాన్ని సవరించాల్సి వున్నదని ఆయన అన్నారు.

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కేసులు అధికంగా వున్నాయని, రాజ్యాంగం 323 [బి], అధికరణం అనుసరించి ట్రిబ్యునళ్లు ఏర్పాటు చేసి, వాటిని సత్వరం పరిష్కరించాలని ఆయన కోరారు.

దేశంలో 14 లక్షల ఎకరాలు, రాష్ట్రంలో సుమారు 3 లక్షల ఎకరాలు వివాదాల్లో చిక్కుకొని వున్నాయని శ్రీ రెడ్డి అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డిని ఇటీవల కలిసామని, అనలు చెట్టుపట్టాల పథకం విషయమే తెలియదన్నట్లు సమాధానమిచ్చారని అంటూగా, ఆయన విస్మయం వ్యక్తం చేసారు.

తూర్పుగోదావరి జిల్లాలో తాను పర్యటించి వచ్చానని, ఆ పథకం అక్కడ చాలా విజయవంతమైనదని చెబుతూ, ప్రభుత్వం ఈ పథకాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని ఆయన కోరారు రాష్ట్ర ప్రభుత్వం అటవీ ప్రాంతాల్లో మొక్కల పెంపకానికి రు. 70 కోట్ల పథకాన్ని ప్రకటించిందని, అయితే ప్రజల భాగస్వామ్యం లేకుండా ఈ పథకం అమలు అసాధ్యం అని ఆయన అన్నారు అటవీ అభివృద్ధి శాఖ వలన జరిగేది పూజ్యం అని, ఆ శాఖ పెట్టుకొన్న లక్ష్యాల్లో ఐదోవంతు కూడా మొక్కలు నాటే కార్యక్రమం అమలుగాక మొత్తం విఫలమైపోయిందని ఆయన అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పై అంశాలపై కదలకపోతే వ్యవసాయ కార్మికులు దేశవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధం కాగలరని, ఆరు జాతీయ వ్యవసాయ కార్మిక సంఘాల సమన్వయ కమిటీ త్వరలో సమావేశమై ఆందోళన కార్యక్రమాన్ని ఖరారు చేస్తుందని శ్రీ యల్ల మందారెడ్డి చెప్పారు.

రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు రద్దు చేసిన రేషన్‌కార్డులను తక్షణం పునరుద్ధరించాలని, నిత్యావసరవస్తువుల ధరలు పెరిగిపోయిన ఈ తరుణంలో కార్డులు కూడా లేకపోతే పేదలు అల్లాడిపోతారని ఆయన అన్నారు.

అంబేద్కర్ శతజయంతి ఉత్సవాలు తమ సంఘం ఆధ్వర్యాన ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున జరపడానికి నిర్ణయించుకొన్నట్లు శ్రీ రెడ్డి చెప్పారు.

అగ్నిప్రమాదంలో వృద్ధ దంపతులు దుర్మరణం

రేగిడి, జనవరి 9: (నవవార్త): ఈనెల 3 రాత్రి సుమారు 12 గంటల ప్రాంతంలో రాజాం పోలీస్‌స్టేషన్ పరిధి, సిగడాంమండలం, పెంట గ్రామంలోని వేదులబీధిలో జరిగిన అగ్ని ప్రమాదంలో శ్రీ మక్కా వెంకునాయుడు (75), ఆయన భార్య శ్రీమతి గాజువల్లి రంగమ్మ (70) సజీవదహనమయ్యారు.

పోలీసుల కథనం ప్రకారం వీళ్ళు వద్ద ఉన్న 'మంట' వలన వారు నివసిస్తున్న యిల్లు, ప్రక్కనున్న ఇల్లు కూడా ప్రమాదానికి గురికాగా మంటల్లో చిక్కుకొని వారిద్దరూ మరణించారు.

ఆర్డీ.ఓ., డి.యస్.పి., యం.ఆర్.ఓ. పర్యవేక్షణలో సి.ఐ. ఆధ్వర్యంలో కేసును దర్యాప్తు చేస్తున్నట్లు రాజాం పోలీస్ ఇన్‌స్పెక్టరు శ్రీ బి.వి. రమణమూర్తి తెలిపారు.

WHO ELSE WANTS AN XLENT CAREER IN COMPUTERS
PG Dip in Computers (42 Weeks)
Dip in PC Applications (13 Weeks)
and Certificate Cources
UPTRON ACL
ACADEMY OF COMPUTER LEARNING
(A GOVT UNDER TAKING)
Next Batch From: 10-1-'91
RAJAHMUNDRY CENTRE, RATNAM ENTERPRISES BLDNGS, OPP. RJY. RLY. STN.
A Golden Gateway for Computer Professionals In Godavari Districts

శాంతికి క్యులర్ చివరి యత్నం

న్యూయార్క్, జనవరి 9 : కువైట్ నుంచి ఇరాక్ దళాల ఉపసంహరణకు ఐరాసా పెట్టిన జనవరి 15 గడువుకు ముందే చిట్టచివరి యత్నంగా ఒక శాంతి బృందాన్ని బాగ్దాద్‌కు పంపాలని ఐరాసా ప్రధాన కార్యదర్శి శ్రీ జేవియర్ పెరెజ్ డిక్యులర్ యోచిస్తున్నట్లు ఐరాసా దౌత్యవర్గాలు తెలిపాయి.

ఇరాక్ దళాల ఉపసంహరణ అజమాయిషీ, ఇరాక్ దళాలు, అమెరికా తదితర మిత్రుల దళాల మధ్య ఐరాసా శాంతి మందలం స్పష్టితో సహా గల్ఫ్‌లో ఐరాసా శాంతి పరిరక్షణ కృషికి సమగ్ర ప్రణాళికలను కూడా ప్రధాన కార్యదర్శి రూపొందిస్తున్నట్లు అవర్గాలు విన్న తెలిపాయి

జనవరి 15 నాటికి కువైట్ నుంచి ఇరాక్ దళాల ఉపసంహరణకు ఇరాక్ అధ్యక్షుడు శ్రీ సద్దామ్ హుస్సేన్‌కు నచ్చచెప్పేందుకుగాను ఐరాసా ప్రతినిధి వర్యులనుకు అమెరికా తన సహాయం అందిస్తుందని భావిస్తున్నట్లు ఐరాసా తదితర వర్గాలు తెలిపాయి. ఏమయినప్పటికీ జెనీవాలో నేడు అమెరికా, ఇరాక్ విదేశాంగ మంత్రులు, శ్రీ బేకర్, శ్రీ అజీజ్‌ల మధ్య సమావేశం జరిగే వరకూ ఐరాసా దౌత్యపరమైన యత్నాలన్నింటిని నిలుపుచేసింది.

ఐరాసా పర్యటనకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయని, ఇరాక్ సేనల ఉపసంహరణకు డిమాండ్ చేస్తూ ఐరాసా తీర్మానాలను పరిరక్షించే నైతిక బాధ్యత ప్రధాన కార్యదర్శి కలిగి ఉన్నారని గత రాత్రి కువైట్ రాయబారి మహమ్మద్ ఎ అబుల్‌హసన్ విలేకరులతో చెప్పారు.

భయంకర యుద్ధం: అజీజ్ హెచ్చరిక

వాషింగ్టన్, జనవరి9: జనవరి 15 లోగా కువైట్ నుండి ఇరాక్ సైన్యం తొలిగే అవకాశం లేనేలేదనీ, మిత్రరాజ్యాలు ఇరాక్‌పై దుస్సాహసానికి దిగితే భయంకర రక్తపాత మదీర్ఘపోరాటం జరుగుతుందని ఇరాక్ విదేశాంగ మంత్రి తారిక్ అజీజ్ హెచ్చరించారు.

అమెరికా సి.బి.ఎస్.కు యిచ్చిన ఒక ఇంటర్వ్యూలో అజీజ్ ఈ హెచ్చరిక చేశారు. గల్ఫ్‌లో యుద్ధం రగిలితే ఈ ఘర్షణలో ఇజ్రాయెల్ కూడా చేరుతుంది' అని ఆయన అన్నారు. గల్ఫ్‌లో శాంతియుత పరిష్కారం కోసం జరిగే చర్చలలో ఆరబ్-ఇజ్రాయెల్ ఘర్షణను జతచేయడానికి నిరాకరించడం ద్వారా అమెరికా ఈ ప్రాంతంలో శాంతి సాధన కృషిని నిర్వీర్యం చేస్తోందని శ్రీ అజీజ్ ఆరోపించారు.

బుష్ యుద్ధభేరిని కాంగ్రెస్ ఆమోదించేనా?

గల్ఫ్‌పై అధ్యక్షుడు జార్జిబుష్ మ్రోగిస్తున్న యుద్ధభేరిని అమెరికన్ కాంగ్రెస్ ఆమోదిస్తుందా? కువైట్ నుండి ఇరాక్ వైదొలగడానికి ఐక్యరాజ్యసమితి పెట్టిన గడువు జనవరి 15న ముగుస్తుంది.

డెమొక్రాట్స్ ఎక్కువ వున్న అమెరికన్ కాంగ్రెస్ రిపబ్లికన్ అధ్యక్షుడు జార్జిబుష్‌ను బలవరచగలరనీ, గల్ఫ్‌లో బల ప్రయోగానికి ఆయనకు అధికారమిస్తారనీ అధ్యక్ష భవనం ప్రతినిధి మార్లిన్ ఫిట్జ్‌వాటర్ చెప్పారు.

కాంగ్రెస్ నుండి తానెలాంటి ఆమోదం ఆశిస్తున్నదీ తెలియజేసే ఒక లేఖను కాంగ్రెస్‌కు అందించే విషయంపై జార్జిబుష్ ఉగిసలాడుతున్నట్లు సీనియర్ అధికారి ఒకరు చెప్పారు.

'గల్ఫ్ సమస్యను దౌత్యపరంగా పరిష్కరించడానికి ఇంకా అవకాశం వుంది. అలాంటప్పుడు యుద్ధం చేయడానికి అమెరికా సిద్ధంగా లేదు' అని సెనెటర్ ఎడ్వర్డ్ కెన్నడీ పేర్కొన్నారు.

గురువారం నాడు అమెరికన్ కాంగ్రెస్, సెనెట్ సమావేశమవుతున్నాయి. జార్జిబుష్ యుద్ధభేరిని సమర్థించడమా, నిరాకరించడమా అన్నది అమెరికన్ కాంగ్రెస్ నిర్ణయిస్తుంది.

జర్మనీలో ఇరాక్ దౌత్యోద్యోగుల బహిష్కరణ

బాన్, జనవరి 9 : ఇక్కడ వుంటున్న ఏడుగురు ఇరాకీ రాయబార ఉద్యోగులను దేశం వదిలిపెట్టి వెళ్ళవలసిందిగా జర్మన్ ప్రభుత్వం ఆదేశించినదని ఒక వార్తాపత్రిక ఈ రోజున తెలిపింది. జర్మనీ విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన ఒకరు ఈ వార్తమీద వ్యాఖ్యానించడానికి అంగీకరించలేదు.

జర్మన్ నేరపరిశోధక నివేదికలు ఆ ఏడుగురు ఇరాకీ రాయబార ఉద్యోగులను గూఢచారులుగా పేర్కొన్నారని ఆ వార్తాపత్రిక ప్రకటించింది ఇరాక్‌లోని తమ రాయబారి శ్రీ రిచర్డ్ ఎల్లర్క్‌మాన్‌ను సంప్రదింపులకై జర్మనీ వెనక్కు పిలిపించిందని విదేశాంగశాఖ తెలిపింది. మరో అయిదుమంది ఇతర సిబ్బందిని కూడా ముందు జాగ్రత్త చర్యల నిమిత్తం స్వదేశానికి రావలసిందిగా ఆదేశించినట్టు కూడా విదేశాంగ శాఖ తెలిపింది.

లూధియానా జిల్లాలో 12మంది ఊచకోత

చండీఘర్, జనవరి 9 పంజాబ్‌లోని లూధియానా జిల్లాలో ఉగ్రవాదులు ఒకే వర్గానికి చెందిన 12 మందిని హతమార్చారు. ఈ సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. గిల్ గ్రామం రైల్వేస్టేషన్ సమీపాన ఒకే వర్గానికి చెందిన 12 మంది మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరణించిన వారి శరీరాలు తూటాలతో నిండి వున్నాయి. అంతకుముందు వారిని ఉగ్రవాదులు కిడ్నాప్ చేసినట్లు తెలుస్తోంది.

ఈ సంఘటన అనంతరం ఉగ్రవాదులచే వదలి చేయబడిన ఒక మారుతి వ్యాన్‌ను గస్తీ తిరిగుతున్న భద్రతాదళసిబ్బంది కనుగొనటంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఆ మారుతి వ్యాన్‌లో గల హర్భన్స్‌లాల్, కుల్జీత్ సింగ్‌లను భద్రతా దళ సిబ్బంది రక్షించారు. వారిరువురు మారణకాండ జరిగిన ప్రాంతానికి భద్రతాదళ సిబ్బందిని తీసుకెళ్ళారు. ఉగ్రవాదులు వారిని వివిధ ప్రాంతాల నుండి కిడ్నాప్ చేసి ఒకచోటకు చేర్చి వధించినట్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి ఎస్.గిల్ తెలిపారు. మరణించిన వారిని ఇంకా గుర్తించవలసి వుంది. ఆ మారుతి నుంచి పోలీసులు రెండు తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. మరో సంఘటనలో జిత్వాలా గ్రామంలోని దర్శన్ సింగ్ అనే అతని ఇంటిలోకి కొందరు ఉగ్రవాదులు ప్రవేశించి అతనిని కాల్చి చంపారు. పాటియాలా జిల్లాలోని రూర్కే గ్రామంలో గత రాత్రి కొందరు ఉగ్రవాదులు రెవిన్యూ అధికారి బల్బీర్ సింగ్‌ను కాల్చి చంపారు.

కొత్త మలుపుతిరిగిన 'ధూలే' కుంభకోణం

బొరంగాబాద్, జనవరి 9 : ధూలే జిల్లాపరిషత్‌లో కోట్లాది రూపాయల కుంభకోణానికి సంబంధించి చేలరేగిన వివాదం కొత్తమలుపు తిరిగింది. తీవ్ర పరిణామాలు ఎదురు కాగలవని తనకు అజ్ఞాతవ్యక్తి నుండి ఒక బెదిరింపు లేఖ అందినట్లు స్వామి ప్రణవానందసరస్వతి పేర్కొనటంతో ఈ వివాదం కొత్త మలుపు తిరిగినట్లయింది. ఈ కుంభకోణం వెనుకనున్న రాజకీయనాయకులతో కూడిన కొన్ని స్వార్థపర శక్తులు వాస్తవం నుండి ప్రజల దృష్టి మళ్ళించేందుకుగాను తనను ఈ వివాదంలోకి లాగినట్లు సోమవారం బొరంగాబాద్ జిల్లాలోని కన్నడ్ తాలూకాలోగల కాశీమర్ ఆశ్రమంలో విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ స్వామి తెలిపారు. ఈ కుంభకోణంతో తనకేమాత్రం సంబంధంలేదని ఆయన నిర్ద్వంద్వంగా పేర్కొన్నారు. ఈ కుంభకోణంలో కొందరు రాజకీయ నాయకుల, ఫీస్‌ఇంజనీర్ల ప్రమేయం వున్నట్లు ఆయన తెలిపారు కుంభకోణానికి మూలమైన భాస్కర్‌వాగ్‌తో తనకు సంబంధాలుండటంతో తననుకూడా ఈ వివాదంలోకి లాగారని శ్రీ స్వామి ఆరోపించారు. పోలీసులు ఇప్పటికీ స్వామి ప్రణవానందసరస్వతికి చెందిన కాశీమర్ ఆశ్రమాన్ని సోదా చేశారు. అయితే ఏ విధమైన ఆధారాలు అభ్యంకాలేదు వాస్తవానికి ఈ దాడులు జరిగినప్పుడు తాను సుదూరు ప్రాంతంలో నర్మదానది ఒడ్డున గల గురుదేశ్వర్ ఆశ్రమంలో వున్నానని, కాశీమర్ ఆశ్రమంపై పోలీసులు దాడిజరిపినట్లు అనుచరులు తనకు తెలిపారని శ్రీ స్వామి వివరించారు.

ఆరు సంవత్సరాల క్రితం జిల్లా పరిషత్‌లో భాస్కర్‌వాగ్ గుమస్తాగా పనిచేసే సమయంలో కొన్నిసార్లు అతనిని కలుసుకున్నానని శ్రీ స్వామి వివరించారు ఆసమయంలో ఒక సామాన్య గుమాస్తా అంతులేని సంపదను ఎలా ఆర్జించాడో తనకు అవగతం కాలేదని, ఇదే విషయాన్ని వాగ్‌ను అడిగితే ఆ సంపద తన తాత ముత్తాతలకు చెందిందని బదులిచ్చాడని శ్రీ స్వామి వివరించారు. ఏకవీరాదేవి సాంస్కృతిక సంస్థ పునరుద్ధరణ సందర్భంగా భాస్కర్‌వాగ్‌తో తనకు సన్నిహిత సంబంధాలేర్పడ్డాయని శ్రీ స్వామి విలేఖరులడిగిన పేరొక ప్రశ్నకు జవాబుగా తెలిపారు కాశీమర్ ఆలయ నిర్మాణానికి వాగ్ 5వేల రూపాయలను, అదున సతీమణి కొంత భూమిని విరాళంగా యిచ్చినట్లు శ్రీ స్వామి వివరించారు. ధూలేలోగల శ్రీ వాగ్ నివాసంలో తాను మహారాష్ట్రను చెందిన ఒక మాజీ ముఖ్యమంత్రితో సమావేశం జరిపినట్లు శ్రీ స్వామి అంగీకరించారు ఈ సమావేశానికి కొందరు రాజకీయనాయకులు కూడా హాజరయ్యారన్నారు.

ఆసుపత్రి కావాలి

భద్రాచలం, జనవరి 9 (నవవార్త) :భద్రాచలం డివిజన్‌లోని సెరమిడి సిలేరు గ్రామపంచాయితీ పరిధిలో వైద్య సదుపాయాలు లేక అక్కడి గిరిజన ప్రజలు నకిలీ డాక్టర్ల వల్ల మోసగింపబడుతున్నారని, అందువల్ల గిరిజనుల సేవకై ఒక ఆసుపత్రిని ఏర్పాటుచేయాల్సిన అవసరముందని మండల తెలుగు యువత అధ్యక్షులు, కార్యదర్శి శ్రీ ఉపేశ్వర రావు, శ్రీ బి.సోమరాజు ప్రభుత్వాన్ని కోరారు.

ఆకాశవాణి గురువారం 10-1-91

ఉదయం :

6-10: భక్తిరంజని
7-00: సూక్తిసుధ
8-30: ద్వారం వెంకటస్వామినాయుడు- వయొలిన్

మధ్యాహ్నం :

12-05: క్లారినెట్
12-40: కార్మికుల కార్యక్రమం
1-30: గ్రామలక్ష్మి

సాయంత్రం :

5-30: యువవాణి
6-26. పల్లెసీమలు
7-05: తెలుగులో వార్తలు
7-15: కాంతిరేఖలు
8-15: సంస్కృతపరిచయం
9-15: రాజనీతిజ్ఞుడు లాల్‌బహదూర్
10-00: సంగీతసభ

గురువారం 10-1-91

ఉదయం :

7-00: ఉదయం ప్రసారాలు
9-00: 'టెలిస్కూల్'

మధ్యాహ్నం :

1-00: యు. జి. సి.
2-00: హిందీలో వార్తలు
3-00: ఆంగ్లంలో వార్తలు
4-00: యు. జి. సి.

సాయంత్రం :

5-35: వయొలిన్
6-00: యువజనుల కార్యక్రమం
6-30: కుటుంబ సంక్షేమ కార్యక్రమం
6-45: వ్యవసాయదారుల కార్యక్రమం
7-00: ప్రాయోజిత కార్యక్రమం
7-30. తెలుగులో వార్తలు
8-05: అంజుమన్

జాతీయ కార్యక్రమాలు :

8-30: పి.బి. శ్రీనివాస్ పాటలు
8-40: సమాచార్
9-00: కల్ చార్ ఆజ్
9-30: ఇంగ్లీషులో వార్తలు
9-50: సంసద్ సమాచార్
10-00: డాక్టర్ రాధాకృష్ణన్‌పై సీరియల్
10-30. పార్లమెంట్ వార్తలు
10-40: కవిసమ్మేళన్
11-20. అంతర్జాతీయ చలనచిత్రోత్సవంపై నివేదిక
11-30: ముఖ్య వార్తలు

లిథువేనియా ప్రధాని రాజీనామా

మాస్కో, జనవరి 9 : లిథువేనియా ప్రధాన మంత్రి శ్రీమతి కజిమీరా ప్రునస్ కస్కయనీ ప్రతిపాదించిన ధరల పెరుగుదలను లిథువేనియా పార్లమెంటు తిరస్కరించడంతో, ప్రధాన మంత్రి పదవికి ఆమె రాజీనామా చేశారు.

"మంత్రివర్గంతో సహా నేను రాజీనామా చేస్తున్నా" అని పార్లమెంట్‌కు ఆమె చెప్పారు. ఈ సమావేశం స్థానిక రేడియోలో ప్రత్యక్ష ప్రసారం జరిగిందని స్థానిక జర్నలిస్టులు చెప్పారు.

ధరల పెరుగుదలకి జవాబుదారీ వహించవలసిన మంత్రులు రాజీనామా చేయాలని పలువురు డెప్యూటీలు గట్టిగా కోరారు.

రాజీనామాకు 72 మంది పార్లమెంటేరియన్‌లు అనుకూలంగా వోటు చేయడంతో మంత్రివర్గంతో సహా ప్రధాని చేసిన రాజీనామా ఆమోదించబడింది. 22మంది డెప్యూటీలు వోటింగులో పాల్గొనలేదు. 8మంది సభ్యులు రాజీనామాను వ్యతిరేకిస్తూ వోటు చేశారు. రాజీనామా ఆమోదించిన మీదట, ధరల పెరుగుదలకు ప్రభుత్వం జారీ చేసిన డిక్రీని లిథువేనియా పార్లమెంట్ సస్పెండ్ చేసింది.

అంతకుముందు అదేరోజు క్రెమ్లిన్‌లో, సోవియట్ ప్రెసిడెంట్ మిఖాయిల్ గోర్బచేవ్‌తో, శ్రీమతి ప్రునస్కయనీ అత్యవసర సమావేశం జరిపారు.

మురా తగాదాల్లో నల్గురు నేరస్తులు మృతి

పాట్నా, జనవరి 9 : భాగల్పూర్‌లో బుధవారం రెండుముఠాల మధ్య చెలరేగిన అంతః కలహాల్లో నల్గురు నేరస్తులు మరణించారు హోంశాఖ కమీషనర్ శ్రీ జయపాల్ ఆర్య విలేఖరులకు ఈ సంగతి తెలిపారు.

ఒక నేరస్తుల ముఠా మంగళవారం ప్రత్యర్థి వర్గానికి చెందిన ఎనిమిదిమందిని కిడ్నాప్‌చేయగా వారిలో నల్గురు నౌగాచియావద్ద మరణించి వుండగా నేడు కనుగొనబడ్డారని ఆయన వివరించారు.

Printed and Published for Nageswararao Estates Ltd, by **